27-9Pg1fB.qxd:27-9Pg1fB.qxd 01/01/01 9:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 240 పేజీలు: 12 వెల: 6.50

పోలీసు స్టేషన్‌లో తప్పుడు నివేదికలు: సిబిఐ 9లో

చైనాలో రష్యా రహస్య డ్రోన్ ప్రాజెక్టు





గురువారం డి.సిఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన బాలినేని, సామినేని, కిలారి

## జనసేనలో చేరిన బాలినేని, సామినేని, కిలారి

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ఉద్దండులు,సామాజిక పరిస్థితుల పట్ల కచ్చితమైన అవగాహన ఉన్న సీనియర్ నాయకులు చివరికి ప్రజలకు న్యాయం చేసే తమకు మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్ పార్టీని ఇటీవల వదిలిపెట్టిన మాజీ ఎంఎల్‌ఏలు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, సామినేని ఉదయబాను, కిలారి రోశయ్యలు జనసేనలో చేరారు.వారిని పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆహ్వానించారు. ఈ సీనియర్‌నేతల సేవలను పార్టీ పటిష్టతకు ఉపయోగించుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. జనసేనలో చేరిన తరువాత ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడుతూ కూటమిలో పనిచేయడం కోసమే జనసేనలోకి వచ్చామన్నారు. పార్టీని శక్తివంచన లేకుండా బలోపేతంచేస్తామన్నారు. ఎటువంటి షరతులు లేకుండా జనసేనలో చేరానన్నారు. 30 >>2

నేడు జగన్, 30న పవన్ 4న సిఎం చంద్రబాబు

## తిరుమల రాక


### భారీగా భద్రతా ఏర్పాట్లు

**తిరుమల,సెప్టెంబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడారనే దుమారం రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ వివాదంపై ఆయా రాజకీయ పార్టీలు దేవుని వద్ద ప్రమాణానికి ఒకరిపై నొకరు సవాల్ విసురుకున్నారు. కోట్లాదిమంది హిందుభక్తుల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతినేలా గత వైఎస్సార్సీ ప్రభుత్వం, టిటిడి పూర్వ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు, గత అధికారులు దేవుని ప్రసాదం నాణ్యత తీసికట్టుగా మార్చారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో విశ్వాసం కాపాడుకునేందుకు రాజకీయంగా నేతలు ఏడుకొండల స్వామి దర్శనం చేసుకుని తామె లాంటి తప్పులు చేయలేదని ప్రకటించుకునేలా సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నేడు శుక్రవారం సాయంత్రం తిరుమలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ నేతలతో కలసి వస్తున్నారు. అలాగే 30వతేదీ జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ లడ్డూ అంశంపై >>2

విద్యుత్ పునరుత్పాదనలో

# ముందడుగు వేయాలి

### 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యం: సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పునరుత్పాదక రంగంలో పెట్టుబడుల లక్ష్యానికి అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ ఉండాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల, 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉంది. పునరుత్పాదక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేవారికి ఏమేరకు ప్రోత్సాహకాలను అందించాలనే దానిపై పరిశీలించాలి. పొరుగునే ఉన్న తమిళనాడు, కర్ణాటక, ఒడిశాకంటే మెరుగ్గా పాలసీ నిబంధనలు ఉండాలి. ఇళ్ల కప్పులపై పిఎం సూర్యఘర్ పథకంకింద ఏర్పాటుచేసే సౌర విద్యుత్ ప్రాజెక్టులను సాధ్యమైనంత మేరకు ప్రోత్సహించాలి. అలాగే పిఎం కుసుమ్‌పథకం కింద వ్యవసాయం విద్యుత్ మోటార్లకు సౌరవిద్యుత్ ప్రాజెక్టులను అందించడమూ కాకుండా వాటిని ఇంధన శాఖ పర్యవేక్షించాలి అని అధికారులకు సిఎం సూచించారు.

పాలసీ నిబంధనలపై సచివాలయంలో ఇంధనశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పునరుత్పాదక రంగంలో పెట్టుబడు ఆకర్షణ పాలసీ ప్రధానలక్ష్యం. ఒప్పందం కుదుర్చుకున్న ప్రాజెక్టులు ఐదేళ్లలోనే పూర్తిచేసేలా నిబంధనలు ఉండాలి. ఈ రంగం ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వం ఆలోచన. కేంద్రం 2030నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాన్ని నిర్దేశించింది. అందులో కనీసం 30 % రాష్ట్ర భాగస్వామ్యం ఉండాలనేదే మన ఆలోచన. సౌర, పవనవిద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయల సీమ, ప్రకాశం >>2

## భారీగా ఐపిఎస్‌ల బదిలీలు 2లో



27-9pg2exHMNWJQE.qxd:27-9pg2exHMNWJQE.qxd 01/01/01 9:24 AM Page 1





గురువారం సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించి సైనికులకు స్వీట్లు పంచుతున్న రాష్ట్రపతి ముర్ము

# సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత్ సైనికదళాల సియాచెన్ బేస్ క్యాంప్‌ను సందర్శించారు. గురువారం లడక్‌లోని ఆర్మీ సియాచిన్ బేస్ క్యాంప్‌ను సందర్శించి సియాచిన్ అమరవీరులకు ఘననివాళి అర్పించారు. ఈ స్మారకచిహ్నం మన ఆర్మీ సైనికులు, అధికారులు ఆపరేషన్ మేఘ్‌ధూత్‌లో అమరులైన వారి త్యాగాలకు గుర్తుగా ఇక్కడ ఏర్పాటుచేసారు. 1984 ఏప్రిల్‌లో సియాచిన్ గ్లేసియర్‌లో భారత్ ఆర్మీ మేఘ్‌ధూత్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌తో సియాచిన్ గ్లేసియర్‌పై భారత్ పూర్తిస్థాయి పట్టుసాధించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా సియాచిన్ గ్లేసియర్‌కు పేరుంది. ఆర్మీ యూనిఫామ్‌లోనే రాష్ట్రపతి అక్కడకువెళ్లి అమరులకు ఘననివాళి అర్పించారు. సియాచిన్‌లో ఉన్న భారత దళాలతో కొద్దిసేపు ముచ్చటించారు. భారత పౌరులంతా మీ ధైర్యసాహసాలకు వందనం చేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ మేఘ్‌ధూత్ తర్వాతనే భారత సైనికుల ధైర్యసాహసాలు ప్రపంచానికి తెలిసాయని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో పూర్తి భద్రత ఏర్పాటుకు మార్గం ఏర్పడిందన్నారు.

లడక్ లెఫ్టినెంట్ గవ్నర్ బ్రిగేడియర్ బిడిమిశ్రా రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. భారతరాష్ట్రపతుల్లో మూడో ప్రముఖులుగా ద్రౌపది ముర్ము సియాచిన్ బేస్ స్థావరాన్ని సందర్శించారు. లడక్ కేంద్రపాలిత ప్రాంతంలో ఈ స్థావరం ఉంది. ఆమెకుముందు రాష్ట్రపతులు ఎపిజె అబ్దుల్‌కలామ్, రామ్‌నాథ్ కోవింద్‌లు సియాచిన్‌కు వెళ్లారు. 2004 ఏప్రిల్‌లో అబ్దుల్‌కలాం సియాచిన్‌కు వెళితే రామ్‌నాథ్ కోవింద్ 2018 మేనెలలో అక్కడకు వెళ్లారు. సముద్రమట్టానికి 20వేల అడుగుల ఎత్తున ఉన్న సియాచిన్ గ్లేసియర్ కారకోరం పర్వతశ్రేణుల్లో ఉంది.

## ఇజ్రాయెల్ యుద్ధవిరమణ చేయాలి: జో బైడెన్

**జెరూసలేం, సెప్టెంబరు 26:** లెబనాన్‌లో హెజ్బుల్లాపై ఇజ్రేలీలు జరిపిన వైమానిక దాడుల్లో వందలాదిమంది మృతి చెందిన తర్వాత యునైటెడ్ స్టేట్స్, యూరోపియన్ యూనియన్, అరబ్ స్టేట్స్‌తో సహా ఇతర అలీన దేశాలు లెబనాన్‌లో యుద్ధవిరమణకు పిలుపునిచ్చాయి. అమెరికా చొరబాటుకు తన ప్రభుత్వం స్పందించదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యహు అన్నారు. "ఇది అమెరికన్ – ఫ్రెంచ్ ప్రతిపాదన, ఇందుకు ప్రధాని స్పందించరని, పూర్తి బలగాలతో యుద్ధం కొనసాగించమని ఆర్మీని ఆదేశించారని" నెతాన్యహు కార్యాలయ అధికారులు ప్రకటించారు. లెబనాన్‌లో పరిస్థితి భయానకంగా తయారైందని, ఇజ్రాయిల్ ప్రజలు కానీ, లెబనాన్ ప్రజలు కానీ ఈ పరిస్థితికి సిద్ధంగా లేరని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రెంచ్ ప్రతినిధి ఇమ్మాన్యుయేల్ మేక్రన్ ఉమ్మడిగా ఈ ప్రకటన జారీ చేశారు. లెబనాన్ పరిసరాల్లో ఈవారం ఇజ్రేలీ వైమానిక దాడుల్లో వందలాది ప్రజలు చనిపోయారని, ఎన్నో జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని, ఉగ్రవాద మూకలు ఏవీవీ టెలివిజన్ లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేశాయని పేర్కొన్నారు.

# ముందడుగు వేయాలి

>> జిల్లాల్లోబీడు భూములన వినియోగించుకుంటాం. మరో రెండు రోజుల్లో మరోసారి పాలసీ నిబంధనలపై సమీక్షించనున్నట్లు అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రిగొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.ఇదే సందర్భంలో రాష్ట్రంలో వివిధ రంగాలపై సిఎం చంద్రబాబు ఆయా అంశాలపై అధికారులతో తరచు మౌఖికంగాను,వర్చువల్‌గాను చర్చిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి అన్ని విధాలుగా చర్యలు చేట్టాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఈ దిశలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నామని, అంటే బీవోటీ, పిపిపి తదితర పద్దతుల్లో రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్రరహదారుల విస్తరణ, పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ, మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైఎస్సార్సీ ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారంవేసింది. గత ప్రభుత్వంలా కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గతంలో ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో చెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సీఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్లు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే ఆ మిగిలిన మొత్తాన్ని వయబులిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు. జాతీయ అనుసంధాన రహదారులు, ప్రధాన పట్టణాలు,నగరాలకు మధ్య రహదారుల విషయంలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సిఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు.

సోషల్ వెల్ఫేర్ శాఖపనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అయితే తరువాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఉతంగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని పేదరికం నుంచి బయట పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఎపి రాజధాని అమరావతిపై దృష్టి సారించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.ఆ దిశలో సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం నగరానికి శోభను తీసుకుని వచ్చే రీతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం అంశంపై దృష్టి సారించింది. విజయవాడ తూర్పు బైపాస్‌కి ఎడంగా, కనీసం 20 కిలో మీటర్ల దూరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లే విధంగా ఎలైన్‌మెంట్ సిద్ధం చేయనుంది. ఇందుకు సంబంధించి భూసేకరణ విధానంలోను మార్పులదిశగా యోచన చేస్తోంది. టిడిపి 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో సుమారు 180 కిలో మీటర్ల అమరావతి రింగ్‌రోడ్డుతోఎ పాటు సుమారు 97.5కిలో మీటర్ల పొడవైన ఇన్నర్‌రింగు రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసారు.అమరావతి, విజయవాడ చుట్టూ,తాడేపల్లి, మంగళగిరిలతో పాటు, ఉమ్మడి కృష్ణా.గుంటూరు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు ఐఆర్‌ఆర్ లోపలికి వచ్చేలా ప్లాన్స్ సిద్ధం చేసారు.తరువాత ఈ అంశాలకు అనంతరం వచ్చిన ప్రభుత్వం బ్రేక్ వేసింది.కొత్త ప్రభుత్వం తిరిగి ఐఆర్‌ఆర్‌పై దృష్టి పెట్టింది.



గురువారం హర్యానా ఎన్నికల ప్రచారంలో పార్టీ నేత కుమారి షెల్జాతో రాహుల్ గాంధీ

# భారీగా ఐపిఎస్‌ల బదలీలు

### నిఘా విభాగం ఐజిగా పిహెచ్‌డి రామకృష్ణ, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ఐజిగా ఎం. రవిప్రకాష్

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 15 మంది ఐపిఎస్ అధికారులు, ఒక నాన్ క్యాడర్ ఎస్పీని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిలో కొందరికి వెకన్సీ రిజర్వుడ్ నుంచి పోస్టింగ్ ఇచ్చింది.నిఘా విభాగం ఐజిగా పిహెచ్‌డి రామకృష్ణను ప్రొవిజెన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ఐజీగా ఎం.రవిప్రకాశ్‌ను నియమించింది.ఎస్ఐబి ఐజీగాఉన్న వినీత్ బ్రిజ్‌లాల్‌ను సిఐడికి పంపించింది. అనకాపల్లి ఎస్పీగా తుహిన్ సీన్హాకు పోస్టింగ్ ఇచ్చింది. ఆస్థానంలో కొనసాగుతున్న ఎం.దీపికను కాకినాడ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేసింది. ఆమె భర్త విక్రాంత్ పాటిల్ కాకినాడ ఎస్పీ. వెయింటింగ్‌లో ఉన్న డి.మేరీప్రశాంతిని విశాఖపట్నం శాంతిభద్రతల విభాగం డిసిపిగా కీలక స్థానంలో నియమించారు. నిఘా విభాగం ఎస్పీ అట్టాడ బాబూజీని అక్కడి నుంచి బదిలీ చేశారు. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని నెలలుగా వెయిటింగ్‌లో ఉన్న డీఐజీలు ఆర్.ఎన్ అమ్మిరెడ్డి, సీహెచ్. విజయరావు,, ఎస్పీలు సిద్దార్థ కౌశల్ డి.మేరీ ప్రశాంతి , జీఆర్ రాధిక కె.అరిఫ్ హఫీజ్, కె.తిరుమలేశ్వర్ రెడ్డిలను వివిధ విభాగాల్లో ప్రభుత్వం పోస్టింగులిచ్చింది. అమ్మిరెడ్డి, సీహెచ్.విజయరాజు, కె.తిరుమలేశ్వర్ కె.అరిఫ్ హఫీజ్‌లు వైకాపా నాయకులతో అంటకాగుతూ ఆ పార్టీకి అనుకూలంగా పనిచేశారన్న ఫిర్యాదులున్నాయి. వీరిలో కొంతమందిని కోడ్ అమల్లో ఉండగా ఎన్నికల సంఘమే బదిలీ చేయగా మరికొందరిని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే బదిలీ చేసి వెయిటింగ్ పెట్టింది. వారికి ఇప్పుడు పోస్టింగులు లభించాయి.ప్రధానంగా మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చంద్రబాబు ఇంటిపైకి జోగి రమేష్ దండెత్తిన ఘటనలు జరిగినప్పుడు గుంటూరు ఎస్పీగా ఉంటూ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోని అరిఫ్ హఫీజ్‌కు తాజాగా ఇంటిలెజిన్స్ సెక్యూరిటీ విభాగం ఎస్పీగా పోస్టింగు ఇచ్చారు. నెల్లూరు ఎస్పీగా పనిచేసిన సమయంలో అప్పటి ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ప్రస్తుత మంత్రి, పి.నారాయణ లక్ష్యంగా అనేక సార్లు దాడులు చేయించి వేదించారనే ఫిర్యాదులున్న కె.ఫక్కీరప్పకు నిఘా విభాగంలో ఎస్పీగా కీలక పోస్టింగులో నియమించారు. విశాఖపట్నం సంయుక్త కమిషనర్ నుంచి ఆయన్ను ఈ పోస్టుకు బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న అధికారుల్లో 16 మందిని రోజూ ఉదయం 10 గంటలకు డిజిపి కార్యాలయానికి వచ్చి అక్కడ హాజరుపట్టిలో సంతకాలు చేయాలని, పనిగంటలు ముగిసే వరకూ కార్యాలయంలోనే ఉండాలని ఆదేశిస్తూ గత నెల 13న డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు.

## ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం నోటీసులు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సాధారణ పరిపాలన శాఖషోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఎపి సచివాలయం సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలని అందులోపేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై వివరణ కోరింది. సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో అప్సా తరపున కార్యదర్శి కృష్ణ ఇతర ఆఫీసు బేరర్లు సమాధానమిచ్చారు. వ్యక్తిగత హోదాలోనే వెంకట్రామిరెడ్డి ఎన్నికలప్రచారంలో పాల్గొన్నట్లు ప్రభుత్వానికి వారు వివరణ ఇచ్చారు. సచివాలయానికి వెలుపవ కార్యకలాపాలపై ఎప్పుడూ సంప్రదదించలేదని సాధారణ పరిపాలన శాఖకు తెలిపారు.

# విశ్వక్రీడా నగరంగాఅమరావతి

## విశాఖ, తిరుపతిలో స్పోర్ట్స్ హబ్‌లు: సిఎం

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మానవ వనరుల సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీ కల్పిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలు, క్రీడారంగంపై మౌలిక సదుపాయాల కల్పనతో క్రీడా రంగానికి మళ్లీ ప్రోత్సహం అందిస్తామన్నారు. రానున్న అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చే విధంగా ప్రణాళికలతో పనిచేయాలని ఆయన సూచించారు. నైపుణ్య శిక్షణ శాఖ ఎంఎస్ఎంఇ డిపార్ట్‌మెంట్, ఇండస్ట్రీస్, సెర్ఫ్ శాఖ అధికారులతో సచివాలయంలో సీఎంసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైనవిధంగా మానవ వనరులు సమకూర్చాలని సూచించారు. బహుళజాతి కంపెనీలతో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. విజయవాడలో వరదల్లో మునిగి సర్వం కోల్పోయిన బాధితులు తమకు ఉపాధి చూపించాలని కోరారని ఆ ప్రాంతంలో ఎటువంటి ఉపాధి కల్పన చేపట్టవచ్చనే అంశంపై పరిశీలన జరిపి కార్యాలచరణ అమలు చేయాలని సిఎం అన్నారు. క్రీడారంగంపై మాట్లాడుతూ క్రీడాకారులకు స్టేడియంలు, ఆట ప్రాంగణాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.అన్ని వర్గాల ప్రజలను క్రీడలు,వ్యాయామం వైపు మళ్ళించాలన్నారు. గ్రామాల్లో కబడ్డీ వంటి ఆటలకు క్రీడా మైదానాలు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు.2017లో రూపొందించిన క్రీడా పాలసీ 2022తో ముగిసిందన్నారు.గత ప్రభుత్వం ఈ విషయంలో స్పందించలేదన్నారు.,నూతన క్రీడా పాలసీని రూపొందిస్తామన్నారు. తిరుపతి, అమరావతి, వైజాగ్‌లను క్రీడా హబ్‌లుగా మారుస్తామన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన గాండీవ, పాంచజన్య,విజయ ప్రాజెక్టులను,డేవోర్డర్స్,స్పోర్ట్స్ నర్సరీస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. 2019 క్రీడా అకాడమీలకు ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదింపులు జరపాలన్నారు.సమీక్షా కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, పలువురు పరిశ్రమ రంగ నిపుణులు పాల్గొన్నారు.

## బాలినేని, సామినేని, కిలారి

>> దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉన్నానన్నారు.రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్నారు.బాలినేని మాట్లాడుతూ తమ పార్టీనేత ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.జనసేనానితో కలిసి కూటమి పక్షానికి అండగా ఉంటానని కిలారి రోశయ్య అన్నారు.

# 4న సిఎం చంద్రబాబు తిరుమల రాక

>> నెలకొన్న వివాదంలో వైఎస్సార్సీ చేసిన తప్పుడు పనులకు భక్తులు ఆందోళన చేస్తున్నారని ప్రాయశ్చిత్తదీక్ష ముగింపుకు తిరుమలకు వస్తున్నారు. అక్టోబర్ 1వతేదీ ఉదయం ఆయన తిరుమలేశుని దర్శనం చేసుకోనున్నారు. దీంతో పోలీసువర్గాలు భద్రతపరంగా మరింత అదనపు చర్యలు తీసుకునేందుకు సిద్దమవుతున్నారు. కాగా అక్టోబర్ 4వతేదీనుండి 12వరకు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలిరోజు 4వతేదీ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు,ఎమ్మెల్యేలు తిరుమలకు రానున్నారు. గత ఐదేళ్ల తరువాత చంద్రబాబునాయుడు రాష్ట్రసంక్షేమం, టిటిడి ప్రక్షాళన చేపట్టేదిశగా కార్యాచరణ అమలుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు ప్రముఖులు వారం రోజుల్లో తిరుమలకు వస్తుండటంతో పోలీసు యంత్రాంగంతోబాటు టిటిడి అధికారులు జిల్లా యంత్రాంగం హైరానాకు గురవుతున్నారు. ఒకసారి భద్రత అంటేనే హడలిపోయే పోలీసుఅధికారులు వారంలో ముగ్గురు మూడుసార్లు తిరుమలకు వస్తుండటంతో అధికారయంత్రాంగానికి తలనొప్పి వ్యవహారంగా మారింది.

## నాలుగు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించిన వైఎస్సార్సీ

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాలుగు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది.ఆ మేరకు ఆ పార్టీ గురువారం ఒక సమాచార పత్రాన్ని విడుదల చేసింది.విశాఖ జిల్లా అధ్యక్షునిగా గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు,బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షునిగా మేరుగు నాగార్జున,బాపట్ల పార్లమెంటు పార్టీ పరిశీలకునిగా నందిగం సురేష్, పార్టీ పిఎసి మెంబర్‌గా ఆదిమూలపు సురేష్, విశాఖపట్టణం పశ్చిమ అసెంబ్లీ పార్టీ కోఆర్డినేటర్‌గా మళ్ళా విజయప్రసాద్, పార్టీ పిఎసి మెంబరుగా రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షురాలిగా కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. గుంటూరు జిల్లా వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అంబటి రాంబాబు, కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా పేర్ని వెంకట్రామయ్య(నాని),ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా దేవినేని అవినాష్ నియమితులయ్యారు.గుంటూరు,నరసరావుపేట పార్లమెంటు పరిశీలకులుగా మోదుగుల వేణుగోపాల్ రెడ్డిని నియమించారు.పిఎసి సభ్యుడిగా వెల్లంపల్లి శ్రీనివాస్‌ను,మంగళగిరి అసెంబ్లీ సమన్వయ కర్తగా దొంతిరెడ్డి శంకర్‌రెడ్డి (వేమారెడ్డి)ని నియమించారు.ఇక ఆయా జిల్లాల వైకాంగ్రెస్ నేతలతో మాజీ సీఎం జగన్మోహనరెడ్డి గురువారం వరుస సమావేశాలు నిర్వహించారు.

## వారం – వర్జ్యం

తేది : 27-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి మ.1.21,
పుష్యమి రా.1.20
వర్జ్యం : ఉ.8.09-9.52
దు.ఉ.8.30-9.18
(2) మ.12.31-1.19
రాహుకాలం – ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**మిథునం:** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి, వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలనుండి కొంతవరకు బయటపడతారు.

**తుల :** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువులు అధికమవుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 659751
2nd Prize Rs.7000/- 99037
3rd Prize Rs.3500/-
07112 08492 14891 25389 26111
41096 54517 55370 89650 91123
4th Prize Rs.200/-
0373 2141 2190 4045 4084
5444 6032 6080 6299 9559
5th Prize Rs.100/-
3243 4020 5211 5386 5804
5966 6410 7575 9271 9380
6th Prize Rs.50/-
0044 1481 3206 4961 6372 8083
0191 1567 3404 5125 6506 8407
0458 1756 3467 5238 6514 8770
0461 1840 3515 5274 6827 9154
0480 1865 3520 5300 6992 9163
0493 1955 3815 5339 7238 9220
0549 2108 3824 5407 7240 9255
0564 2200 3869 5519 7276 9256
0626 2210 3875 5603 7279 9259
0863 2343 3955 5646 7384 9456
0882 2480 4148 5677 7553 9471
1019 2727 4193 5964 7592 9500
1113 2780 4477 6050 7623 9512
1164 2892 4493 6102 7710 9537
1232 2983 4515 6145 7914 9647
1314 3038 4535 6180 7962
1413 3115 4719 6221 8079

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 489520
2nd Prize Rs.7000/- 77857
3rd Prize Rs.3500/-
03504 17399 21960 25082 29019
30026 41223 45871 63542 88146
4th Prize Rs.200/-
0302 0916 2628 4330 4737
4882 5042 5088 6855 7796
5th Prize Rs.100/-
0228 0965 1891 1915 1994
2789 3205 3260 7559 9947
6th Prize Rs.50/-
0020 2128 4058 5859 7718 8830
0092 2328 4144 5892 7921 8859
0164 2411 4176 6034 7947 8974
0216 2456 4628 6225 7967 9002
0565 2540 4783 6401 8035 9012
0584 2692 4861 6463 8103 9029
0614 2925 4908 6482 8113 9052
0615 2934 4972 6496 8355 9142
0749 3056 5019 6632 8371 9186
0946 3065 5034 6703 8456 9301
1083 3247 5056 6737 8464 9581
1254 3436 5143 6826 8501 9748
1561 3552 5205 6962 8636 9772
1684 3651 5427 7409 8695 9814
1698 3733 5472 7431 8777 9932
1878 3784 5581 7600 8803
2110 4025 5775 7706 8819

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 172891
2nd Prize Rs.7000/- 31528
3rd Prize Rs.3500/-
08080 11271 12557 19802 20040
50599 60677 68752 86639 98202
4th Prize Rs.200/-
0898 1964 2670 2716 2865
3048 3924 4991 6962 8570
5th Prize Rs.100/-
0707 1184 1338 1500 2678
4398 5364 8193 8249 8547
6th Prize Rs.50/-
0030 1565 3643 5567 7224 9233
0067 1915 3654 5799 7236 9251
0132 1993 3689 5897 7471 9285
0183 2165 3774 5930 7481 9312
0195 2264 4201 6094 7583 9408
0284 2443 4250 6132 7638 9480
0352 2502 4591 6355 7665 9570
0360 2602 4601 6455 7676 9582
0573 2651 4794 6491 7751 9651
0710 3067 4813 6510 7999 9684
0756 3135 4925 6592 8025 9693
0884 3186 5137 6670 8190 9750
0996 3214 5158 6673 8284 9861
0999 3218 5377 6724 8515 9901
1117 3274 5391 7011 8560 9930
1256 3497 5430 7052 8755
1378 3538 5510 7082 8807

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 279577
2nd Prize Rs.7000/- 06931
3rd Prize Rs.3500/-
12369 31423 37778 40661 45931
48760 55154 65913 75181 78553
4th Prize Rs.200/-
2240 4182 4343 4358 5238
5352 5668 7385 9317 9635
5th Prize Rs.100/-
1810 2032 2213 2264 3714
5540 6577 6749 6972 7200
6th Prize Rs.50/-
0021 2009 3343 4985 6346 8317
0059 2013 3345 5014 6406 8400
0268 2050 3398 5016 6518 8936
0347 2203 3424 5367 6949 9030
0544 2242 3570 5398 7080 9043
0617 2285 3661 5613 7182 9077
1091 2459 3681 5664 7312 9195
1345 2725 3703 5671 7373 9416
1464 2851 3822 5691 7381 9421
1529 2932 3851 5706 7561 9451
1532 2968 3956 5750 7981 9557
1624 3013 4177 5850 8032 9687
1632 3028 4572 5988 8041 9692
1633 3215 4695 6020 8082 9782
1639 3243 4781 6147 8115 9932
1718 3283 4835 6320 8136
1973 3305 4966 6342 8306

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 315406
2nd Prize Rs.7000/- 43493
3rd Prize Rs.3500/-
09436 09597 13280 16499 24934
25503 57110 70892 92126 96702
4th Prize Rs.200/-
0277 0552 0648 1858 2475
3547 3919 4010 7802 9863
5th Prize Rs.100/-
2637 3432 3934 5048 5450
6276 6481 7834 8530 8747
6th Prize Rs.50/-
0095 1908 3125 5206 6628 8595
0105 1969 3212 5254 6866 8619
0137 2147 3368 5297 6870 8717
0411 2320 3458 5381 7215 8725
0500 2399 3669 5447 7317 8772
0624 2454 3776 5475 7384 8958
0700 2458 3795 5542 7497 9066
0739 2474 3938 5559 7569 9346
0939 2565 4026 5676 7647 9488
0984 2585 4362 5839 7663 9635
1001 2589 4369 5875 7781 9668
1017 2714 4616 5938 7820 9696
1284 2863 5001 6035 7992 9795
1365 2939 5073 6112 8218 9838
1535 2972 5093 6156 8273 9906
1678 3037 5102 6339 8327
1737 3111 5156 6615 8392

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 787221
2nd Prize Rs.7000/- 72813
3rd Prize Rs.3500/-
08992 25986 26573 45635 50537
52549 60803 75731 80380 96405
4th Prize Rs.200/-
0433 2043 3576 6812 7933
8244 9135 9495 9720 9763
5th Prize Rs.100/-
1643 4813 6407 6628 6756
7216 7468 7700 8559 9105
6th Prize Rs.50/-
0024 2078 3758 5322 6967 8528
0188 2227 3828 5409 7152 8663
0210 2460 3878 5603 7249 8751
0251 2562 3969 5624 7361 8791
0423 2592 3985 5662 7464 8832
0467 2598 4445 5669 7531 8983
0850 2610 4552 5688 7583 9139
1223 2696 4570 5840 7726 9330
1227 2807 4674 5844 7763 9413
1291 2957 4730 6031 7866 9449
1520 2976 4793 6101 7924 9541
1550 3194 4888 6329 8068 9747
1715 3218 4957 6403 8086 9766
1761 3295 5025 6560 8119 9793
1799 3500 5145 6562 8155 9844
1821 3600 5165 6815 8279
1852 3624 5271 6961 8338

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 536121
2nd Prize Rs.7000/- 49542
3rd Prize Rs.3500/-
32636 35117 42344 49786 54822
60100 62938 74782 75779 82175
4th Prize Rs.200/-
0185 0203 1074 3614 4439
4666 5314 5364 5756 6677
5th Prize Rs.100/-
0066 2821 4515 5731 6229
7010 7615 7659 8918 8991
6th Prize Rs.50/-
0162 1939 3686 5161 7213 8387
0232 2030 3745 5168 7222 8458
0238 2057 3748 5181 7282 8829
0311 2139 3936 5283 7325 8908
0353 2141 4011 5411 7474 9013
0682 2204 4144 5516 7565 9032
1303 2400 4172 5803 7570 9207
1333 2651 4277 5975 7638 9269
1595 2661 4621 6105 7716 9403
1644 3111 4675 6244 7829 9454
1745 3224 4715 6270 7868 9601
1752 3242 4723 6383 7879 9743
1762 3259 4832 6467 8032 9753
1784 3393 4944 6528 8185 9797
1840 3457 4964 6708 8193 9815
1849 3502 4989 6904 8240
1936 3607 5082 7026 8299

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 212855
2nd Prize Rs.7000/- 26277
3rd Prize Rs.3500/-
20806 27492 28380 40164 40561
49340 56291 56763 63691 86408
4th Prize Rs.200/-
0100 2719 3877 5013 5595
5821 7863 9281 9596 9955
5th Prize Rs.100/-
0894 1160 1236 2270 2515
4378 4661 4855 5745 8573
6th Prize Rs.50/-
0176 2352 3478 5522 6797 8270
0498 2370 3716 5614 6833 8862
0550 2424 3735 5688 6882 9008
0576 2499 3752 5731 6938 9080
0868 2542 3790 5795 6961 9108
0946 2761 4018 5812 7009 9295
1068 2819 4030 5837 7324 9310
1117 2878 4183 5903 7363 9375
1308 3160 4195 5953 7451 9475
1347 3194 4223 6051 7564 9555
1379 3282 4355 6098 7616 9713
1435 3333 4368 6166 7720 9768
1656 3368 4621 6200 7910 9782
1730 3370 5181 6363 7936 9797
2055 3404 5329 6435 8026 9957
2107 3433 5401 6751 8082
2317 3464 5499 6786 8159

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 174288
2nd Prize Rs.7000/- 41666
3rd Prize Rs.3500/-
14464 15275 20029 20697 28738
36462 67119 70787 77023 79207
4th Prize Rs.200/-
0026 0324 1567 1759 2200
2895 4315 5205 6484 9805
5th Prize Rs.100/-
0667 1025 4703 5603 6365
7390 7539 7884 9156 9357
6th Prize Rs.50/-
0269 2105 3710 5372 6976 8596
0479 2264 3847 5472 7046 8672
0741 2316 4070 5481 7059 8708
0781 2655 4248 5539 7080 8762
0913 2656 4271 5568 7102 8895
0929 2672 4278 5636 7298 8970
0987 2846 4434 5675 7443 9025
1012 2879 4484 5923 7519 9174
1023 3027 4512 6010 7541 9394
1085 3044 4683 6231 7605 9464
1104 3107 4748 6245 8025 9733
1120 3119 4913 6360 8135 9749
1168 3218 4934 6719 8247 9774
1347 3344 5050 6732 8376 9845
1608 3380 5221 6845 8380 9986
1858 3524 5329 6863 8416
1948 3541 5350 6897 8542

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 964906
2nd Prize Rs.7000/- 21623
3rd Prize Rs.3500/-
01793 06767 33391 39830 43799
45449 49920 52726 57848 76488
4th Prize Rs.200/-
0793 1586 1770 2517 3344
4577 6020 6406 6461 6621
5th Prize Rs.100/-
1999 2086 2927 2944 3998
7298 7332 7469 8205 9023
6th Prize Rs.50/-
0000 2326 4031 5695 6924 8965
0005 2457 4093 5755 7202 8988
0008 2480 4122 5762 7263 9024
0133 2485 4277 5769 7402 9050
0315 2508 4508 5935 7487 9119
0327 2668 4525 5965 7501 9185
0672 2672 4676 5993 7585 9272
0895 2692 4815 6015 7603 9292
0924 3078 4909 6131 7672 9298
1217 3270 5088 6138 7794 9350
1320 3460 5101 6235 7905 9593
1645 3539 5314 6423 8052 9628
1920 3616 5401 6482 8151 9634
1974 3625 5419 6510 8266 9652
2082 3790 5513 6580 8601 9743
2262 3829 5668 6680 8784
2308 3995 5677 6882 8888

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 417737
2nd Prize Rs.7000/- 85170
3rd Prize Rs.3500/-
17147 28561 39389 41360 52205
63309 74319 74688 85874 96816
4th Prize Rs.200/-
0580 2001 2195 2329 3777
4908 6129 6337 9450 9549
5th Prize Rs.100/-
0121 0766 1136 4391 7215
7477 8823 9100 9707 9751
6th Prize Rs.50/-
0214 2343 3587 5312 7497 9131
0393 2514 3704 5625 7653 9232
0742 2539 3774 5691 7873 9263
0771 2714 3872 5753 8003 9304
0813 2749 3981 5865 8065 9597
0848 2969 4122 5917 8177 9628
0939 2980 4216 6061 8180 9711
1065 3009 4330 6070 8361 9779
1076 3041 4345 6140 8378 9793
1255 3044 4348 6462 8435 9797
1391 3071 4463 6486 8516 9815
1678 3162 4481 6838 8629 9827
1681 3214 4550 7093 8923 9870
1758 3220 4684 7156 8945 9898
2099 3276 4724 7292 8990 9978
2116 3341 4818 7387 9011
2120 3388 4882 7424 9109

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 638812
2nd Prize Rs.7000/- 51957
3rd Prize Rs.3500/-
16618 27515 38185 49292 49843
51324 62477 73379 84248 95558
4th Prize Rs.200/-
0503 0793 2157 3443 3560
5833 6860 7479 7497 7932
5th Prize Rs.100/-
0384 1094 3005 3572 6389
6480 6825 7776 8735 9859
6th Prize Rs.50/-
0160 1784 2974 4952 6476 7898
0274 1843 3077 5016 6597 8072
0377 1882 3166 5453 6631 8524
0675 1912 3210 5499 6874 8571
0679 2013 3342 5603 6882 8965
0697 2080 3615 5632 7019 8986
0764 2126 3800 5693 7027 9008
0864 2161 3867 5896 7057 9153
0909 2180 3870 5902 7175 9229
0996 2372 3896 5917 7269 9422
1070 2496 4205 5977 7345 9511
1252 2591 4267 5992 7377 9680
1264 2606 4344 6054 7420 9697
1268 2672 4476 6060 7538 9762
1326 2759 4528 6078 7600 9823
1407 2810 4584 6173 7652
1521 2895 4592 6319 7753

27-9Pg3exHMNWJQERLP.qxd:27-9Pg3exHMNWJQERLP.qxd 01/01/01 8:53 AM Page 1



# ముఖ్యమంత్రి సహాయనిధికి భారీగా విరాళాలు

## దాతలను అభినందించిన సిఎం చంద్రబాబు



సీఎం చంద్రబాబుకు విరాళాలు అందిస్తున్న దాతలు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** వదర బాధితు లకు సాయం అందించేందుకు దాతలు స్పందిస్తున్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పలువురు దాతలు తమ విరాళాలకు సంబంధించి చెక్కులు అందించారు. విరాళాలు ఇచ్చిన వారు ఎంవీసతీష్, ఎల్ అండ టీ బోర్డ్ డైరెక్టర్ రూ.3 కోట్ల 50 లక్షలు, పీ ఆర్ .వెంకటరామరాజు, రామ్ కో సిమెంట్స్ రూ.2 కోట్లు, చిట్టూరి రవీంద్ర ఏపీ కో ఆపరేటివ్ బ్యాంక్స్ ఫెడరేషన్ రూ.1 కోటి. జైది అప్జల్ ఖాదర్, ఎండీ ఖాదర్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 కోటి, కే.ఎమ్.వీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ చైర్మన్ కే.ఎమ్ వీ ప్రసాదరావు, డైరెక్టర్ కె.పృధ్వీరామ్ రూ. 1 కోటి, కెఎన్ఆర్ కన్ స్ట్రక్షన్ రూ.1 కోటి, పళని అప్పన్ రూ.1 కోటి సీబీఆర్ ప్రసాద్ రూ.54 లక్షలు, పి.శ్యామ్ సుందర్. ది ఇండియన్ టొబాకో అసెసియేషన్ రూ.50 లక్షలు, అడ్వకేట్ సిద్దార్థ లూథ్రా రూ.40 లక్షలు, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఫిల్మ్ నగర్ క్లబ్ రూ.25 లక్షలు, బొందాడ గ్రూప్స్ చైర్మన్ బొందాడ రాఘవేంద్రరావు రూ.25 లక్షలు, బోడె ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గ నేతలు రూ.22 లక్షలు, పి.వ్యామ్ సుందర్ రూ.10 లక్షలు, విజయ్ కె.కొసరాజు, రూ. 9 లక్షలు సత్య ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.10 లక్షలు అసోసియేషన్ ఆఫ్ రిటైర్ పోలీస్ ఆఫీసర్స్ రూ.8 లక్షలు 11 వేలు సీతాపురం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.3 లక్షలు పివీ సుబ్బారావు రూ.2 లక్షలు, మారేళ్ల రామకృష్ణ రూ.2 లక్షలు, కొడాలి సుధారాణి రూ.2 లక్షలు, బి.అంజిబాబు రూ. 2 లక్షలు, వెంకటాపురం పాంచాలి గ్రామ పాఠశాల 7వ తరగతి పిల్లలు 7 వేలు పాకెట్ మనీని అందించారు.

# పాఠకులకు సత్యనిష్ఠతో సమాచారం అందించాలి

**32వ ఇండియన్ ప్రింటర్స్ సదస్సులో ఫంకి మీడియా గ్రూప్ చీఫ్ గుండుల ఉల్లా**

**ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రింట్ మీడియా మరింత బాధ్యతగా వ్యవహరించాలి: వక్తలు**

**పాల్గొన్న 280 మంది మీడియా అధిపతులు**

**వినూత్న విధానాలతో ప్రింట్ మీడియా కృషి చేయాలని సూచన**




హైదరాబాద్‌లో జరిగిన భారతీయ ప్రింటర్స్ సమ్మిట్‌లో సీనియర్ ఎడిటర్ ప్రద్యుమన్ మహేశ్వరి, సౌభాగ్యలక్ష్మి, భారతి చెరుకూరి, జాన్వవీ పవార్, ఎజిఎ పబ్లికేషన్స్, 'వార్త' ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గౌరవ్‌సంఘీ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** కృత్రిమ మేథో ప్రపంచంలో ప్రింట్‌మీడియా మరింత చురుకుగా వ్యవహరించి పాఠకునికి సత్యనిష్ఠతో కూడిన బాధ్యత కలిగిన సోర్స్ నుంచి సమాచారం అందిస్తేనే భవిష్యత్‌లో పోటీని తట్టుకొని మనగలగుతుందని ఫంకీ మీడియా గ్రూప్పె(జర్మనీ) ప్రొక్యూర్‌మెంట్ సస్టైనబులిటి చీఫ్ గుండుల ఉల్లా అన్నారు. గురువారం హైదరాబాద్ ఇంటర్‌నేషనల్ కన్వెషన్ సెంటర్‌లో 32వ ఇండియన్ ప్రింటర్స్ సమితి రెండురోజుల సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సుమారు 50 ప్రింట్‌మీడియా సంస్థలకు చెందిన 280 మీడియా అదిపతులు ఈసదస్సులో పాల్గొన్నారు. ఏజిఏ పబ్లికేషన్ ఇడి గౌరవ్‌సంఘీ, దిప్రింటర్ మైసూర్ లిమిటెడ్ డైరెక్టర్ సౌభాగ్యలక్ష్మీ తిలక్, ఈ టివి భారత్ చెరుకూరి బృహతి, సకల మీడియా డైరెక్టర్ జాహ్నవి పవార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండాల ఉల్లా మాట్లాడుతూ ప్రింట్‌మీడియా భవిష్యత్‌లో మనగలడానికి కాలానుగుణంగా కొత్త విధానాలు ఆచరించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ప్రిటింగ్ ఇండస్ట్రీని సమగ్రంగా ఏకీకృతం చేయడం ద్వారా భవిష్యత్‌లో మరింత ప్రాముఖ్యత పొందేందుకు వీలుగా వ్యూహరచన చేసుకోవాని సలహా ఇచ్చారు. కృత్రిమ మేథోప్రపంచంలో భారతీయ మీడియా సమూహాలు నిర్వహించాల్సిన బాధ్యతా యుత పాత్రను ఆమె వివరించారు. ప్రింట్ మీడియా నూతన విధానాలు తాజా వైఖరుల్లో బలమైన సామాజిక ఉనికి కలిగి ఉండేందుకు వ్యూహాలు ఎప్పటికప్పుడు చేసుకోవాలని సూచించారు. సదస్సులో మరోవైపు ప్రిటింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్‌పై రెండు ప్రధాన చర్చలు జరిగాయి. వరల్డ్ ప్రింటర్స్ ఫోరం చైర్మన్, బెన్నట్ కాలమ్ లిమిటెడ్ సంస్థనుంచి స్నేహసిస్ సి రాయ్ మాట్లాడుతూ వార్తపత్రికలపై వాతావర్ణ ప్రభావం కర్బన ఉద్గారాల నియంత్రణ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఒమినికామ్ మీడియా గ్రూప్ ఇండియా మీడియా చీఫ్ ఆఫీసర్ రబీ అయ్యర్ డిజిటల్ వరల్డ్‌లో అడ్వర్టైజ్‌మెంట్‌లో కొత్త విధానాలు ఆచరణలోకి తీసుకొని రావాలని సూచించారు. ది వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ న్యూస్ పబ్లిషర్ డబ్ల్యు ఎ ఎన్ ఐ ఎఫ్ ఆర్ ఏ దక్షిణ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ముగ్దం మహ్మద్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వార్తపత్రికలకు వచ్చే 70శాతం ఆదాయంను నిలిపి ఉంచుకోవడానికి పాఠకులను డిజిటల్ ప్రింట్‌మీడియాలో చందాదారులుగా చేర్పించుకోవడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రపంచ న్యూస్‌పబ్లిషర్స్ అసోసియేషన్‌లో 120 దేశాలు సభ్యత్వ భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. మొత్తం 18వేల పబ్లిషర్లు అందులో సభ్యత్వం కలిగి ఉన్నారు. దేశంలోని 3000 న్యూస్‌పేపర్లు 60న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్లు సభ్యత్వం కలిగి ఉన్నాయి. స్వతంత్ర ప్రసార మాధ్యమాల నిర్వహణ జర్నలిస్టులు, మీడియా పబ్లిషర్ స్వేచ్ఛకోసం వాక్‌స్వాతంత్ర్యం కోసం ఇది పనిచేస్తుందని ముగ్దంమహ్మద్ తెలిపారు. ఈ సదస్సులోనే అడ్వర్టయిజంగ్ సదస్సులో వాన్ ఇఫ్రా ఇంటర్నేషనల్ కలర్ క్వాలిటీ క్లబ్ 39 మంది కొత్తసభ్యులు వచ్చిచేరినట్లుప్రకటించింది. ప్రింటింగడ్ నాణ్యత పెంపొందించేవిధంగా ఈ విభాగం కృషిచేస్తుందని, ఇప్పటివరకూ ప్రచురణల్లో సాధించిన నాణ్యతను ఈ విభాగం పర్యవేక్షిస్తుందని వక్తలు తెలిపారు. ఒమ్నికామ్ మీడియాగ్రూప్ చీఫ్ మీడియా అధికారి రేబి అయ్యర్ మాట్లాడుతూ సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు మీడియారంగ భవిష్యత్తు సుస్థిరతకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి పేర్ని నాని ఇంటివద్ద ఉద్రిక్తత

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానినివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బుధవారం డిప్యూటీ సెఈం పవన్ కల్యాణ్ పై పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుక నిరసనగా గురువారం మచిలీపట్నంలోని ఆయన నివాసం వద్ద జనసేన నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వైకాపా కార్యకర్తలు అక్కడికిచేరుకున్నారు. ఇరువర్గాల ఆందోళనతో పోలీసులు భారీగా మోరించారు. జనసేన కార్యకర్తలను పోలీసులను అరెస్ట్ చేశారు. పేర్ని కిట్టు , వైకాపా కార్యకర్తలను వెనక్కి పంపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉడత ఊపులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని హెచ్చరించారు. పవన్‌కు ఒక సిద్దాంతం లేదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఇలాగే ఊరుకుంటే బందరులో హింసా రాజకీయాలు మొదలవుతాయని హెచ్చరించారు.

# వన్యప్రాణులను సంరక్షిస్తూనే అభివృద్ధి ప్రాజెక్టులకు సహకరించాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవులతో వన్య ప్రాణులను సంరక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏ అభివృద్ధి ప్రాజెక్టును ఏర్పాటు చేసిన అరణ్యజీవులకు ఇబ్బంది రాకూడదన్నారు., రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ . రాష్ట్రంలో ఉన్న వన్యప్రాణి కారిడార్లు, అభయారణ్యాల్లోని వన్య ప్రాణుల జీవనానికి ఎలాంటి అవరోధాలు లేకుండా చర్యలు చేపట్టాలని వాటి సంరక్షణకు తగిన వాతావరణం కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదేవిధంగా ఆ రికార్డును పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రాజెక్టులు ముందుకు వెళ్లేందుకు సహకరించాలన్నారు. బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి సంరక్షనతోపాటు భారత మాట పరియోజన ద్వారా చేపట్టే నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, షార్ సమీ పంలో తీరప్రాంత రక్షణ, జెట్టీ నిర్మాణం, కడప -రేణిగుంట మధ్య రైల్లే లైన్ లో రోడ్ల నిర్మాణాలకు శాఖాపరంగా ఇచ్చే అనుమతులపై చర్చించారు. వీటికి సంబంధదించి అనుమతులు ఇచ్చే సందర్భంలో అవసరమైన ఉపశమన ప్రణాళికలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాల్లోని టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ల్లో చేపట్టిన ప్రాజెక్టులకు ఎలాంటి విధానాలు అనుసరించారో అధికారులు వివరించారు. నేషనల్ టైగర్ కంజరేషన్ అథారటి, జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలు ఈ ప్రాంతాల్లో అద్యయనం చేసితగిన ఉపశమన ప్రణాళికలు సూచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఎ.కె.నాయకులు స్టాడింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న పవన్ కల్యాణ్

# పాఠశాలల వాస్తవ పరిస్థితి తెలియాలి

## రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** పాఠశాలల వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం ఎచ్చెర్ల (సొరంగ) వీధిలోని మున్సిపల్ పాఠశాలను స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ విధంగానే ఆకస్మికంగా తనిఖీలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించి ఉపాధ్యాయులతో వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ఒక పద్ధతి ప్రకారం వ్యవస్థలను ముందుకు తీసుకు పోవాలని తనను విద్యాశాఖ మంత్రిగా ఏర్పాటు చేసిననాడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత ఐదు సంవత్సరాల్లో దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు మృతి చెందినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలపై అధికారులతో విద్యా వ్యవస్థపై సమీక్షలు చేస్తూ మరోవైపు విద్యా వ్యవస్థకు సబంధించి సమాచారాన్ని సేకరించి, ఏ పాఠశాల ఎలా ఉంది, పిల్లల మార్కులు, హాజరు ఎలా ఉన్నాయి, పాఠశాలలో కంప్యూటర్ లేడ్ ఉందా లేదా, మౌలిక సదుపాయాలకు సంబంధించి సమాచారాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ప్రక్క జిల్లాలకు వచ్చినప్పుడు ఏ ఒక్కరికీ తెలియకుండా తాను అనుకున్న పాఠశాలకు మాత్రమే వెళ్లి ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. గురువారం నాడు కూడా శ్రీకాకుళం నియోజకవర్గంలోకి వచ్చిన తర్వాత మాత్రమే స్థానిక శాసనసభ్యులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోవడానికి ఆకస్మికంగా పాఠశాలలు తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. పాలసీలు రూపొందిస్తున్నందు వల్ల పాఠశాలల్లో పాలసీలు అమలు జరుగుతుందా లేదా అని పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు ఆలోచనలు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను ఏ విధంగా అందించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించడం జరిగిందన్నారు. మున్ముందు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు.

# కొలిక్కివచ్చిన రైల్వే డీజిల్ షెడ్ కార్మిక సమస్యలు..

## మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్



రైల్వే డిజిల్ షెడ్‌ను సందర్శించిన కార్మిక సమస్యలు తెలుసుకుంటున్న మజ్దూర్ యూనియన్ డిఎస్.విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** రైలింజన్ల మరమ్మత్తులు చేసేందుకు సంబంధజంచిన యాంత్రిక, సాంకేతిక పరికరాలు లేక గత కొన్నేళ్లుగా గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు పడుతున్న ఇబ్బందులకు ఇక తెరపడనుంది. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు షెడ్‌లోకి వచ్చే రైలింజన్‌లను మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక సాంకేతిక పరికరాలు వస్తుసామాగ్రి టూల్స్ మెటీరియల్స్ తగినంతగా లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందుల విషయమై వార్త పత్రిక ఈ నెల 19న గురువారం నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు.. వీర్షిక వార్తాంశాన్ని ప్రచురించిన విషం తెలిసిందే. దీంతో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఎల్ఇఒ) డీజిల్ షెడ్‌ను సందర్శించి కార్మికుల సమస్యలపై వార్త ప్రచురితమైన వార్తా విశేషంపై విచారణ చేపట్టారు. సీనియర్ డిఎంఇతో చర్చించి వెళ్లగా, తాజాగా రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాసశర్మలు, డీజిల్ షెడ్‌లో ప్రతివిభాగాన్ని సందర్శించి కార్మికులు, మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను ప్రత్యేకంగా చూసి నేరుగా కార్మికులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీజిల్ షెడ్ బ్రాంచి చైర్మన్ వై.సుధాకర్, శివ, రమణారెడ్డి, యల్లప్ప తదితరులతో కలిసి సీనియర్ డిఎంఇ మంగా చార్యులతో అన్ని అంశాలపై చర్చించారు. వీలైనంత త్వరగా పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు యాజమాన్యం స్పందించిందన్నారు.

# మీరు మారరా.. పేదలపై దయలేదా?

## - ఆస్పత్రి వైద్యులపై బొజ్జలరిషితారెడ్డి రుస..రుస



ఆస్పత్రిలో చిలుముపట్టిన వీల్‌చైర్‌లును పరిశీలిస్తున్న రిషితారెడ్డి

**తొట్టంబేడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె ఆస్పత్రిలో పేదలకు అందుతున్న వైద్యసదు పాయాల్లో నిర్లక్ష్యంపై అవాక్కయ్యారు. ఒదశలో రిషితారెడ్డి డయాలసిస్ కేంద్రం, ఆస్పత్రిల్లోని వార్డుల్లో పరిస్థితిని చూసి డాక్టర్లతో మీరు మారరా.. పేదలంటే దయలేదా.. ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన వందరోజుల్లో పదిసార్లు ఎంఎల్ఏ సతీమణి రిషితారెడ్డి ఆయన మాతృమూర్తి బొజ్జలబృందమ్మ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేసి డాక్టర్ల తీరు మార్చుకోమంటూ సూచించారు. ఆస్పత్రిలోని సమస్యలకు సంబందించి నివేదికలు తయారు చేసుకుని అభివృద్ధికి నిధులు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ఆస్పత్రి పరిపాలనపై వైద్యుల నిర్లక్ష్యంపై రిషితారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి అభివృద్ధి జరగడం నీకు ఇష్టం లేదా అంటూ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి నిలదీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ బొజ్జలగోపాకృష్ణారెడ్డి హయంలో నిర్మించిన శ్రీకాళహస్తిలోని వంద పడకల ఏరియా ఆస్పత్రి నేడు 150పడకలు ఆస్పత్రిగా మారింది. మంగళవారం ఎంఎల్‌ఏ సతీమణి బొజ్జలరిషితారెడ్డి ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా ఆమె డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ వైద్యసేవలు ఎలా ఉన్నాయంటూ అక్కడ ఉన్న రోగులను ప్రశ్నించగా వారు కొందరు మౌనం వహించగా సిబ్బంది తీరు బాగోలేదని చెప్పినట్లు సమాచారం. ఎంతో మహోన్నత ఆశయంలో బొజ్జలబృందమ్మ రోగులకు డయాలసిస్ కేంద్రాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేయించగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహణ అధ్వాన్నంగా మారింది. దీన్ని తిరిగి పూర్వవైభవం తీసుకువస్తామని బొజ్జలరిషితారెడ్డి తెలిపారు.

# పోలవరంలో అక్టోబరు 20న కీలక వర్కుషాపు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశీ నిపుణుల బృందం ప్రతిపాదించిన కీలక సాంకేతిక వర్కుషాపును అక్టోబరు 20 న నిర్వహించాలని పోలవరం అధికారులు నిర్ణయించారు. కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టుఅథారిటీ, విదేశీ నిపుణుల బృందానికి ఈ విషయాన్ని తెలిపారు. వర్కుషాపును ఎన్నిరోజులు నిర్వహించేది ఎజెండాలోని అంశాలపై ఆధారపడి ఉంది. పోలవరం ప్రాజెక్టు డిజైనర్ ఆఫ్రి ఆకృతుల సంస్థప్రాజెక్టులో పని చేసే ఇంజీనీర్ల బృందం విదేశీ నిపుణుల బృందం పోలవరం అథారిటీ సభ్యులు, కేంద్ర జలసంఘం సభ్యులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారు. పోలవరం ప్రాజెక్టులో సాంకేతిక ఇబ్బందులన్నింటికి ఒక దారికి తీసుకుని వస్తున్నారు. అమెరికా, కెనడాలకు చెందిన ఇంజినీరింగ్ నిపుణులు జులై మొదటి వారంలో ప్రాజెక్టును సందర్శించారు. కాఫర్‌డ్యాంల సీపూజీ, డయాఫ్రం వాల్ ధ్వంసం, ప్రధాన డ్యాం ప్రాంతంలో అగాథాలు తదితరాల్ని పరిశీలించారు ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను కొనసాగిస్తూ కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ఆ బృందం సిఫారసు చేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల సీపేజీ నీటిని ఎత్తిపోస్తూ, వాటికి కొన్ని రక్షణ పనులు చేపట్టాలని ఫిల్టర్లను అమర్చాలని ప్రతిపాదించింది. ఆయా నిర్మాణాల డిజైన్లను , పనుల షెడ్యూలను కొలిక్కి తెచ్చేందుకు వర్కుషాపు వేదిక కానుంది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని నవంబరులో ప్రారంభించాలని భావిస్తున్నారు. 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన . ఈ వ్యవదిలో డయాఫ్రం వాల్ పూర్తికి మూడు సెట్ల యంత్ర సామగ్రి అవసరమని అధికారుల అంచనా మేఘా సంస్థ బావర్‌కంపెనీ సాయంతో ఈ పనులు చేపట్టబోతోంది. పోలవరంలో గతంలో డయాఫ్రం వాల్ నిర్మించిన అనుభవం బావర్ కంపెనీకి ఉంది. డయాఫ్రం వాల్‌ను రెండు సీజన్లలో నిర్మించాల్సి వచ్చినా అందుకు తగ్గట్టుగా డిజైన్లను రూపొందించవచ్చని విదేశీ నిపుణుల బృందం స్పష్టం చేసింది.

# ప్రతి జిల్లాకో సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్..

## హోం మంత్రి వంగలపూడి అనిత




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా కఠిన చట్టాలు తీసుకుని వస్తామని ఏపీ హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. విజయవాడ నోవటెల్ హోటల్ వేదికగా మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు అరికట్టేందుకు మేధావులతో జరిగిన జాతీయ సదస్సులో వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొనడమే కాకుండా కీలకోపన్యాసం చేస్తూ ఈ సదస్సులో న్యాయవాదులు, సామాజికవేత్తల విలువైన సలహాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు., చిన్నారుల మహిళల రక్షణే మొదటి ప్రాధాన్యత, టెక్నాలజీ శిక్షణ కలిగిన వారిని నియమించి హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ఉక్కుపాదం, ఆకర్షించే సందేశాలతో వలేసి అమాయకుల డబ్బు కాజేస్తున్నారు. కాదంబరి జెత్వాని కేసులో వేగంగా దర్యాప్తు జరుగుతోంది. ముంబయి నటి కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశాం. కేసులో కొంతమంది పోలీసులను విచారిస్తున్నాం. విచారణ తర్వాత కొంతమంది పోలీసులపై చర్యలు ఉంటాయి. కేసును సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా తీసుకున్నారు.

కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశాం. మహిళల ఫోటోలను మార్ఫింగ్ చేసి డబ్బులు వసూలు చేసే మాఫియాల పని పడతాం. ప్రజల మహిళల అవగాహన కోసం ప్రభుత్వం సదస్సు లు .

సైబర్ హ్యూమన్ ట్రాఫికింగ్‌పై చర్చ జరగాలి. సైబర్ హ్యూమన్ ట్రాఫికింగ్‌ను అరికట్టేందుకు ఎన్టీవోలు , సామాజిక సంస్థలు ఏకమవ్వాలి.

# కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై

## సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ సమీక్ష



**సచివాలయం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖాధికారులతో సమీక్షించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, హోమ్, నైపుణ్యాభివృద్ధి, సాంఘీక, బిసి, గిరిజన మహిళా శిశు సంక్షేమం విభిన్న ప్రతిభావంతుల శాఖలతో పాటు, గృహనిర్మాణ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, మత్స్య శాఖలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలువుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును, ఆయా పథకాల ప్రగతిని సిఎస్ సమీక్షించారు. తొలుత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సమీక్షించగా ఆశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ కుమార్ మాట్లాడుతూ పిఆర్ అండ్ ఆర్డి శాఖలో మొత్తం 22కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలుచేయడం జరుగుతోందని వివరించారు.

# వంగవీటి రాధాకు అస్వస్థత, ఆసుపత్రికి తరలింపు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా నేత వంగవీటి రాధా అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిగా ఉండటంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఉదయం ఛాతీలో తీవ్రంగా నొప్పి రావడంతో రాధ ఎంతో ఇబ్బంది పడ్డారు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. వైద్యులు ఆయనను అత్యవసర చికిత్స విభాగంలో ఉంచి వైద్యం అక్కడ వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదమేమీ లేదని తెలిపారు. రాధా అస్వస్థతకు గురైనట్లు తెలియడంతో టీడీపీ, జనసేన, రాధారంగా మిత్ర మండలి కార్యకర్తలు ఆస్పత్రి దగ్గరకు చేరుకున్నారు.

ఆయన త్వరగా కొలుకోవాలని అభిమానులు ఆలయాల్లో ప్రార్ధనలు చేస్తున్నారు.

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ థెరిస్సా

# మాటలతో ధరలు తగ్గవు

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికలగూర్చి రాజకీయపార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో మునిగి తేలుతుంటే పెరిగినధరలతో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరల నియంత్రణకు కొత్త చట్టాలు చేయమని అడగడం లేదు. ఉన్న చట్టాలను అమలు చేసేసత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాల్సిన చిత్తశుద్ధిఅధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు పదేపదే చెప్తుంటారు. ఇప్పుడేకాదు ఏనాటినుంచో అటు కేంద్రంలో కానీ,ఇటు రాష్ట్రాల్లో కానీ ఏపార్టీ అధికారంలో ఉన్నా అక్రమనిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని, ధరలను నియంత్రిస్తామని చెప్పడం రివాజుగా మారిపోయింది.కానీ రానురాను నల్లబజారు వ్యాపారులకు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నా మరికొందరు దళారులకు భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారుల అక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి కూడా అధికారులు సాహసం చేయలేకపోతున్నారు. అందుకే పాలకుల అరుపులు, హెచ్చరికలే తప్పచర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారంలో మమేకం కావడమే. కొన్నిప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరొకమాటలో చెప్పాలంటే దుర్బిణి పెట్టి వెతికినా అలాంటి వారు దొరక్కపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఫలితంగా ఈ ప్రభావం సమాజంపై పడుతున్నది. ఇక ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం అన్నీ కలిపి నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించ గలిగితే కొంతవరకైనా వినియోగదారులకు కష్టాలు తగ్గే అవకాశం ఉండేది. కానీ ఆ వ్యవస్థ విఫలమంకావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తాజాగాబియ్యం రేట్లు గతవారం రోజులుగా విపరీతంగా పెరిగిపోయాయి. వాస్తవంగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో గత నాలుగైదు సీజన్లుగా వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. సాగు పెరగడమేకాక, పంటలు అనుకూలించడంతో దిగుబడులు పెరిగాయి. నిల్వ చేసుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకుంటే బియ్యం ధరలు తగ్గాలి. కానీ పెరిగిపోతున్నాయి. అయితే రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి దిగజారుతున్నాయి. అవి దళారుల ద్వారా గోదాములు చేరుకున్న తర్వాత ఆకాశాన్ని అంటుతున్నాయి. అసలు ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం చేయాల్సిన పాలకులు దాన్ని ఒకవ్యూహం ప్రకారం నీరుగారుస్తున్నారేమోనని పిస్తున్నది. ఆ వ్యవస్థ ఆవిర్భావానికి సుదీర్ఘ చరిత్రఉంది. పేద, బడుగువర్గాలకు నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందిస్తూనే మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర అందించే లక్ష్యంతో దాదాపు శతాబ్దం క్రితమే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా అది ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మన దేశంలో తీవ్రక్షామం ఏర్పడి ఆకలితీర్చుకోవడానికి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమతలేక ఆకలితో ఎందరో ప్రాణాలు వదలడంతో ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ అధ్యయనం అనంతరం ఇచ్చిన నివేదికను అంతగా పట్టించుకోలేదు. 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేసింది.ఆ క్షామంలో భారతదేశంలో అంతకుముందు ఎన్నడూలేని విధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలి చావులకు గురయ్యారు. దీంతో ఆందోళన చెందిన ఆనాటి బ్రిటిష్ పాలకులు గతంలో కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకు తీసి అప్పటినుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం వాటిని అమలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. ధరలను నియంత్రించేందుకు, దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు, అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికి మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నది. మొత్తం మీద అన్ని రకాల నిత్యావసర వస్తువులు,కూరగాయలతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.లాభాల కోసమే దళారులు, వ్యాపారులుఇందుకు పాల్పడుతున్నారనేది వాస్తవం.అలా వ్యవహరిస్తేవారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ఇప్పుడు ప్రజల ఓట్లతో పదవులకెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలే ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది.అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మ గౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### తప్పులెన్నువారు..

ఎనభైఎనిమిది మంది సభ్యులతో శాసనసభలో బిఆర్ఎస్‌కి బంపర్ మెజారిటీ ఉన్నా కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలకి చెందిన వారిని కెసిఆర్ తనపార్టీలో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని కనుమరుగు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యులలోంచి సగానికి సగం మందిని లాగేసుకుని ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇవన్నీ మరిచిపోయిఇప్పుడు ఫిరాయింపులగురించి మాట్లాడుతున్నారు. ఆ అర్హత వారికెక్కడిది?

-మిథునం, హైదరాబాద్

### జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

ఒక దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని బలంగా వినిపిస్తున్న మోడీ ప్రభుత్వం దానిని అమలు చేసేందుకు సిద్ధమైంది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఏక కాలంలో ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులను ఆమోదించింది. ప్రస్తుతం లోక్‌సభకు ఐదేళ్ల కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతున్నాయి. కానీ వివిధరాష్ట్రాల్లో అర్ధాంతరంగా శాసనసభల రద్దు, ఇతరేతర కారణాల వల్ల పదేపదే ఎన్నికలు జరపాల్సి వస్తున్నది.ఏకకాల ఎన్నికల విషయంలో దేశంలోఏకాభిప్రాయం లేదు.దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వయంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈ సిబ్బందిపై ప్రభుత్వం దయ చూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థిక సూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఏపిలో దాదాపు అన్నిశాఖల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### మండుతున్న ధరలు

రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరిగాయి. ఉల్లిగడ్డ అల్లం వెల్లుల్లి,వంట నూనెలధరలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలి. పండుగల ఆగమన నేపథ్యంలో ఇలా నిత్య అవసరాల ధరలు పెంచడం దారుణం. పేదలు మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారం పడుతుంది. రేషన్ షాపుల్లో కిరాణా సరుకులు సబ్సిడీ మీద అందించడం ద్వారా పెరిగిన ధరలను పేదలు తట్టుకోగలరు. అయితే అందరికీ ఈ అవకాశం లేనందున వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలి. ప్రతిపక్షాలు వీటిపై పోరాడాలి. ప్రజలకు ఉపయోగం లేని విషయాలపై అనవసర చర్చలు రాద్ధాంతం చేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదు అని ప్రతిపక్షాలు గ్రహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### అనుకున్నదొకటి...

అధికారంలో ఉన్న పార్టీ వారు ప్రజల కోసం ఏవో పనులు చేస్తుంటారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటారు. వీటిని ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ఉపయోగించుకుంటారు. గెలుపుమాదే అధికారం మాదే అని సంబరపడుతుంటారు. వాటిపై ఎన్నో ఆశలు పెట్టుకుంటుంటారు. అయితే ఒక్కొక్కసారి వారిఆశలు అడియాశలు అవుతుంటాయి. ఒకరు గెలుస్తారనుకుంటే మరొకరు గెలుస్తుంటారు. అధికార మార్పిడి జరిగి పదవులను కోల్పోతుంటారు.తెలంగాణ, ఏపిలో అదే జరిగింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ధర్మకర్తల మండలిని ప్రక్షాళన చేయాలి

ప్రపంచ ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారికి సంబంధించిన విధాన నిర్ణయాల్లో రాజకీయ జోక్యాన్ని నిరోధించాలి.ఇటీవలకాలంలో తిరుమల దేవస్థానంలో జరుగుతున్న వివిధ పరిణామాలు కోట్లాది మంది భక్తులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయి. తాజాగా స్వామి వారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్నవిషయం ఇప్పుడు తీవ్రచర్చనీయాంశమైంది. ప్రస్తుతం అంచనాల ప్రకారం స్వామివారి వార్షికాదాయం ఏడువందల యాభై కోట్ల రూపాయల పైమాటే. శ్రీవారికి భక్తుల ద్వారా లభించే ఆదాయాన్ని కేవలం తిరుపతి క్షేత్ర అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు మాత్రమే వినియోగించేలా చట్టం చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# కులగణనతోనే బీసిల భవిష్యత్తు!

**బీసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటీసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్పి టీసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బీసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బీసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బీసిలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బీసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బీసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బీసిలకు భవిష్యత్తు ఉంటుంది.**



మోటె చిరంజీవి

విద్యా, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో బీసిలు ముందు నుండి అనేక వివక్షతకు గురవుతున్నారు. వీరి ఎదుగుదలకు కులగణన ఒక గొప్ప అవకాశం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 23 నుంచి 42 శాతానికి ఓబిసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. దాన్ని పరిగణనలోకి తీసుకొని తెలంగాణలో కులగణన చేయాలని మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. 2018లో బిసి కులగణనను చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటు వంటి కులగణనను ప్రభుత్వము మార్చి 15వ తేదీన జీవో నెంబర్ 26ను 2024 ద్వారా మొత్తం తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, వృత్తి, విద్యా,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైనటువంటి వివరాలను సేకరించాలని అటువంటి ఉద్దేశంతో ఈ కులగణన చేయాలని నిశ్చయించుకున్నారు. 1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు, వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచిస్తుంది. సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్, నిధులు, రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించడం జరిగింది. నిజానికి కులగణన డిమాండ్ 1950 నుండి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించారు. నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్‌తో పాటు కులగణన జరిగింది. కానీ 1951 సెన్సెస్‌లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఓబిసిల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది. ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది. లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు 1947 నుంచి, ఎస్సీలకు 1950 నుండి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఓబిసిలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27శాతం 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బిసిలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి. వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. అందుకే బిసి నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడంలేదు. అందు కోసం బిసిలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖచిత్రమే మారిపోయే అవకాశం ఉంది. పార్లమెంటు,అసెంబ్లీ,



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ కూడా మార్చలేరు. కానీ బిసిలకు స్థానిక సంస్థల్లోనే తప్ప, పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలామంది కోర్టుకువెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కుల జనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం. గతంలో 1986లో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. అప్పుడు 20 శాతంగా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34శాతానికి పెరగగా, 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేసిఆర్ ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బిసి కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనేటువంటి నేపథ్యంలో పాలకవర్గాలకు చెందినటువంటి అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. ఈ చేపట్టబోయే సర్వే కేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. ఈ కులాల జనాభా వివరాలను సేకరించే ముందు వారికి ఒక అవగాహన అనేటువంటిది అవసరం. దేశ జనాభాలో 56శాతంగా ఉన్నటువంటి బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఇటు అసెంబ్లీలోను, అటు పార్లమెంట్‌లోను ఎక్కువ సంఖ్యలో బిసిలు నష్టపోతున్నారు. బిసి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు. పార్లమెంట్‌లో 15 శాతం కూడా బిసిల బలంలేదు. దేశంలో 16రాష్ట్రాల నుంచి ఒక్కబిసి ఎంపీ కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడంవల్ల ఆర్థికంగా ఉన్నటువంటి వారు మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బిసిలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బిసిలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బిసి బిల్లు కోసం ఉద్యమిస్తున్నటువంటి వారిని ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలోనైనా బిసి జనగణన చేపట్టాలి. తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలి.ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటీసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్పిటీసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగు తుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసు కొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది. •

# మత్తు విపత్తులో ప్రపంచం యావత్తు

సి. రవీందర్

మాదకద్రవ్యాల విపత్తు అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు ఒక ప్రధాన సవాలుగా మారింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్రవ్యాల వ్యాపారం కారణంగా సామాజిక,ఆర్థిక, ఆరోగ్యపరమైన ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. 2023లో ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రంగా పెరిగింది. యుఎన్ఓడిసి (యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 275 మిలియన్ మందికిపైగా ప్రజలు మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నారు. ఈ సంఖ్య సంవత్సరానికి 20శాతం చొప్పున పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అమెరికా, యూరోప్, ఆసియా వంటి అన్ని ఖండాల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఓపియాయిడ్స్,కేనాబిస్, కొకైన్, సింథటిక్ డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఇవి శారీరక,మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఓపియాయిడ్స్ కారణంగా 2023లో 550,000పైగా మరణాలు నమోదయ్యాయి. ఈ సంఖ్యలో అమెరికా, యూరోప్ దేశాల వాటా గణనీయంగా ఉంది. మాదకద్రవ్యాల వినియోగం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కడుపు సంబంధిత రుగ్మతలు, గుండెపోటు వంటి అనేక వ్యాధులు సృష్టిస్తుంది. భారతదేశం కూడా మాదకద్రవ్యాల విపత్తుకు బాధపడుతోంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాదకద్రవ్యాల వినియోగం గణనీయంగా పెరిగింది. తెలంగాణలో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం



వంటి నగరాల్లో మాదకద్రవ్య సంబంధిత కేసులు అధికంగా నమోదవుతున్నాయి. 2023 గణాంకాల ప్రకారం తెలంగాణలో 3,200పైగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,800పైగా మాదకద్రవ్య సంబంధిత కేసులు నమోదు అయ్యాయి. భారత ప్రభుత్వం ఎన్‌డిపిఎస్ చట్టంకింద కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మాదకద్రవ్యాల వ్యాపారం కొనసాగుతూనే ఉంది. మాదకద్రవ్యాల విపత్తు అరికట్టడంలో అమెరికా, యూరోప్, ఆఫ్రికా దేశాలు కఠినచర్యలు తీసుకుంటున్నాయి. డిఇఎ (డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్), యూరోపియన్ డ్రగ్ అండ్ డ్రగ్ అడిక్షన్ సెంటర్ వంటిసంస్థలు ఈ వ్యాపారాన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అమెరికాలో 11వేలపైగా మాదకద్రవ్యాల వ్యాపారులను 2023లోఅరెస్టు చేశారు. యూరోప్‌లో 320మిలియన్ యూరోలతో నిర్వహించిన ఆపరేషన్‌లో 600టన్నుల కేనాబిస్, 24 టన్నుల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. మత్తు విపత్తు అరికట్టడంలో సామాజిక కృషి ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం, సమాజం దీన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషించాలి.అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాలు, విద్యాకార్యక్రమాల ద్వారా మత్తు వినియోగం తగ్గించవచ్చు.విద్యార్థులకు వీటి దుర్వినియోగంపై అవగాహన కల్పించడం ముఖ్యమైనదేకాదు, అనివార్యమైనది కూడా. మత్తు విపత్తు ప్రపంచ యావత్తుకు తీవ్ర సవాలుగా మారింది. 2023గణాంకాలు చూసినప్పుడు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రపంచ దృష్టిసారించడం, కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ విపత్తును అరికట్టడంలో కేవలం ప్రభుత్వాలు మాత్రమేకాకుండా ప్రతిఒక్కరు కూడా తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది. సమాజం మరింత ఆరోగ్యంగా, సురక్షితంగా మారాలంటే మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణపై అందరూ ఒక తాటిపై రావాల్సిన అవసరం ఉంది. •

# చైనా గుప్పిట్లోకి ఆఫ్రికా ఖండం

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచీకరణతో ప్రపంచం ఒక కుగ్రామం అయిందంటారు. కొన్ని సందర్భాల్లో ఇది నిజమే అనిపిస్తుంది. గ్రామాల్లో సహజంగానే సంపన్న, మధ్య, అల్పాదాయ అట్టడుగు వర్గాలుంటాయి. అన్ని చోట్ల ఉన్నట్లే. అదే రీతిలో వారి దైనందిన జీవితంలో ఒడిదుడుకులు, దీనావస్థలు ఉంటాయి. ఈ నెల మొదటి వారంలో చైనాలోని బీజింగ్లో ఆ దేశం, ఆఫ్రికా ఖండం దేశాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇందులో చైనాతోపాటు ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల నేతలు, దౌత్యవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. ఆఫ్రికాలోని 54 దేశాల్లో 53 దేశాలు తిరిగి సమావేశానికి హాజరైనవి. ఇందులో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కూడా ముఖ్య అతిథిగా పాల్గొనటంతో దీనికి ఒక స్థాయి, గుర్తింపు వచ్చింది. ఇతర సంపన్న దేశాలకు ఆదర్శంగా నిలిచింది. అనుసరణీయంగా మిగిలింది. దీని పరస్పరం విస్తృత, శాశ్వత ప్రయోజనాల దృష్ట్యా దీన్ని చైనా అధ్యక్షుడు 'భవిష్యత్తు భాగస్వామ్యంగా అభివర్ణించడం గమనార్హం. ఇదే సందర్భంగా ఆయన 'ఆధునికత అనేది ప్రపంచంలో అన్ని దేశాల హక్కుఅంటూ, పనిలో పనిగా పశ్చిమ దేశాల ధోరణి వర్ధమాన, బలహీన దేశాలను తీవ్ర బాధలకు గురి చేసింది అని స్పష్టం చేశారు. ఇవి జరిగిన మూడు రోజులలో దాదాపు రెండు డజన్ల దేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరిపారు. వీటిలో కటిక పేదరికంలో ఉన్న చాడ్ నుండి ఆ ఖండం ఆర్థికశక్తిగా పేరొందిన నైజీరియా వరకు ఉన్నాయి. ఈ సమావేశాలు దాదాపు 280 కోట్ల ప్రపంచ ప్రజలకు ప్రాతినిధ్యం వహించాయి. అదే దామాషాలో వీటి నిర్ణయాలు అమలు అక్కడ పౌర సమాజంపై తప్పక ప్రభావం చూపుతాయి అనడంలో సందేహం లేదు. ఆఫ్రికా ఖండం అనగానే ప్రపంచానికి అంతటికీ సుపరిచితం అయింది. అది శతాబ్దాల తరబడి ఎంతగా వలస రాజకీయాలు, దోపిడీకి గురైంది అనేది. అలాగే అక్కడ ఎంతగా సహజ వనరులున్నప్పటికీ అక్కడి ప్రజలు అనేక విధాల అధ్వాన్నంగా, దయనీయంగా, కడగండ్ల పాలవుతూ బతుకులు ఈడ్చుకువస్తుంది.ఎంతగా పలురూపాల్లో వివక్షతలను ఎదుర్కొంటున్నదో మన కళ్ల ముందు కదలాడుతుంది. నిత్యం సహాయం పేరుతో ఎంతగా దగాలకు, మోసాలకు కుట్రలకు వివిధ దేశాలు ఆయా కాలాలలో వారిని అణచివేసింది, వేస్తున్నది. సునిశిత మేధకు మానవత్వాన్ని కారుణ్యాన్ని జోడించి అర్థం చేసుకునే స్పందించే హృదయం ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. అలాంటి చీకటి ఖండంగా పరిగణించే అక్కడి దేశాలకు చైనా స్నేహహస్తం ఇవ్వడం ఓ వెలుగు రేఖలా కనిపించడం సహజం. అందువల్లనే అంత సమిష్టిగా ఎన్నో ఆశలతో ఈ సమావేశాలకు హాజరయ్యారు. వారి ఆశలు అడియాశలు చేయకుండా చైనా కూడా ఉదారంగా గతంలో మూడు సంవత్సరాల క్రితం కన్నా ఇప్పుడు మూడు రెట్లు 51బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించింది. ఈ ఉమ్మడి సమావేశాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇవి ఎనిమిదో సమావేశాలు, ఈ సహా



యం ద్వారా ఆయా దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, వ్యవసాయ వృద్ధికి, భద్రత రక్షణకు ఉపయోగిస్తారు. బడుగు దేశాలకు ఇవన్నీ ఉన్న ఒడిదుడుకులను అధిగమించి దారిన పడటానికి, భవిష్యత్తు మెరుగుదలకు తప్పనిసరిగా ఉపకరిస్తాయి. వీటితోపాటు కావాల్సిన సాంకేతిక సహకారం అనుసంధానం ఎలాగూఉంటుంది. లేకుంటే అంతా నిరర్థకం అవుతాయి. చైనా ఇదంతా తాను ఏదో సర్వత్ర పటిష్టంగా, సమర్థవంతంగా ఉండి చేయడం కాదు. వారి సమస్యలు వారికి లేకపోలేదు. అందులో అక్కడ అతిముఖ్యమైన ఆర్థిక మాంద్యం ఉంది.నిర్మాణరంగం సంక్షోభంలోఉంది. తయారీ రంగం సామర్థ్యం వినియోగం తక్కువగా ఉంది. అందుకు అమెరికా ఆకాంక్షలు, ఐరోపా షరతులతో వాణిజ్యం కుదింపు లాంటివి అనేకం. వారి ఎగుమతులను కృంగతీశాయి. ఎంతకు ముగియని ఉక్రెయిన్, గాజా యుద్ధాల కారణంగా అంతటా నెలకొన్నకోల్పోయిన మార్కెట్లు, సరఫరాగొలుసుల ఇక్కట్ల ప్రతిబంధకాలున్నాయి. పైగా ఆఫ్రికా ఖండంతోవారి ఎగుమతులు 16శాతం కాగా అక్కడి నుండి దిగుమతులు 25శాతం. ఆఫ్రికా ఖండానికి వారు పంపే దానికన్నా దిగుమతులు చేసుకునేది ఎక్కువ అని దీన్ని బట్టి తెలుస్తుంది. ఈ పరస్పర విదేశీ వాణిజ్యం ఆఫ్రికాకు ఉపయోగకారిఅనేది దీని వలన స్పష్టం. సమావేశాల సందర్భం, వీటిలో జరిగిన ఒప్పందాలద్వారా ఆఫ్రికాలో తన కార్యకలాపాలను సమర్థించుకునేందుకు ఒక చక్కటి అవకాశం చైనాకు లభించింది. ఆఫ్రికాకి ఈ ఒప్పందం ద్వారా అందించే ఆర్థిక సహకారం విమర్శలకు అతీతం ఏమీ కాదు. అవి ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విధించే పర్యావరణ, ద్రవ్య, పౌరహక్కుల లాంటి వాటికిసంబంధించిన షరతులు ఒత్తిడిలుండవు.పైగా వాటి కారణంగా పెరిగే అవినీతి, కాలుష్యం, కార్మిక చట్టాల అతిక్రమణలకు అవకాశాలు ఎక్కువ అని విమర్శకులు సమర్థించుకుంటారు. వాస్తవానికి ఆయా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రపంచవ్యాప్తంగా చేసిన నిర్వాహకాలతో ఆయా దేశాలు, అక్కడి ప్రజలు ఏమైంది ప్రపంచానికంతా తెలుసు. పైగా దీనిలో పలు అతి పెద్ద ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పందాలున్నాయి. మచ్చుకి కెన్యా అధ్యక్షుడు ప్రకారం వారి పశ్చిమ ఉగాండా సరిహద్దుల్లోని రిఫ్ట్ వ్యాలీ నుండి మలబా టౌన్ రైల్వే ప్రాజెక్టు ఒకటి. అలాగే అక్కడ రోడ్లు, డ్యాములు, ఇండస్ట్రియల్ పార్కులు,ఫార్మా కంపెనీలు వస్తాయని ఆశిస్తున్నారు. అయితే చైనా గతంలో లాగా కాకుండా ఇప్పుడు పెద్దపెద్ద రైల్వే ప్రాజెక్టులు, ఎక్కువ సదుపాయాల కన్నా తక్కువ ఖర్చుతోఅయ్యే వాటికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలియవస్తుంది. యువతకు డిజిటల్ స్కిల్ శిక్షణ లాంటివి. చైనా అధ్యక్షుడు ప్రకారం 60వేల మందికి ఇందులో శిక్షణ ఇవ్వాలని సంకల్పించారు. మొత్తం మీద ఒక మిలియన్ మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. లాభం లేనిది వ్యాపారం వరదన పోదుఅంటారు. వ్యవహారప్రపంచమంతా వ్యాపార ప్రపంచమైన ప్రస్తుత తరుణంలో ఇది కటికనిజం. ఎంత ఆఫ్రికా ఖండానికి సహాయంచేసిన వారి స్వప్రయోజనాలుండవు అనుకోనవసరం లేదు. అవి అనేక విధాల తప్పనిసరిగా ఉంటాయి. అవి అక్కడి వారిపైన పేర్కొన్న అవసరాలను తీర్చడంతోపాటు దీర్ఘకాల ప్రాతిపదికపై అక్కడ గల అపారం సహజ వనరులను వినియోగించుకోవచ్చు. అక్కడి ప్రజలు అవసరాలు వారిమార్కెట్కు, ఆశాదీపాలు కాగలవు. అమెరికా తనని ఏకాకిని చేయాలనుకునే ప్రయత్నంలో తన అంతర్జాతీయ ప్రతిష్టనుఏకంగా ఓ ఖండంతో పటిష్టం చేసుకుంటుంది. ఇప్పటికే ఆ ఖండం 2022 చివరి నాటికి 80 మిలియన్ల డాలర్లరుణం ఆదేశం నుండి పొందిఉంది.ఇప్పుడు లభించేది దీనికి అదనం అవుతుంది. వీటి పరిణామాలు ఎలా ఉండబోయేది రాబోవు కాలం తెలుపుతుంది. •

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 9:13 AM Page 1



# జనసేన పార్టీలో చేరిన మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గురువారం జనసేన అధినేత, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్



జనసేన అధినేత, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్‌కు కనకదుర్గమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

సమక్షంలో జనసేనలో చేరారు. పవన్ కళ్యాణ్ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాతో స్వాగతించారు. ఈసందర్భంగా కనకదుర్గమ్మవారి చిత్రపటాన్ని పవన్‌కళ్యాణ్‌కు ఉదయభాను బహూకరించారు. గురువారం మధ్యాహ్నం నుండే జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుండి, పట్టణం నుండి ఉదయభాను, అనుయాయులు వాహనాలతో భారీ ర్యాలీగా మంగళగిరి పార్టీ కార్యాలయానికి తరలివెళ్ళారు. జేజే ధ్వానాలతో ఉదయభాను, పవన్‌కళ్యాణ్‌లకు జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షునిగా విశేష పరిశ్రమచేసిన ఉదయభాను మూడోసారి 2019 ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంలో తప్పనిసరిగా మంత్రి పదవి వస్తుందన్న ఆశతో నిరీక్షించిన కార్యకర్తలు, ఆయన అనుయాయులను ఆపార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి నిరాశపర్చారు. అంతే కాకుండా ఉదయభానుకు తగిన ప్రాధాన్యత నివ్వకుండా అలక్ష్యంగా వ్యవహరించినా ఆయన ఎంతో సహనం, ఔదార్యం ప్రదర్శించారు. తదకు పార్టీని వీడి జనసేనలో చేరటం ద్వారా ప్రజలకు సేవచేసేందుకు మరింత అవకాశం ఉంటుందని ముఖ్య కార్యకర్తలు ఇచ్చిన సూచనలు, ప్రస్తుత రాజకీయ నేపథ్యంలను గమనంలోకి తీసుకుని ఉదయభాను వైఎస్ఆర్‌సిపిని వీడి జనసేనలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. కాగా ఎన్నికల్లో ప్రధాన ప్రత్యర్థులైన విజేత శ్రీరాం రాజగోపాల్, జనసేన నేతగా ఉదయభాను కూటమి మైత్రి సందర్భంగా విభేదాలను విడిచి స్నేహశీలంగా వ్యవహరించాల్సి ఉండే పరిస్థితులు నెలకున్నాయి. అయితే ఉదయభాను జనసేనలోకి వెళ్తున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా వైఎస్ఆర్‌సిపి, టిడిపి కార్యకర్తల మధ్య రెండు చోట్ల ఘర్షణలు చోటుచేసుకోవటం గమనార్హం ! తాను జనసేనలోకి వస్తున్నానంటేనే ప్రత్యర్థులకు ఉలికిపాటుగా ఉన్నట్లు ఉదయభాను చేసిన వ్యాఖ్యలు కూడా పరిగణలోకి తీసుకోవాల్సివుంది ! రానున్న రోజులు మరింత రసవత్తరంగా ఉంటాయని పరిశీలకులు, విద్యావంతులు, సామాజిక మాధ్యమాలు అభిప్రాయపడుతున్నారు మరి !!

# నూతన బాలాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలి

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** భారీ వర్షాలు, వరదల కారణంగా పట్టణంలోని పాలేటి ఒడ్డునగల మఠం శివాలయ నిర్మాణం పాక్షికంగా శిధిలం కాగా బాలాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ఆగమ సలహాదారు, దేవస్థాన స్తపతి లక్కావజ్జుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి సూచించారు. శ్రీకంచి పీఠాదీశులు, శ్రీవిజయేంద్రసరస్వతి మహాస్వామివారి ఆదేశాల మేరకు



దేవస్థాన స్తపతి సుబ్రహ్మణ్య సిద్ధాంతి గురువారం జగ్గయ్యపేటకు విచ్చేసి మఠం శివాలయాన్ని సందర్శించారు. నిర్మాణంలోవున్న శివాలయం పాలేటి వరద కారణంగా దెబ్బతినగా ఆయన క్షుణ్ణంగా పరిశీలించి నవీన బాలాలయాన్ని నిర్మించి దేవతా మూర్తులను జీవ కళశాలను పునఃప్రతిష్ఠించి యధావిధిగా నిర్మాణాలు చెయ్యాలని ఆలయ నిర్మాణ కమిటి ప్రతినిధులను సూచించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న నూతన దేవాలయం వరదలను తట్టుకునే విధంగా తగు ఎత్తులో ఉన్నదని, ఇబ్బందులేమి రావని అన్నారు. అక్టోబర్ 4వ తేదీన నవీన బాలాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని నిర్మాణ కమిటీని ఆదేశించారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తయిన తర్వాత విగ్రహాలను ఏర్పాటుచేసి శాంతి హోమం, ప్రాయశ్చిత్త విధులను నిర్వహిస్తామన్నారు.

# నులీపురుగుల నివారణ మందుల పంపిణీ

**నందిగామ సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో నున్న అన్న గ్రామాలలో నులిపురుగుల



దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఏడాది వయసు నుంచి 18 సంవత్సరాల పిల్లల వరకు అలాగే నులిపురుగుల నివారణ కొరకు అల్బెండజోల్ మాత్రలు నమిలి మింగించడం జరిగింది. లింగాలపాడు హైస్కూల్ నందు 3385 మంది విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగులు టాబ్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పిహెచ్సి ఇన్చార్జి వైద్యులు ఎస్.కె చాంద్ బాసా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగినది. లింగాలపాడు జడ్పీ హైస్కూల్లో జి.నాగలక్ష్మి ప్రధానోపాధ్యాయుడు, పీహెచ్సీ ఎంపీహెచ్ఈఓ ఎం బిక్షాలు, సూపర్వైజర్లు ఎస్ నాగేశ్వరరావు, కే సరోజిని మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయుడు , ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారికి మరమ్మత్తులు


**తిరువూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయ పురం గ్రామంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలకు ఆర్ అండ్ బి రహదారికి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తు న్న గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబ రావు, పంచాయతీ కార్యదర్శి తేనె నరేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిషేక్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లెబోయన మారయ్య, వేట జమలయ్య, షేక్ సైదులు, అల్లడి గోపి, గుంజి



కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. అధికారులు స్పందించి లక్ష్మీపురం నుంచి చౌటుపల్లి గానుగపాడు వరకు ఆర్ అండ్ బి రహదారి నూతనంగా ఏర్పాటు చేయవలసినదిగా గ్రామస్తులు కోరగా స్పందించిన గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పటికే అధికారులకు రహదారి విషయం తెలియచేయడం జరిగిందని త్వరలోనే రోడ్డు ఏర్పాటు చేస్తారని గ్రామస్తులకు గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు తెలిపారు.

# సిఎం చంద్రన్న స్ఫూర్తితో ఏపిను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

**ఎ కొండూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ



కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పల్లెపోగు చిట్టిబాబు అధ్యక్షతన విజన్ స్వర్ణాంధ్ర 2047 విశిష్టతను వివరిస్తూ గ్రామ సభ నిర్వహించారు. మీ విజన్ మా మిషన్ కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మిద్దాం అని మాజీ ఎంపిపి వాసం మునియ్య అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు తుమ్మూరు శ్రీనివాసరెడ్డి, అత్తనూరు శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ గోగులమూడి రామ్ ప్రసాద్‌రెడ్డి, పలగాని వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడ వార్త



మొగల్రాజపురం గుహల వద్ద స్వచ్ఛత హి సేవ

# చారిత్రాత్మక ప్రదేశాల్లో స్వచ్ఛతా హి సేవ : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** నగర పేరు ప్రఖ్యాతులు పెరగాలంటే చారిత్రాత్మక ప్రదేశాల్లో స్వచ్ఛత ఎంతో ముఖ్యమైందని స్వచ్ఛత హీ సేవ నిజమైన అర్ధమని విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా చారిత్రాత్మక



గాంధీ కొండపై జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం

ప్రదేశమైన గాంధీ కొండపై శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు జరిగే స్వచ్ఛత కార్యక్రమంలో గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ వారు గాంధీ కొండ,మొగల్రాజపురం గుహలలో ఉన్న వ్యర్థాలను శ్రమదానం ద్వారా పరిశుభ్రపర్చారని, ప్రతి రోజు విజయవాడ నగరపాలక సంస్థ వినూ త్నంగా స్వచ్ఛతలో కార్యక్రమాలు చేపడుతోందని అందులో ప్రజలు కూడ ఉత్సాహంగా పాల్గొంటున్నారని,స్వచ్ఛ విజయవాడ కేవలం ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమని, అందుకు ప్రజల సహకారం అందుతున్నందుకు చాలా సంతోషమన్నారు. 300 అడుగుల పొడవైన జాతీయ జెండాను పట్టుకొని గాంధీ కొండ కింద నుండి పై వరకు ర్యాలీ ద్వారా అక్కడున్న ప్రజలకు ప్లాస్టిక్ నిషేధం,పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛ భారత్‌పై 200 మంది విద్యార్థినీ విద్యార్థులు సర్కిల్ 1,2 నుండి మరో 200 మంది మొత్తం 400 మంది ఉత్సాహంగా పాల్గొని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం,పరిసరాల పరిశుభ్రత,రెడ్యూస్ట్ రీ యూజ్ రీ సైకిల్,స్వచ్చ భారత్ నినాదాలతో అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యం తో స్వచ్ఛత హీ సేవలో భాగంగా గాంధీ కొండను మొగల్రాజ పురం గుహలను పరిశుభ్రత చేస్తున్న వేళ గాంధీ కొండలో పరిశుభ్రం చేయడానికి వచ్చిన విద్యార్థి విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడానికి బుర్రకథ చెప్పే బృందంతో వారికి అర్థమయ్యే రీతిలో స్వచ్ఛతను వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సర్కిల్-1 కార్యాలయం సిబ్బంది విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర అందరూ గాంధీ కొండలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర వ్యర్థాలను,గడ్డిని కలుపు



మాట్లాడుతున్న కమీషనర్ ధ్యానచంద్ర

మొక్కలను స్వయంగా స్వచ్ఛత హి సేవలో భాగంగా పరిశుభ్రపర్చారు. ఇందులో భాగంగా మొగల్రాజపురం గుహలోను సర్కిల్-3 కార్యాలయంలో ఉన్న కార్పొరేషన్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని అక్కడున్న ప్లాస్టిక్ వ్యర్థాలు,ఇతర వ్యర్థాలు కలుపు మొక్కలు,గడ్డిని మొత్తం శుభ్రపర్చారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,జోనల్ కమీషనర్లు,రమ్య,కీర్తన, ప్రభుదాస్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు,డాక్టర్ సురేష్‌బాబు, డాక్టరు బాబూ శ్రీనివాస ,ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్,సర్కిల్ వన్ కార్పొరేషన్ సిబ్బంది,గాంధీజీ మున్సిపల్ హైస్కూలు,పాదుర్తి సుందరమ్మ హైస్కూలు,మహమ్మద్ ఆలీ పురం వించ్పేట్ ఉర్దూ హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం: ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఎన్టీఆర్ జిల్లా నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం నందిగామ పట్టణంలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మండల స్థాయి నుంచి



జాతీయ స్థాయి వరకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ నాటి క్రీడలపోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఇచ్చేశారు. ఈసందర్భంగా ఆమె చేతులతో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలవల్ల ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ బ్యాట్మెంటన్ , యోగ, చెస్ మరియు అథ్లెటిక్స్ ప్రధానంగా నిర్వహించబడుతున్నాయని ఆటల పోటీలకు మండల నియోజకవర్గ స్థాయిలో 400 మంది క్రీడాకారులు రావడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ అభినందనలు తెలియజేశారు. ఒలంపిక్స్ లో భారతదేశానికి పథకాలు రావడం గర్వకారణమని అదే స్ఫూర్తితో అందరూ క్రీడల్లో రాణించాలని ఆశభావం వ్యక్తం చేశారు. తొలుత జట్ల క్రీడాకారుల నుంచి అతిథులు గౌరవం వందన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ స్వర్గీయ కొమ్మినేని నర్సయ్య కాంస్య విగ్రహావిష్కరణ

**కంచికచర్ల సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని గని ఆత్కూరు గ్రామంలో సీనియర్ తెదేపా నాయకులు స్వర్గీయ కొమ్మినేని నర్సయ్య కాంస్య విగ్రహాన్ని గని ఆత్కూరు ప్రధాన కూడలి నందు గ్రామ



తెలుగుదేశం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నందిగామ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య మాజీ మంత్రి విజయవాడ పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ మంత్రి దేవినేని ఉమామహే శ్వరరావు లతో కలిసి గురువారం విగ్రహావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ తెదేపా నాయకులు స్వర్గీయ కొమ్మినేని నర్సయ్య గతంలో తెలుగుదేశం పార్టీ కోసం, కార్యకర్తల కోసం ఎన్నో సేవా కార్యక్ర మాలు చేపట్టారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి , కార్యకర్తలకు నరసయ్య ఒకరని ఆమె అన్నారు. పార్టీఅధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మన మధ్య లేకపోవడం గ్రామానికి తెలుగుదేశం పార్టీకి కూడా తీరని నష్టమని ఆయన లేని లోటు తీర్చలేనిదని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ఇటీవల భారీ వర్షాల వరదలవల్ల నష్టపోయిన గ్రామాలలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశామని వరద బాధితులకు సహాయ కార్యక్రమాలతో పాటు నష్ట పరిహారాలను అందజే యటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ లకే ఆ ఘనత దక్కిందని ఆమె తెలియజేశారు. మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ స్వర్గీయ కొమ్మి నేని నరసయ్య కాకల తీరిన రాజకీయ నేత అని అలాంటి మహానభావుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకారమా న్నరు.అనంతరం భారీ అన్నదానం నిర్వహిం చారం. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు గని ఆత్కూరు సర్పంచ్ షేక్ ఇబ్రహీం జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు మూం కొండ ఏడుకొండలు. పొన్నం రవి, ఇప్పర్ల ఆంజనేయులు చెవిటికల్లు సొసైటీ అధ్యక్షులు కోగంటి విష్ణు ఎంపీటీసీ వెంపరాల వెంకటేశ్వరరావు గొట్టుముక్కల ఉపసర్పం చ్ గోగినేని అమర్నాథ్ ఎంపరాల ఆంజనేయులు రాము సైదా గుదే నరేష్ మాజీ ఎంపిటిసి మంద స్వామి తేల్ల కోటేశ్వరరావు గంధం రామ్మూర్తి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్నంభోజనం కార్మికులను తొలగించేది మంచి ప్రభుత్వం ఎలా అవుతుంది

**నందిగామ సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని గొప్పగా చెప్పు కుంటుంది 23 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మధ్యాహ్నంభోజనం కార్మికులను తొలగించటమేనా మంచి ప్రభుత్వం అని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కటార్ గోపాల్ దుయ్యబట్టారు. నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఎంపీపీ స్కూళ్ళ వద్ద ధర్నా చేస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి కె.గోపాల్ మాట్లాడు తూ 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని ,




తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాం డ్ చేశారు. ఎంఈఓ, హెచ్. ఎంలు రాజకీయ వేధింపులకు లొంగవద్దనది ఎటువంటి నోటీసులు గానీ ఏ కారణంతో తీసేస్తున్నామని గాని చెప్పకుండా బుధవారం విధులకెళ్తే మీరు రావద్దు వేరే వాళ్లని తీసుకున్నాం అని బయటికి నెట్టేశారు గేటుకి తాళాలు వేశారని ప్రభుత్వం బిల్లులు పెండింగ్‌లో ఉంచిన అప్పులు తీసుకొచ్చి మరి పిల్లలకిమంచి భోజనం వండి పెడుతూన్నరు. ఈ పని చేసింది అంతా దళితులే అని అన్నారు. లింగాలపాడు లో మొత్తం తొమ్మిది మందిని తొలగించారు. వారిని వెంటనే వీధుల్లోకి తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగాఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అద్యక్షుడు జి.గోపినాయక్ వెంకటేష్ ఖాజ్ మధ్యాహ్నం భోజనం వర్కర్ సీనియర్ నాయకులు వేల్పుల ఏసోబు, కళావతి సత్యవతి తొలగించిన కార్మికులు మరియు పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# డివిజన్ లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** విజయవాడ నగర పరిధిలో ఉన్న వార్డ్ సమస్యలను త్వరగా పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. గురువారం ఉదయం నూతన భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, శాఖాధిపతులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్‌లను గాను 64 మంది స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసామని, స్పెషల్ ఆఫీసర్‌కి కేటాయించిన ప్రతి సచివాయం లోని సమస్యలను వాళ్ళు సమీక్షించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా, సదరు డివిజన్ కార్పొరేటర్‌కు తెలియపర్చి సమస్యలను,ఆ వార్డులో వారు గమనించిన ప్రతి సమస్యను త్వరగా పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని, వారి చర్యలను నిరంతరం తాను సమీక్షిస్తానని తెలిపారు.



అందులో భాగంగా ప్రతి వార్డ్ స్పెషల్ ఆఫీసర్,శాఖాధిపతులు,వార్డ్ సెక్రటరీలు,జోనల్ కమీషనర్‌తో ఆ వార్డులో కమీషనర్ సమీక్షంలో సమీవేశం లనిర్వహించి ఆ వార్డులో ఉన్న సమస్యలన్నీ తెలుసుకొని త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ విధంగా 64 డివిజన్‌ల లోను 64 మంది స్పెషల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించే దిశగా ప్రణాళికను సిద్దం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రతి వార్డులో ఉన్న ప్రతి చిన్న సమస్య అయినా,పెద్ద సమస్య అయినా స్పెషల్ ఆఫీసర్ దృష్టిలో ఉండాలని, ఆ సమస్యను సంబంధిత శాఖాధిపతులతో మాట్లాడి త్వరగా పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని,అందుకు తన సహకారం ఎళ్ళవేళలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# మహిళలు సమానత్వం - సాధికారితకై ఉద్యమించాలి: ఐద్వా జిల్లా కార్యదరిశ కె.శ్రీదేవి

**వీరులపాడు సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** మండలం కేంద్ర జుజ్జూరు లో కుట్టు మిషను శిక్షను శిబిరాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నా అన్ని రంగాలలో సమానత్వంఉంది అని ప్రచార ఆర్బాటం తప్ప మహిళలు నేడు ఇంటా, బయట అనేక రకాల సాంఘీక వివక్షతకు శారీరకు, మానసిక దాడులకు గురౌతున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయరంగాల్లో కూడా వీరిని అణిచెపెట్టి వుంటే వైఖరే సమాజంలో పాతుకుపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఉద్యోగాల్లోపురుషులకంటే మహిళలే అత్యున్నత స్థానాలకు ఎదుగుతున్నారని ఇదే పందా కొనసాగి మహిళలు ఆర్థికంగా సామాజికంగా బలమైన శక్తిగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సరోజినీ, లక్ష్మీప్రసన్న, లక్ష్మి, సంధ్య శ్రావణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం, నూనె, దుప్పట్లు పంపిణీ

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** అతిభారీ వర్షాలతో పట్టణంలోని ఆర్టీసి కాలనీలో తీవ్ర ఇబ్బందులపాలైన బాధితులను ఆదుకునేందుకు స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ సహకారంతో ఏర్పాటుచేసిన బియ్యం, నూనె, దుప్పట్ల కిట్స్‌ను గురువారం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి నేత శ్రీరాం ధనుంజయ పంపిణీచేశారు. అధికారుల అలసత్వంతో వరద నష్టాల నమోదులో జాప్యం వాటిల్లటంతో ఇక్కడి బాధితులకు ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు అందలేదు. దీంతో వార్డు నాయకులు ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకురావ టంతో ఆయన స్పందించి దాతల వితరణతో కాలనీ వాసులకు బియ్యం, నూనె, దుప్పట్లు



ఏర్పాటుచేశారు. ఈసేవా కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పి సైదేశ్వరరావు, నేతలు మైనేని రాధాకృష్ణ, గడ్డం రాంబాబుయాదవ్, యామర్తి బోస్ యాదవ్, ఇంటూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పివిపి స్క్వేర్‌లో టూవీలర్ ఎక్స్ఛేంజ్, లోన్‌మేళా

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** విజయవాడలోని పివిపి స్క్వేర్‌లో సెప్టెంబర్ 28, 29 తేదీల్లో ఎక్స్ఛేంజ్, లోన్‌మేళాను నిర్వహిస్తున్నట్లు శ్రీరామ్‌ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెట్ వెంకటరామన్ అన్నారు. కస్టమర్లు వారి టూవీలర్ లోన్ అర్హతను తక్షణం చెక్‌చేసుకోవచ్చని, ప్రాసెస్‌ను సజావుగా చేసుకోవచ్చన్నారు. హీరో, సుజుకి, టివిఎస్, యమహా, రాయల్‌ఎన్‌ఫీల్డ్ వంటి ఓయిఎంలు ఈ ఎక్స్ఛేంజ్, లోన్‌మేళాకు శ్రీరాం ఫైనాన్స్‌తో భాగస్వామ్యం చేసుకున్నాయన్నారు. లోన్‌మేళా కస్టమర్లకు లోన్ అర్హత వోచర్‌యాక్సెస్‌ను అందిస్తామని, తక్షణం వారి రుణ అర్హతనుచూపుతుందన్నారు.

# సోనీ ఇండియా నుండి ఎండిఆర్-ఎం1 క్లోజ్డ్‌మానిటర్ స్టూడియో హెడ్‌ఫోన్లు

విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' : సోని ఇండియా ఎండిఆర్ ఎ1 రిఫరెన్స్ క్లోజ్డ్ మానిటర్ హెడ్‌ఫోన్లను విడుదల చేసినట్లు సోనీ ఇండియా ప్రతినిధులు ప్రకటించారు. ఏవాతావరణంలోనైనా తాము విన్న సంగీతాన్ని ఉత్పత్తి చేయడానికి ఇది ఉపయోగపడు తుందన్నారు. ఈ హెడ్‌ఫోన్లు అధిక సౌండ్ ఐసోలేషన్‌తో క్లోజ్డ్ అకౌస్టిక్ స్ట్రక్చర్‌ను కలిగి వుంటాయని, ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడ్డ డ్రైవర్, తేలికపాటి, సౌకర్యవంతమైన డిజైన్‌తో వినియోగదారులు స్టూడియోలో ఉన్నట్లుగా వారి స్వంత పరిసరాలను సృష్టించుకోడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఆవిష్కరణ ఆఫర్‌గా అక్టోబర్ 31 వరకు ఎండిఆర్ ఎం1 హెడ్‌ఫోన్లు రు.17,990 తగ్గింపుధరతో అందుబాటులో వున్నాయన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ రాయ్‌పూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాలు పట్టి. "సంప్రదించండి : 9425203443"

(Ro.No.25203)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక స్వాలంబనకు టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో సంక్షోభంలోనూ సంక్షేమం 100 రోజులలో అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక పెన్షన్లను రూపొందించింది టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక



రామారావు అన్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలోనే సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంతోపాటు సామాజిక పెన్షన్లను టీడీపీ హాయంలోనే పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. గత పాలకులు రాష్ట్రంలో ఎన్నో సంక్షోబాలు సృష్టించారని, ఆ సంక్షోభంలో ప్రజలు కొట్టుమిట్టాడుతూ అల్లాడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని రహదారులు గోతులు మయంగా మారాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల మరమ్మతులకు కోట్లాది రూపాయల నిధులను కేటాయించింద¯న్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభద్రతాబావంలో మునిగిపోయారని, తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించేందుకు సైతం జంకిపోయారంటూ గత పాలకులు ఏ స్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారో అర్థం చేసుకోవచ్చున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్వేచ్ఛ వాతావరణం కల్పించామన్నారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలు బానిస సంకెళ్ల నుంచి విముక్తి కొరకు ఉవ్వెత్తున పోరాటాలు చేసి మంచి మెజార్టీతో గెలిపించి తనపై బాధ్యత పెట్టారని అన్నారు. ప్రజలు అందిచిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిచి వారి గౌరవానికి భంగం వాటిల్లకుండా సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హామీనిచ్చారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యాన పట్టణంలోని 1090 స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరైన రూ. 7.14 కోట్ల విలువైన చెక్కులను అందించారు. బ్యాంకు లింకేజీ రుణాలు పొందిన సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యాపార రంగంతోపాటు సామాజిక, రాజకీయంగా అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో అందరికంటే ముందున్నారన్నారు. కట్టెల పొయ్యిలతో ఇబ్బందులు పడుతున్న మహిళల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు ఆనాడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపం పథకం ద్వారా అనేక మందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. మహిళల కొరకు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, త్వరలోనే అమలు చేయనున్నట్లు చెప్పారు. అలాగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఇంటింటికి తిరిగి వంద రోజుల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**చరిత్రలోని స్మృతులను నేటి తరానికి అందించాలి : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి**

చరిత్రలోని స్మృతులను నేటి తరానికి తెలియజేసి ఆనాటి సంఘటనలు, విదివిధానాలను అందించాలని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పావులూరి సతీష్‌కుమార్ రచించిన మాచర్ల వరద 1964 పుస్తకాన్ని పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితలు, కథలు, రచనలు చేయాలంటే ప్రశాంత వాతావరణంలో పుస్తకం తీసుకొని మంచి ఆలోచనలతో పూర్తి చేయవచ్చున్నారు. చరిత్రకు సంబంధించిన రచనలు చేయాలంటే ఎన్నో వ్యయ ప్రయాసాలో కూడుకుందన్నారు. చరిత్రను పరిశీలించేందుకు అన్ని రకాల పరిశోదనలు చేయాల్సి ఉంటుందని, ఎవరి వద్ద నుంచి విమర్శలు తలెత్తకుండా సృజనాత్మకతను జోడించి రచనలు చేయడం కత్తిమీద సాము లాంటిదన్నారు. చరిత్రపై రచనలు చేసిన సతీష్‌ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘనంగా సన్మానించారు. బావితరాలకు గత చరిత్రకు సంబంధించిన పరిశోధనలు చేసి ఆనాడు ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ప్రజలకు కంటికి కట్టినట్టుగా పుస్తక రచన చేయడం అభినందనీయమన్నారు.

## వరద బాధితుల సహాయార్థం రూ.2లక్షల చెక్కు సిఎంకు అందజేత

**యడ్లపాడు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు మరియు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు వరద బాధితుల సహాయనిధికి రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడును కలసి రెండు లక్షల రూపాయల విరాళాన్ని మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామానికి చెందిన మార్నెళ్ల రామకృష్ణ, మార్నెళ్ల రమణ అందజేసారు.



## అనంతవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం

**కొల్లూరు, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గడపగడపకు వెళ్ళి వంద రోజుల ప్రభుత్వ పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సంక్షోభంలో కూడా సంక్షేమాన్ని అభివృద్ధిని వెతికేది చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంపై 11లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది జగన్మోహనరెడ్డి అన్నారు. విజయవాడ వరదల్లో రాత్రింబవళ్ళు



శ్రమించి ప్రజలకు అందుబాటులో ఉండి భరోసా కల్పించారన్నారు. వరదలు తగ్గిన 10రోజుల్లోనే ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో యువత ఉపాధి, ఉద్యోగం దిశగా ముందుకు తీసుకెళ్ళాం, పరిశ్రమల తీసుకొస్తామన్నారు. ప్రతి పేదవాడికి కోటీశ్వరుని చేయాలనే లక్ష్యంతో చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. 20సంవత్సరాల తర్వాత యువత భవిష్యత్తు ఎలా ఉండాలో కూడా ఆలోచించే ఘనత చంద్రబాబునాయుడు ది విజన్ 2047దిశగా ముందుకే తీసుకెళ్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సైబరాబాద్ నగరాన్ని సృష్టించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. జగన్మోహనరెడ్డి ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచే పని ఎంత దోచుకున్నాము ఎంత దాచుకున్నాము దిశగా ముందుకుతీసుకెళ్లారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో పంచాయితీలన్ని ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి పంచాయితీలకు స్వేచ్ఛ కల్పించి పంచాయితీలకు నిధులు విడుదల చేసిన ఘనత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌దే అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని, ఇంత మంచి పనిచేసే నాయకులు ఉన్నారు కాబట్టే ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్‌ప్రసాద్, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి రాజేష్, బాపట్ల పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొల్లూరు నాగ శ్రీధర్, వేమూరు నియోజకవర్గ స్పెషలాఫీసర్ వై.పిచ్చిరెడ్డి, కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు, ఏపిఎం గాలి రాము, వీఆర్వో బేగ్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరింత బలోపేత దిశగా స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణను దృష్టిలో పెట్టుకుని కృష్ణాజిల్లా పార్టీ జిల్లా ఇన్‌ఛార్జిగా డి.సురేష్ మాదిగను నియమిస్తున్నట్లు స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ తెలిపారు.కృష్ణాజిల్లాలో జరుగుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ పార్టీని కార్యకర్తలను బలపరుస్తు మాదిగల అభ్యున్నతకు పాల్పడతారని భావిస్తూ సురేషను నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.పార్టీకి మరియు సిద్ధాంతాలకు కట్టుబడి రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఏసుబాబు మాదిగ వెల్లడించారు.డి.సురేష్ మాదిగ కమిట్‌మెంట్ గల నాయకుడని విజయవాడలో వరదలు సంబవించినప్పుడు పార్టీ పరంగా సాధ్యమైనంత మేరకు సహాయ సహకారాలు అందించారని ఆయన పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ మరింత బలోపేత దిశగా మరిన్ని జిల్లాల్లో విస్తృత పరుచుటకు రాష్ట్ర కమిటి కీలక నిర్ణయం తీసుకుందన్నారు.మాదిగల సామాజిక సాంఘీక ఆర్థిక విద్యాభివృద్ధి పరంగా అన్ని అంశాల్లో వారికి అండగా నిలబడటమే స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ లక్ష్యమని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో జిల్లా క్రీడా జట్ల ఎంపికలు

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా ఈ క్రింది వివిధ క్రీడాంశాల్లో జిల్లా జట్ల ఎంపికలు జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి మెల్లంపూడి రవి తెలిపారు.26న సెపక్‌తక్రా అండర్ 14నుంచి 17బాలబాలికల విభాగాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిగామ సత్తెనపల్లి మండలంలో జరుగుతాయని తెలిపారు.27న అథ్లెటిక్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు లో బాలబాలికల అండర్ 14, 17 విభాగాల్లో జరుగునని పేర్కొన్నారు.28న బాక్సింగ్ అండర్ 14, 17 బాల బాలికల విభాగాల్లో ఎఎంజి హైస్కూల్ చిలకలూరిపేట నందు జరుగునని అన్నారు.బాస్కెట్‌బాల్ అండర్ 14,17బాలురకు మాత్రమే ఎఎంజి హైస్కూల్ చిలకలూరిపేట నందు జరుగుతాయన్నారు.28న వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్ అండర్ 17,19 విభాగాల్లో బాల బాలికలకు డిఎస్ఎ స్టేడియం తెనాలిలో జరుగుతాయని వెల్లడించారు.ఆయా క్రీడాంశాల్లో పాల్గొనే విద్యార్థులు మొత్తం వారి యొక్క స్టడీ సర్టిఫికేట్ ,ఆధార్‌కార్డు,డేట్ ఆఫ్ బర్త్ తీసుకొని రావాలన్నారు.

## చిప్స్ లో ఘనంగా ముగిసిన ఫార్మాసిస్ట్ డే వేడుకలు

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాల్లో ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంతోపాటు,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.నగర శివారులోని




తెలిపారు.ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ జంపని సుబ్బారావు కార్యక్రమాలు నిర్వహించారు.మొదటి రోజు చౌడవరం గ్రామపరిధిలోని లలితానగర్‌లోని మెడికల్ స్రీ ్కనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగిందని,ఈ క్యాంపులో భాగంగా సీనియర్ సిటిజన్స్‌కి మరియు లలితానగర్ ప్రజలకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు.సుమారు వందమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని చెప్పారు.వారికి మందుల వాడకం గురించి అనవసరంగా వాడితే కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించారు.రెండోరోజు నగరంలోని డాక్టర్ కె.ఎల్.పి పబ్లిక్ స్కూల్లో డాక్టర్ డి.సందీప్ ఓబులనాయుడుపాలెం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో గ్రామ ప్రజలకు ఫారా ్మసిస్టుల ప్రాముఖ్యత,మందుల వాడకం గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచారని విద్యాధర తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహస్తున్నందుకు అధ్యాపక, విద్యార్థులను కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కార్యదర్శి డాక్టర్ సి.ఎన్.శ్రీనివాసు, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ,అదనపు కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్,సంయుక్త కార్యదర్శి చుక్కపల్లి రమేష్,ఇతర సభ్యులు అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు.

## ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి

**కారంపూడి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** మండలంలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పేటసన్నెగండ్ల, మిరియాల, ఒప్పిచర్ల, గాదెవారిపల్లె గ్రామాల్లో గురువారం గ్రామపంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను, వీధులు శుభ్రం చేయించారు. మురుగు కాలువలు పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. ప్రతివీధి కూడా



శుభ్రంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, సర్పంచులు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు

**రెంటచింతల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన దుర్గిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గస్థాయి అథ్లెటిక్స్ అండర్ – 14, అండర్ – 17 సెలక్షన్స్ పోటీల్లో మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ – 14 విభాగలో ఆర్ హటియానాయక్ 400, 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించాడు. 400 మీటర్ల పరుగుపందెంలో ఎం స్వామి నాయక్ మూడో స్థానం సాధించా డు. అండర్ –



17 మూడు కి.మీ.ల పరుగుపందెంలో భానుప్రసాద్ రెండోస్థానం, 800 మీటర్లలో నానిబాబు మూడో స్థానం, డిస్కస్ త్రోలో చంటి రెండో స్థానం సాధించారి పీఈటీ షేక్ సుభాని తెలిపారు. అలాగే నియోజకవర్గస్థాయి యోగాసనాల్లో అండర్ – 17 విభాగంలో మొదటి స్థానంలో దత్తునాయక్, చరణ్, శరత్‌బాబు నిలిచారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ మోహన్ విద్యార్థులను అభినందించారు.

## అధికారి బదిలీ వీడ్కోలు సభ

**గురజాల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయింది. రాష్ట్రంలో వివిధ శాఖలలో బదిలీల ప్రక్రియ సాగింది. దీనిలో భాగంగా గురజాలలో ఓ అధికారి బదిలీ జరిగింది. కార్యాలయానికి నిత్యం ప్రజలతోపాటు ఆదాయం సమకూరుతుందని చెప్పవచ్చు. ఎలాంటి కష్టతరమైన పనులను సైతం చక్కబెడతారు. అదే స్థాయిలో రాజకీయ జోక్యం కనబర్చడం విశేషం. సామాన్య ప్రజల పనుల విషయంలో జాప్యం ఉంటుందని విమర్శలు వినబడుతుంటాయి. ఇక్కడ అనధికారికంగా కొందరు విధులు నిర్వహిస్తుంటారు. అధికారి బదిలీ వీడ్కోలు సభ గురువారం సాయంత్రం జరిపి భోజనం వసతి ఏర్పాటు చేశారు. నిత్యం అధిక ఆదాయం ఉన్నప్పటికీ బయట వ్యక్తులు పెద్దన్న పాత్ర పోషించి అందరూ సాయం అందించారని గుసగుసలు వినబడుతున్నాయి. కార్యాలయంలో అధికారంతోపాటు ఉద్యోగుల బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా మహిళా అధికారి రానున్నట్లు సమాచారం.

## దుర్గిలో స్వచ్ఛతా హి సేవా ర్యాలీ

**దుర్గి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాలలో భాగంగా గురువారం దుర్గిలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు, అధికారులతో కలసి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి స్టేట్‌బ్యాంక్ వరకు పరిసరాలు పరిశుభ్రత నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడుతూ అంటువ్యాదులు దరిచేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా




ఉంచుకోవాలన్నారు. చెత్తచెదారం ఆరుబయట పోయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. వీధులలో చెత్తవేస్తే అపరాధం రుసుం వసూలు చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం రామమోహన్‌రావు, సింగు నాగేశ్వరావు, సూరె కృష్ణ, జనసేన నాయకులు రుద్రాల రవి, బిజెపి నాయకులు వెలిదండి శ్రీణివాసరావు, ఉపాధ్యాయులు అనంతరామయ్య, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ బెంజిమెన్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా ముందుకు : డిసివో

**యడ్లపాడు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** డాక్టర బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరుగుతున్న సమస్యలపై ముగ్గురు ప్రిన్సిపల్స్ కారంపూడి, చుందూరు, తాడికొండ పాఠశాలల వారితో కమిటీ ఏర్పాటుచేసి పాఠశాలను సందర్శించటం జరిగిందని డిసివో కె పద్మజా



తెలిపారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ విద్యార్దుల సమస్యలపై వారిని అడిగి తెల్సుకోవటం జరిగిందని, సమస్యల పరిష్కారం దిశగా పరిశీలించి రెజుల్యూషన్ తయారు చేసి పదవ తరగతి విద్యార్దులను మెస్ లీడర్స్‌గా నియమించి వారి పర్యవేక్షణలో బుక్ ఏర్పాటుచేసి ప్రతిరోజు ఏమి కావాలని వారు నిర్ణయించుకొని వారి ఇష్టానుసారంగా తయారు చేయించుకొని వారి పర్యవేక్షణలో ప్రస్తుతం భోజనం, టిఫిన్, స్నాక్స్ వంటివి పంపిణీ చేయుట జరుగు తుంద న్నారు. దీనిపై ఎప్పటికప్పుడు మానటరింగ్ చేస్తున్నామని తెలిపారు. పిల్లలకి, ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందని, పిల్లలను ప్రేమగా చూసుకోవాలని, కొట్టటం వంటివి చేయరాదని చెప్పటం జరిగిందని, అక్కడ ఉన్న రిపోర్టు అంతా ఉన్నతాధికారులకు పంపుతున్నామని, అక్కడ రెచ్చకొట్టి పిల్లలను పంపటం జరిగిందని, అటువంటి వారిని గుర్తించటం జరిగిందని, సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు గైడ్‌లైన్స్ ఇవ్వటం జరిగిందని, పిల్లలతో సరిగా లేని వారిని వెంటనే రిమూచేయటం జరుగుతుందని, ఉన్నతాధికారుల అదేశాలతో తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. త్వరలో ఎవరిని ఉంచేది ఎవరిని పంపించేది తదుపరి ఉన్నతాధికారుల అదేశాను సారంగా జరుగుతుందని తెలిపారు.

## నార్త్ జోన్ - సౌత్ జోన్ జట్ల మధ్య క్రికెట్ పోటీ

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం సౌత్‌జోన్ – నార్త్ జోన్ జట్ల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. పోటీల వివరాలను గ్రౌండ్ ఇన్‌చార్జి సీతాపతిరావు తెలియజేశారు. నార్త్ జోన్ టాస్ గెలిచి బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 259 పరుగులు చేశారు. 62 ఓవర్లలో సాయిపూర్ణ 100 పరుగులు, సుజన్ 53 పరుగులు చేశారు. సౌత్‌జోన్ జట్టులో భార్గవ్ నాలుగు వికెట్లు, ప్రకాష్ మూడు వికెట్లు సాధించారు. సౌత్‌జోన్ తన మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 66 పరుగులు చేసింది. యోగానంద 31 పరుగులు, తేజారెడ్డి 27 పరుగులు చేశారు.

## పెనమర్రులో ఇది మంచి ప్రభుత్వం

**వేమూరు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెనుమర్రు గ్రామంలో మండల శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వంద రోజుల



పాలనలో చేసిన అభివృద్ధి, ప్రభుత్వ పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వంద రోజుల పాలనలో చేసిన అభివృద్ధి, ప్రభుత్వ పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ సుమతి, మాజీ సర్పంచ్ మన్నే పసి, ఈఓపిఆర్‌డి శేఖర్, ఏపిఎం శోభన్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్వో జితేంద్ర, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శిగా తాడికొండ వెంకటేశ్వరరావు

**వేమూరు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వేమూరు నియోజకవర్గానికి చెందిన తాడికొండ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నుంచి నియామక పత్రాలు అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నాయకునిగా గత కొంత కాలం నుంచి పని చేస్తున్న తాడికొండ వెంకటేశ్వరరావు గతంలో పిసిసి అధికార ప్రతినిధిగా, వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కమిటీల ఎంపికలో భాగంగా తాడికొండ వెంకటేశ్వరరావును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలో ప్రధాన



కార్యదర్శి పదవి అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకుని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను తాడికొండ వెంకటేశ్వరరావు కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది: తహశీల్దార్

**అమృతలూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** 2047 నాటికి స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని తహశీల్దార్ కె.నెహ్రూబాబు తెలిపారు. అమృతలూరు గ్రామ సర్పంచ్



దేవరకొండ రాము అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 2047నాటికి స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన, 100రోజుల పాలనలో "ఇది మంచి ప్రభుత్వం", స్వచ్ఛతా హీ సేవా 2024, మన ఇల్లు-మన గౌరవం అంశాలపై స్థానిక గ్రామ సచివాలయం1 వద్ద గ్రామ సభను గురువారం నిర్వహించారు. తొలుత సర్పంచ్ రాము, తహశీల్దార్ నెహ్రూబాబు, మాజీ జడ్‌పిటిసి శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్‌లు గ్రామంలో మొక్కలు నాటి ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తూ పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, ఆశా వర్కర్‌లు, యానిమేటర్‌లతో, గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ కలసి స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సభలో తహశీల్దార్ మాట్లాడుతూ లేఅవుట్ ఇళ్లస్థలాల్లో లబ్దిదారులందరూ ఇళ్లు నిర్మాంచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం "మన ఇల్లు-మన గౌరవం" అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగిం చుకోవాలని తెలిపారు. సర్పంచ్ రాము మాట్లాడుతూ గ్రామాన్ని ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ అమృతలూరును స్వచ్ఛతా గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషిచేస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.కుమార్, జెఏ తిరుమలరావు, బిల్‌కలెక్టర్ రిజ్వాన్‌బాబు, పాలకవర్గ సభ్యులు మనోహర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాచ్‌మెన్‌గా సైన్స్ ల్యాబ్ అసిస్టెంట్!

**కారంపూడి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** సైన్స్ విద్యార్థులకు ల్యాబ్‌లో ఉండి వారికి మంచి పరికరాలు చూపించి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ల్యాబ్ అసిస్టెంట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించడం గురువారం పలువురికి ఆశ్చర్యాన్ని కలిగించింది. కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ల్యాబ్ అసిస్టెంట్ షేక్ జానీబాషా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించిన ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను ల్యాబ్‌లోకి తీసుకెళ్లి పరికరాలు చూపించడం ద్రావకాలతో అవగాహన కల్పించడం ల్యాబ్ అసిస్టెంట్ విధులు. అలాంటి విధులు చేయించకుండా సైన్స్ ల్యాబ్‌ను కూడా కనుమరుగు చేసినట్లు తెలుస్తోంది. గత విద్యాసంవత్సరంలో పాఠశాలలో సైన్స్‌లో పూర్తిస్థాయి బోధనలు లేకపోవడంతో తక్కువశాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలుస్తుంది. పాఠశాలకు సంబంధించి రిజిస్టర్లు చేరవేయడం, మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద విధులు, విద్యార్థుల ఆన్‌లైన్ హాజరు పరిశీలించడం వాచ్‌మెన్ విధులతోనే జానీబాషా సమయం పూర్తి చేస్తున్నారు. ల్యాబ్ అసిస్టెంట్ పనితీరుపై ఉపాధ్యాయులు కూడా చిన్నచూపు చూస్తున్నారనేది స్పష్టమవుతుంది. తనతోటి ఉపాధ్యాయుడు అనే చిన్నపాటి గౌరవం కూడా లేకుండా ల్యాబ్ అసిస్టెంట్ తీరు ఎన్నడు మారుతుందని పలువురు అంటున్నారు. ల్యాబ్ అసిస్టెంట్‌కు ల్యాబ్‌కు సంబంధించి మాత్రమే పనులు చేయాలని, వాచ్‌మెన్ విధులు ఎలా చేయిస్తున్నారని, మండల విద్యాశాఖాధికారి రవికుమార్ అన్నారు. పాఠశాల హెచ్‌ఎం అనంతశివ, ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసేలా చేయడం సరికాదని, ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడిని ఉపేక్షించేది లేదని ఎంఈఓ తెలిపారు.

# పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కల : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,సెప్టెంబర్26,ప్రభాతవార్త:** స్వర్ణాంధ్రప్రదేశ్‌ను పేదరికంలేని రాష్ట్రంగా తీర్చి దిద్దటమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కల అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్‌రెడ్డి అరాచకాల నుంచి బైటపడ్డామనే సంతోషంలో ఉన్న సామాన్యులకు కష్టం ఎరుగని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికను సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్‌పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇకపై రాష్ట్రంలో ఎవరూ ఎక్కడా, ఇబ్బందులు పడాల్సిన అవసరంలేదని, భయపడాల్సిన అవసరంలేదని తెలిపారు. ప్రతి పనికి రాజకీయ నాయకుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరంలేదని, చట్టప్రకారం చేయదగిన పనులన్నీ అధికారులు చేసే పరిస్థితి కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా 100 రోజులలోనే ఎన్నో అద్భుతాలు చేశారని సూపర్‌సిక్స్ హామీలను అమలుచేస్తున్నామని




తెలిపారు. జగన్‌రెడ్డి వెయ్యిరూపాయలు ఫించన్ పెంచటానికి ఐదేళ్ల పట్టిందని, మిగితా 3వేలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పెంచారని అన్నారు. జగన్ ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య వ్యత్యాసం ఇదేనని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని అన్నారు. విజన్ భారత్ 2047కు ప్రణాళిక సిద్ధం చేస్తున్న వేదవ్యాసంలో స్వర్ణాంధ్ర దార్శనిక పత్రం విడుదలకు సియం చంద్రబాబు చొరవ చూపుతున్నారని తెలిపారు. జిల్లా నదీవిజన్ కేంద్రాలలోనే2,3 అన్నక్యాంటీన్లు ఉన్న నియోజకవర్గం చిలకలూరిపేట అని వివరించారు. అవినీతి మాజీ మంత్రులు పోయారని, సామాజిక మాధ్యమాలలో మాత్రం తనతో రాజీ చేసుకున్నట్లు కొంతమంది దుర్మార్గులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అవినీతి చేసినవారితో ఎవరైనా రాజీపడతారా అని ఆయన ప్రశ్నించారు. చిలకలూరిపేటను విడదల కుటుంబం సర్వనాశనం చేసిందని, సర్వం అవినీతిమయం చేశారని ఎద్దేవా చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యేగానే మాజీమంత్రి మిగిలిపోయారని, రెండవసారి పోటీకి కూడా చిలకలూరిపేటనుంచి ఆ పార్టీ అడినేత సీటు ఇవ్వలేదని అన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రం, చిలకలూరిపేట నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, జగన్ పుణ్యమా అనివిదేళ్లు వెనుకబడిపోయామని ప్రత్తిపాటి వివరించారు. ఈ ప్రభుత్వంలో దోపిడి జరగటానికి వీలులేదని అన్నారు. 2047నాటికి దేశంలో ఏపి నెంబర్1 స్థానంలో ఉండాలని కోరుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని గర్వంగా చెబుతున్నానని ప్రత్తిపాటి తెలిపారు. పిల్లలకు మంచి ఉన్నతమైన భవిష్యత్ ఇవ్వాలనే ముందుచూపు ఉన్న నాయకుడు ఈ దేశానికి, రాష్ట్రానికి అవసరమని ప్రజలంతా ఆలోచించాలని చంద్రబాబు కోరుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

# వంద రోజుల పాలన ప్రజలకు పండుగలా ఉంది

## -ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** వంద రోజుల పాలన ప్రజలకు పండుగలా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని 25,26,27,28,29,30,31 వార్డులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, టిడిపి నాయకులు గూడూరు శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వంద రోజుల ప్రగతిపై ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించాలన్నారు. మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. అధికారులు, నాయకులు ఇళ్ళకు వెళ్తే ప్రజలు వారికి సంతోషంగా స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధి విషయంలో స్పష్టమైన ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు ఎమ్మెల్యేగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.

# కష్టపడి పనిచేసేవారికి తేదేపాలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది

## -పిల్లి మాణిక్యారావు, దామచర్ల సత్యలను సత్కరించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,సెప్టెంబర్26,ప్రభాతవార్త:** కష్టపడి పనిచేసేవారికి పార్టీలో ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీచేసిన నామినేటెడ్ పదవులే అందుకు నిదర్శనమని అన్నారు. పార్టీకోసం కష్టపడినవారిని, పార్టీకోసం త్యాగాలు చేసినవారిని గుర్తుపెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు అవకాశాలు కల్పించారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (లిడ్) ఛైర్మన్‌గా నియమితులైన పిల్లి మాణిక్యారావు, ఎపి మారిటైం బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్యనారాయణ(సత్య)లు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో



మర్యాదపూర్వకంగా కలిశారు. తొలివిడతలో నామినేటెడ్ పదవులు పొందిన వారిద్దరిని ప్రత్తిపాటి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. అనంతరం వారిద్దరూ ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి పుష్పాం జలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులు రానివారు నిరాశపడాల్సిన పనిలేదని, త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విషయాన్ని వారు గుర్తుచేశారు. పార్టీకోసం పనిచేసుకుంటే వెళితే గుర్తింపు, పదవులు వాటంతటవే వస్తాయని, అందుకు కావలసిన వ్యవస్థను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దారని అన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి అవకాశాలు లభించేలా చేయడంలో సీనియర్లుగా తమపై కూడా గురుతర భాద్యత ఉందన్నారు.

# కార్లు, నీటిమోటార్లు దొంగిలించే దొంగలముఠా అరెస్టు

## -రూ20లక్షలు విలువచేసే 2కార్లు, మోటార్లు, కాపర్‌వైర్లు స్వాదీనం

**చిలకలూరిపేట,సెప్టెంబర్26,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్ పరిధిలో రూ14లక్షలు విలువచేసే హోండాసిటీ, మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్లు దొంగిలించిన కేసులో ముగ్గురు ముద్దాయిలను పల్నాడు ఎస్‌పి కె శ్రీనివాసరావు ఎత్తిపోతల పథకాలకు ఉపయోగించే 180 హెచ్‌పి మోటార్లు, గేట్‌వాల్స్, స్టార్టర్లు, చిన్నమోటార్లు, కాపర్‌వైర్లు దొంగిలించిన 7గురు బృందాన్ని రూరల్ పోలీసులు అరెస్ట్‌చేసి వారి వద్దనుంచి వారు దొంగిలించిన మోటార్లను, అమ్మిన మొత్తం





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు, రూరల్ సిఐ సుబ్బనాయుడు, ఎస్‌ఐ అనిల్‌కుమార్, రూరల్ పోలీసులు పట్టుకున్న రూ14లక్షలు విలువచేసే హోండాసిటి, మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్లు

ఆదేశానుసారం నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు పర్యవేక్షణలో రూరల్ సిఐ బి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ జి అనిల్‌కుమార్, ఎఎస్ఐ రోశిబాబు బృందం పట్టుకొని వారి వద్దనుంచి రెండు కార్లను స్వాధినం చేసుకున్నట్లు నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు గురువారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. వీటిని దొంగిలించిన పట్టణంలోని పురుషోత్తమపట్నంకు చెందిన ఊసా మణికంఠ(19), పట్టణంలోని పోలిరెడ్డి పాలెంకు చెందిన అన్నపురెడ్డి బ్రహ్మకార్తికేయ(21), కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన పిల్లి కిరణ్‌కుమార్(30లను అరెస్ట్‌చేసి వారి వద్దనుంచి ఈ రెండు కార్లు స్వాధినం చేసుకున్నట్లు వారు వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాల పొలాలలో సొమ్ము రూ5,85,000ను స్వాదీనం చేసుకున్నట్లు డిఎస్‌పి వివరించారు. వీరిలో మోటార్లు, కాపర్‌వైర్లు దొంగిలించిన ముద్దాయిలు నరసరావుపేట మండలం కోటప్ప కొండకు చెందిన నల్లబోతుల సామియేలు, కోటప్పకొండ యానాదికాలనీకి చెందిన పి శివలక్ష్మయ్య, అదే కాలనీకి చెందిన పాకనాటి గోపి, యడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామానికి చెందిన బండారు గోపి, యడ్లపాడు గ్రామానికి చెందిన రాచమంటి శ్రీనివాసరావు, మైదవోలు గ్రామానికి చెందిన నాగబోయిన శ్రీనివాసరావు, విజయవాడ ఇబ్రహిం పట్నానికి చెందిన గంజి ప్రేమ్‌కుమార్‌లను అరెస్ట్‌చేసి వారి వద్దనుంచి రూ5,85,000 స్వాదీనం చేసుకున్నట్లు డిఎస్‌పి వివరించారు. ఈ రెండు కేసులలో 10మంది ముద్దాయిలను కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

# భవిత పాఠశాలలో జన్మదినోత్సవ వేడుకలు

కారంపూడి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త: కారంపూడిలోని భవిత పాఠశాలలో ముత్తూట్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.శివశంకర్ కుమారుడు పూర్ణేష్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. కార్యక్రమానికి ఎంఈఓలు రవికుమార్, కాంతారావు పాల్గొన్నారు. పూర్ణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిత పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మల్లికార్జునరావు, ఎస్.మాధవి, సీఆర్పీలు పాల్గొన్నారు.



# అర్బన్ ఎస్సైగా శ్రీహరి


**పొన్నూరు, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** పొన్నూరు అర్బన్ ఎస్సైగా వాగాల శ్రీహరి గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలో ఇక్కడ పనిచేసిన ఇరువురు ఎస్సైలు బదిలీపై వెళ్ళారు. దీంతో ఇక్కడ ఖాళీ ఉండడంతో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు రేంజ్ విఆర్‌లో వున్న వాగాల శ్రీహరిని ఇక్కడకు బదిలీ చేశారు. శ్రీహరి గతంలో కర్లపాలెం, తుళ్ళూరు. తెనాలి, అమరావతి తదితర స్టేషన్లలో పనిచేశారు. అక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పోలీసుగా గుర్తింపు తెచ్చుకున్నారు. సమస్యల పరిష్కారానికి స్టేషన్‌కు వచ్చేవారిపట్ల సామరస్యంగా ఉంటారనే పేరు సంపాదించుకున్నట్లు



తెలిసింది. ఇక్కడ బాధ్యతలు చేపట్టిన శ్రీహరి పొన్నూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటి వారైనా వదిలే ప్రశక్తే లేదన్నారు. పట్టణ పరిధిలో దొంగతనాలు, పేకాట,గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే నరేంద్రవర్మ

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి తెలిపారు. చందోలు నుండి పొన్నూరు వెళ్లె రోడ్డు గత ప్రభుత్వంలో నిధులు ఇవ్వకుండ ఆపేశారు. త్వరలో ఆ రోడ్డును నిర్మిస్తామని తెలియజేశారు. వర్షాలకు తగ్గట్టుగా పంటల సాగుకి కూటమి



ప్రభుత్వం పని చేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశనరేంద్రవర్మ అన్నారు. గురువారం పిట్లవానిపాలెం మండలం చందోలు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40సంవత్సరాలు సుధీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారన్నారు. బాపట్ల నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇచ్చిన హామిలన్ని నెరవేర్చాలనే సంకల్పం ఉంది కాబట్టి అధికారంలో రాకముందు మూడు వేలు అధికారంలోకి రాగానే 4వేలు ఇస్తానన్న పెన్షన్ మొత్తం కలిపి అధికారంలోకి రాగానే 7వేలు అందించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. పరిశ్రమలు తీసుకువస్తామని, నూటికి నూరు శాతం 20లక్షల మంది నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు ఇస్తామన్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. గత 5ఏళ్లలో వీధి దీపాలు, రోడ్లు గురించి పట్టించుకోలేదని ప్రజలు వాపోయారు. కూటిమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100రోజుల్లోనే మౌలిక సదుపాయాలలో భాగమైన సిసి రోడ్లు మంజూరు పట్ల మండల ప్రజలు కూటమి ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు ప్రభుత్వంలో శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు సూచనలు ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు లక్ష్యం అని అన్నారు. ఈ ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారడం ఖాయం అని అన్నారు. అభివృద్ధికి అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికి తిరిగినప్పుడు నేను ఇచ్చిన హామిలన్ని నెరవేరుస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కేవలం వంద రోజుల్లోనే ఇంత ఆర్థిక సంక్షోభం లోనూ సంక్షేమం అందిస్తున్నామని ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటామని తెలిపారు. అనంతరం ప్రతి గడపగడపకు తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌లను అంటించి కరపత్రాలను పంపిణీ చేసి 100రోజుల ప్రభుత్వం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.డి.ఒ రవీందర్, తాహాశీల్దార్ మెహర్ కుమార్, డిఎస్‌డిఓ సువార్తమ్మ, ఎంపిడివో శేషమాంబ, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యరాజు, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అఫ్జల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్ మరియు నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# దమ్మనవారిపాలెం రామాలయంలో జనసేనా ప్రాయచ్చిత్త దీక్ష

**కర్లపాలెం, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం రామాలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డు అపవిత్రమైన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయచ్చిత్త దీక్షకు మద్దతుగా గురువారం దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో దమ్మనవారి



పాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మాడసాని బాలాజీ ఆధ్వర్యంలో నేడు దమ్మనవారిపాలెంలోని రామమందిరం నందు ప్రత్యేక పూజలు చేసి ప్రాయచ్చిత్త దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు, బాపట్ల నాయకులు కామిశెట్టి సాయి మరియు గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాదానికి దారితీసిన ఇరు దుకాణాలు తొలగింపు

**కర్లపాలెం, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గురువారం రెండు దుకాణాల తొలగింపు వివాదానికి దారితీసింది. తుమ్మలపల్లి చేస్తున్నారు .అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలల్లో జరిగిన కొన్ని సంఘటనలు బట్టి తమపై క్షక్ష పెంచుకొని అధికార పార్టీ వారే దుకాణాలను తొలగించారని చిరు వ్యాపారస్తులు



నర్రా సాంబశివరావు ఆరోపిస్తున్నారు. పంచాయితీ కార్యదర్శి డి వెంకటేశ్వరరావును వివరణ కోరగా నిబంధనల ప్రకారం ఇప్పటికే మూడు నోటీసులను వారికి అందజేశామని అయినా స్పందించకపోవడంతో గురువారం దుకాణాలను తొలగించామన్నారు. ఈ దుకాణాల తొలగింపులో రెవిన్యూ ఇరిగేషన్ పంచాయితీ గ్రామంలోని పంట కాలవ పక్కన ఉన్న రెండు దుకాణాలను గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు పోలీసుల శాఖల వారు పాల్గొన్నారు. పొట్ట కొట్టడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూనియర్ న్యాయవాదు నెలకు రూ.10వేలు గౌరవవేతనం ఇవ్వాలనే నిర్ణయం అభినందనీయం

**బాపట్ల, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని జూనియర్ న్యాయవాదు వృత్తిలో నిలదొక్కునేందుకు వారికి నెలకు రూ.10వేలు గౌరవవేతనం ఇవ్వాలనే ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని సీనియర్ న్యాయవాది బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగుళూరు, గోవాలలో ఉన్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ న్యాయ కళాశాల, యూనివర్శిటీ స్థాయిలో అమరావతిలో కూడ 100 ఎకరాలలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుకి నిర్ణయం కూడా రాష్ట్రంలో నాణ్యమైన న్యాయ విద్య అందుబాటులోనికి రావడమే కాకుండా అమరావతి అభివృద్ధికి రాష్ట్ర ప్రతిష్ట పెరగడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ మంచి నిర్ణయాలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఎన్డీఏ ప్రభుత్వానికి మంచి పరిపాలనలో భాగస్వాములైన ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే సిఎం చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం : కొమ్మాలపాటి

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే సిఎం చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల నుండి ప్రభుత్వానికి మంచి స్పందన, మద్దతు లభించిందన్నారు. పింఛన్ల పెంపుతో ప్రజలలో హర్షం వ్యక్తమవుతుందన్నారు. మహిళలకు సంక్షేమ పథకాల అమలులోనూ రానున్న రోజుల్లో చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల



చేయడం జరిగిందన్నారు. దీపావళి నుంచి ఖచ్చితంగా మూడు గ్యాస్ సిలెండర్లు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్రం మొత్తం గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా వెనుకబడిందన్నారు. అన్ని వ్యవస్థలు అస్తవ్యస్థంగా మారాయన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆ వ్యవస్థలను తిరిగి గాడిలో పెడుతున్నారని, ప్రజలకు అండగా అహర్నిశలు శ్రమిస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

# గుండె చికిత్సలో డాక్టర్ కారసాని సేవలు విలువైనవి

## -ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మహాత్మాగాంధీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి



ఆధ్వర్యంలో అందిస్తున్న గుండె వ్యాధి చికిత్సలో వైద్యసేవలు, ఆపరేషన్‌లు ఎంతో అమూల్యమైనవని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 5కె వాక్ గోడ పత్రికలను ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి 5కె వాక్‌ను నిర్వహిస్తూ రావడం అభినందనీయమన్నారు. సెప్టెంబర్ 29న జరిగే 5కె వాక్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. కేవలం హాస్పటల్‌కు వచ్చినవారికి మాత్రమే వైద్యసేవలు అందిస్తూ డాక్టర్ కారసాని నిలిచిపోలేదన్నారు. సామాజిక బాధ్యతతో గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 5కె వాక్ విజయవంతానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తన సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు వేల మందికి పైగా తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. అందరికీ ఉపయోగకరమైనటువంటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంప్రసాద్, ప్రముఖులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిఐగా సి.హెచ్.లోక్‌నాథం

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** నరసరావుపేట ట్రాఫిక్ సి.ఐ.గా సి.హెచ్.లోక్‌నాథం గురువారం విధుల్లో చేరారు. నరసరావుపేటలో ఆయన 2014 నుండి 2018 వరకు ఎస్.ఐ.గా విధులు నిర్వహించారు. పదోన్నతిపై ఆయన తిరిగి నరసరావుపేటకు వచ్చారు. గతంలో శాంతిభద్రతల నిర్వహణలో ఆయన పట్టణ ప్రముఖులకు సుపరిచితులు. 2009లో ఆయన ఎస్.ఐ.గా చేరారు. మాచవరం, అడవులదీవి స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. ఒంగోలులోనూ ఆయన ఉద్యోగ బాధ్యతలను నిర్వహించడం జరిగింది. గుంటూరు నగరంపాలెం సి.ఐ.గా పని చేశారు. నరసరావుపేట ట్రాఫిక్ పూర్తి అవగాహనతో ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. వ్యాపారులు, ప్రజల సహకారంతో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామని సి.ఐ. సి.హెచ్.లోక్‌నాథం తెలియజేశారు.



# నరసరావుపేటలో స్వచ్ఛత హి సేవ ర్యాలీ

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** నరసరావుపేటలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పట్టణంలోని వీధుల్లో ఇష్టానుసారంగా



వ్యర్థాలను పడవేయవద్దన్నారు. అదే విధంగా మురుగు కాలువలలో కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన జరిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరు వేరు చెత్త డబ్బాలలో వేసి చెత్త సేకరించే కార్మికులకు అందించాలన్నారు. యువత ప్రభుత్వం తీసుకునే స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హి ప్రతిజ్ఞ చేశారు.

# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో హెచ్ఐవి పై అవగాహన

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చేగు కార్తీక్ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజం కొరకు హెచ్ఐవి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ పై పోరాటంలో యువత పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. ప్రాజెక్ట్ పిఎం హృదయ్‌రాజు, ఓఆర్‌డబ్ల్యూ మేరీ, శివరాజు, అంజలి, మీరా, జ్యోతి తదితరులు పాల్గొని టోల్‌ఫ్రీ నెంబర్ 1097కు కాల్ చేయాలని కోరారు.

# ఆంధ్రకు జి ఆదిశేషగిరిరావు, మోహన్ ముళ్లపూడి, పెద్దిరాజు రూ.25లక్షల విరాళం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల భారీ వర్షాల వల్ల వరదలు రావడం జరిగింది. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు పొంగడంతో భారీ నష్టం వాటిల్లింది. అయితే వరద బాధితుల సహాయార్థం ఇప్పటికే ఎందరో సినీ, ఇతర రంగా ప్రముఖులు అండగా నిలిచారు. ఇప్పుడు ఎఫ్ఎన్‌సిసి తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని కలిసి రూ.25 లక్షల విరాళాన్ని అందచేసిన ప్రెసిడెండ్ జి ఆదిశేషగిరిరావు, సెక్రటరీ మోహన్ ముళ్లపూడి, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు. ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు




సంభవించినా ప్రతిసారి ఎఫ్ఎన్‌సిసి క్లబ్ సహాయ కార్యక్రమాలలో ముందు ఉంటుందని తెలియచేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మోహన్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణలో కాని ఎలాంటి విపత్తు వచ్చినా ఎఫ్ఎన్‌సిసి తరపున సహాయం గతంలో చేశాం ఇప్పుడు, ఎప్పుడు చేయడానికి ముందుంటాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి రూ.25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కలిసి రూ.25 లక్షలు విరాళం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫిలిం నగర్ క్లబ్‌కి చాలా అండగా నిలబడుతున్నాయి. అందుకుగానూ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాము. ఎఫ్.ఎన్.సిసి ఎప్పుడు ఇలాంటి సహాయ కార్యక్రమాల్లో ముందుంటుంది అని తెలియచేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ సభ్యులను రెండు రాష్ట్రాల సిఎంలు అభినందించారు.

# 'వేట్టయన్-ద హంటర్' ప్రివ్యూ విడియో..

సూపర్‌స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టయన్-ది హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో వేట్టయన్-ద హంటర్ చిత్రానికి సంబంధించిన ప్రివ్యూ పేరుతో చిత్ర యూనిట్ విడియోను విడుదల చేసింది. ఇంతకీ ఈ ప్రివ్యూ విడియోలో ఏముందనే వివరాల్లోకి వెళితే.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని టాప్ మోస్ట్ సీనియర్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌ల ఫొటోలు చూపిస్తూ, ఈ ఆఫీసర్స్ ఎవరో మీకు తెలుసా! అని సత్యదేవ్ అడుగుతారు. వీళ్ల పేరు మోసిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ అని ట్రైనింగ్‌లోని ఓ ఆఫీసర్ సమాధానం చెబుతారు. ఈ దేశంలో లక్షలాది మంది పోలీసులున్నారు. కానీ వీళ్లని మాత్రం చూడగానే గుర్తుపడుతున్నారంటే? అదెలా సాధ్యం అని మళ్లీ ప్రశ్నవేయగా, ట్రైనింగ్ తీసుకుంటోన్న మరో లేడీ ఆఫీసర్ మోస్ట్ డేంజరస్ క్రిమినల్స్‌ని భయపడకుండా ఎన్‌కౌంటర్స్ చేయడం వల్ల వీళ్లు హీరోస్ అయ్యారు అని సమాధానం చెబుతుంది. మధ్య మధ్యలో మన కథానాయకుడు వేట్టయన్ తన డ్యూటీలో ఎంత పవర్‌ఫుల్‌గా వ్యవహరించారు. ఎనకౌంటర్స్ ఎలా చేశారనే సన్నివేశాలను చూపిస్తూ వచ్చారు. మనకు ఎస్.పి. అనే పేరు మీద ఒక యముడొచ్చి దిగినాడు అని నేరస్థులు రజనీకాంత్ అంటే భయపడుతుంటారు. విలన్స్ వేట్టయన్ పేరు చెబితేనే హడలిపోతుంటారు. డీల్ చేయడానికి భయపడుతుంటారు. రౌడీయిజం పేరు చెప్పి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్న వారిని వేట్టయన్ వేటాడుతుంటాడని ప్రివ్యూ సన్నివేశాల్లో చూపిస్తూ వచ్చాయి. ఇక ఫహాద్ ఫాజిల్, దుసారా విజయన్, ప్రతినాయకుడిగా నటించిన రానా దగ్గుబాటి, అభిరామి, మంజు వారియర్ పాత్రలను పరిచయం చేశారు. అసలు వీళ్ల పాత్రలకు, వేట్టయన్‌కు ఉన్న సంబంధం ఏమిటి? ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్న వేట్టయన్ జీవితంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారనే విషయాలు తెలుసుకోవాలంటే వేట్టయన్ - ద హంటర్ సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్‌కలయికలో రాబోతున్న సినిమాఇది. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు ఫుల్ స్టాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్



రవిచందర్ నాలుగోసారి సంగీతం అందించిన సినిమా కావడంతో వేట్టయన్-ద హంటర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న వేట్టయన్-ద హంటర్ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# 'పొట్టేల్' పోస్టర్ రిలీజ్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న పొట్టేల్ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ మానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. అజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ, మేకర్స్ అతనిని ఫెరోషియస్ అవతార్‌లో చూపిస్తూ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. షర్ట్, లుంగీ ధరించి జీపుపై కూర్చొని పవర్ ఫుల్‌గా కనిపించారు అజయ్. అతని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్, ఇంటెన్స్ లుక్స్ క్యారెక్టర్ ఎగ్రెసన్‌ని ప్రజెంట్ చేస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్ పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ సినిమా దసరా కానుకగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఆకట్టుకునే పోస్టర్‌లు, సూపర్ హిట్ పాటలు, టీజర్‌తో స్ట్రాంగ్ బజ్‌ని సృష్టించింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్.




# 'గ్యాంగ్ స్టర్' రిలీజ్ తేదీ పోస్టర్

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్ స్టర్ సినిమా అక్టోబర్ 25న గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీ పోస్టర్‌ని సాయి మాధవ్ బుర్ర విడుదల చేశారు. సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ, సినిమాలో టీజర్, ట్రైలర్ ఇంకా పోస్టర్స్ అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమాకి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని విజయం వరించాలని కోరుకుంటున్నాను అన్నారు.

నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ, రెండు గ్యాంగ్స్ మధ్య వార్‌ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్‌చేశాడు. ప్రతి సీన్ రిచ్‌గా ఉంటుంది. ఈచిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్ స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది అన్నారు. డిస్ట్రిబ్యూటర్




అచ్చిబాబు మాట్లాడుతూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఇక రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌తో సినిమాపై బజ్ మరింతగా పెరిగింది. అక్టోబర్ 25న విడుదలయ్యే సినిమాని మీరంతా ఆశీర్వదించాలని కోరుకుంటున్నా. హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ, సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ డిఎఫ్‌టి కోర్స్ చేశాను. దిల్ రాజు ట్రైలర్ చూసి బాగుందన్నారు. మా సినిమా తేదీ ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన మా సాయి మాధవ్ బుర్రాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బోగేంద్ర గుప్తా, సాయిమాధవ్ బుర్రా డిస్ట్రిబ్యూటర్ అచ్చిబాబు ఎం అతిథులుగా పాల్గొన్నారు. నటీనటులు: చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్, అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు.

# 'శర్వా 37' కేరళ షూటింగ్ షెడ్యూల్ పూర్తి

చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా టీం 10 రోజుల పాటు జరిగిన కేరళ షూటింగ్ షెడ్యూల్ పూర్తి



చేసింది. ఈషెడ్యూల్‌లో సాంగ్, ఫైట్ సీక్వెన్స్‌తోపాటు కీలక సన్నివేశాలని చిత్రీకరించారు. శర్వా, సాక్షి వైద్య డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో బృందామాస్టర్ కొరియోగ్రఫీలోసాంగ్‌ని షూట్‌చేశారు. దీంతోపాటు పృథ్వీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఎక్సయిటింగ్ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు.అలాగే ప్రధాన నటీనటులపై కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేశారు. శర్వా37 టైటిల్ అండ్ ఫస్ట్‌లుక్ త్వరలో విడుదలచేయనున్నారు మేకర్స్. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడిగాసాక్షివైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.

# 'మిస్టర్ సెలెబ్రిటీ', రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్

ప్రస్తుతం కొత్త కాన్సెప్టులనే ఆడియెన్స్ ఎక్కువ ఆదరిస్తున్నారు. నవతరం తీస్తున్న చిత్రాలకు తెలుగు ఆడియెన్స్ ఫిదా అవుతున్నారు. ఈ క్రమంలోనే సుదర్శన్ పరుచూరి మిస్టర్ సెలెబ్రిటీ అనే చిత్రంతో హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఇది వరకు మిస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టు కున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను పరుచూరి గోపాల కృష్ణ రిలీజ్ చేశారు. అక్టోబరు 4న ఈ చిత్రం రానుందని ప్రకటించారు. అనంతరం పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, మా మనవడు పరుచూరి సుదర్శన్ నటించిన మిస్టర్ సెలెబ్రిటీ అక్టోబర్ 4న రాబోతోంది. మమ్మల్ని ఆదరించినట్లుగానే మా మనవడ్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నాను. కొత్త దర్శకుడైనా కూడా సినిమాను బాగా తీశారు. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అక్టోబర్ 4న తప్పకుండా మిస్టర్ సెలెబ్రిటీ సినిమాను చూడండి అని కోరారు. పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మమ్మల్ని ప్రేక్షకులు ఈ నలభై యేళ్లుగా ఆదరిస్తూనే ఉన్నారు.




ఇప్పుడు మా మనవడు పరుచూరి సుదర్శన్ అక్టోబర్ 4న మిస్టర్ సెలెబ్రిటీ ద్వారా ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రాన్ని నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా గొప్పగా నిర్మించారు. దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారు. మా మనవడ్ని ఆదరించి ఈ సినిమాను విజయవంతం చేయండి అని కోరారు. తారాగణం: వరలక్ష్మి శరత్ కుమార్, సుదర్శన్ పరుచూరి, శ్రీ దీక్ష, నాజర్, రఘు బాబు తదితరులు.

# తెలుగు డబ్బింగ్ 'కిల్'

ఈ యేడాది బాలీవుడ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలిచిన కిల్ ఏ స్థాయిలో ప్రేక్షకులను మెప్పించిందో చూశాం. ట్రైన్‌లో ఒక రాత్రి జరిగే దొంగతనాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన ఈ వయొలెంట్ డ్రామా తెలుగు, తమిళ భాషల్లో రీమేక్ రాబోతోందనే వార్త గట్టిగా తిరుగుతోంది. లారెన్స్ హీరోగా రాక్షసుడు ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేశారని వినిపించింది. కాంబోకి సంబంధించిన ప్రకటన వచ్చింది కానీ అది కచ్చితంగా కిల్ రీమేకని చెప్పలేదు. అయితే హక్కులు కొన్న మాట మాత్రం వాస్తవమే. ఈ విషయాన్నలా ఉంచితే ఇటీవలే కిల్ హాట్ స్టార్‌లో వచ్చింది. ఒరిజినల్ వెర్షన్ అలాగే ఉంటే ఇబ్బందిలేదు. కానీ తాజాగా తెలుగులో డబ్బింగ్ చేసి దాని ఆడియోని జత చేయడంతో హిందీ రాని జనాలకు శుభ్రంగా చక్కని క్వాలిటీతో కిల్ చూసే అవకాశం దొరికింది. ఒకపక్క రీమేక్ ఏర్పాట్లు జరుగుతుంటే ఇలా అనువాదం చేయడం ఏంటని మూవీ లవర్స్ ఆశ్చర్యపోతున్నారు. గతంలో చిరంజీవి గాడ్ ఫాదర్ ప్రకటించి నప్పుడు దాని అసలు మలయాళం లూసిఫర్ తెలుగు డబ్‌తో పాటు అందుబాటులో ఉంది. షూటింగ్ జరుగుతున్న టైంలోనూ టీమ్ పట్టించుకోలేదు. దీంతో ఫ్యాన్స్‌తో సహా ఎందరో మోహన్‌లాల్ వెర్షన్ చూసేశారు. ఇప్పుడదే తరహాలో కిల్ కూడా రావడం కంటెంట్ మీద ఎగ్జైట్‌మెంట్ తగ్గించేస్తుంది. ముందే చేసుకున్న ఒప్పందంప్రకారమే అలా చేసి ఉంటారు ఇలాంటి విషయాల్లో నిర్మాతలు



జాగ్రత్తగా ఉండడం అవసరం. అందుకే మలయాళంప్రొడ్యూసర్లు తమ సినిమాను వేరే భాషల వాళ్లు కొంటారని నమ్మకం ఉంటేనే రైట్స్‌ని అట్టిపెట్టుకుంటున్నారు. లేదంటేఅన్ని భాషల డబ్బింగ్ హక్కులు ఓటిటికి అమ్మేస్తున్నారు. ఫహద్ ఫాసిల్ ఆవేశం తెలుగులో అందుబాటులో లేకపోవడానికి కారణం ఇదే.

# ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మూవీ 'సత్యం సుందరం'

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంది రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబరు 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ సి ప్రేమ్ కుమార్ సినిమా విశేషాలను పంచుకున్నారు.

**96 తర్వాత మీ నుంచి వస్తున్న సత్యం సుందరం కథపరంగా ఎలాంటి వైవిధ్యం ఉంటుంది?**

96 లవ్ స్టోరీ. సత్యం సుందరం ఫ్యామిలీ డ్రామా. కార్తీ, అరవింద్ స్వామి క్యారెక్టర్స్ మధ్య ఒక నైట్‌లో జరిగే కథ. వాళ్ల మధ్య అనుబంధం ఏమిటీ? ఆ ఒక్క నైట్‌లో వారి మధ్య ఎలాంటి మానసిన సంఘర్షణ జరిగిందనేది హోల్ స్టోరి.

**ఈ కథని ముందుగా నవలగా రాసిన తర్వాత స్క్రీన్ ప్లే చేశారని విన్నాం? అది స్క్రీన్ పైకి తీసుకురావడంలో ఎంతవరకూ సక్సెస్ సాధించారని భావిస్తున్నారు?**

ఒక ఆర్ట్‌ని చేయడంలో సక్సెస్, ఫెయిల్యూర్ గురించి ఆలోచించను. ఇట్ ఈజ్ ఎన్ ఆర్ట్ దటాల్స్. వర్క్ చేస్తున్నప్పుడు మనకి హ్యాపీనెస్‌ని ఇచ్చిందా? ఆసక్తిని కలిగించిందా? ఆర్టిస్టులు ఎక్సయిటెడ్‌గా ఉన్నారా లేదా అనేది చూస్తాను. నేను తృప్తిగా ఉంటేనే సినిమాని తీయగలను. కార్తీ అరవింద్ స్వామి లాంటి మంచి యాక్టర్స్‌ని కన్విన్స్ చేయగలను.

**కార్తీ, అరవింద్ స్వామీ మీ ప్రైమరీ ఛాయిస్ నా?** కార్తీ, అరవింద్ స్వామీ ఇద్దరిలో ఎవరు అంగీకరించకపోయినా ఈ సినిమా చేసేవాడిని కాదు. ఇలా ఎందుకు చెబుతున్నానో సినిమా చూసినప్పుడు మీకు అర్థమవుతుంది.



**ప్రొడ్యూసర్‌గా సూర్య నుంచి ఎలాంటి సపోర్ట్ ఉంది?**

సూర్యకి సినిమా అంటే చాలా పాషన్. మంచి సినిమాలు చేయాలనే తపనతో ఉంటారు. ఈ కథ ఆయనకి చాలా నచ్చింది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు.

**సత్యం సుందరం మ్యూజిక్ గురించి?**

96 సినిమాకి పని చేసే మ్యూజిక్ డైరెక్టర్. కెమెరా మ్యాన్, ఎడిటర్ ఈ సినిమాకీ పని చేశారు. మేమంతా ఫ్రెండ్స్. ఇది నాకు బిగ్ స్ట్రెంత్. గోవింద వసంత 96కి ఎంత మంచి మ్యూజిక్ ఇచ్చారో అందరికీ తెలుసు. సత్యం సుందరం సినిమాకి కూడా అంతే అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సినిమా మ్యూజికల్ ట్రీట్‌లా ఉంటుంది.

**సత్యం సుందరం తెలుగు ప్రేక్షకులని ఎంతలా ఆకట్టుకుంటుంది?**

తెలుగు వెర్షన్ డబ్బింగ్ అద్భుతంగా వచ్చింది. సినిమా చూసిన ఫ్రెండ్స్ చాలా బావుందని చెప్పారు. సత్యం సుందరం మంచి ఫ్యామిలీ డ్రామా. తెలుగు ఆడియన్స్ ఎమోషనలీ చాలా స్ట్రాంగ్‌గా ఉంటారు. ఈ జోనర్‌ని చాలా ఇష్టపడతారు. సత్యం సుందరం తెలుగులో హోం గ్రౌండ్‌లా ఉంటుంది.

27-9Pg5.qxd:27-9Pg5.qxd 01/01/01 7:33 AM Page 1



# పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు నివేదికలు తయారీ



## ఆర్జీకర్ కేసులో కోర్టుకు సిబిఐ నివేదిక

**కోల్‌కత్తా, సెప్టెంబరు 26:** ఆర్జీకర్ ఆసుపత్రి ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో పోలీస్ స్టేషన్‌లోనే బోగస్ రికార్డులు సృష్టించారని సిబిఐ కోర్టుకు నివేదిక ఇచ్చింది. ఇందుకు సంబంధించి పోలీస్ స్టేషన్‌కు ఉన్న సిసిటివిలు కూడా ప్రశ్నార్థకం అయ్యాయని నివేదికలో పొందుపరిచింది. తాలా పోలీస్టు స్టేషన్‌లోనే రికార్డులు అవాస్తవాలతో నివేదికలు రూపొందించినట్లు సిబిఐ తన నివేదికలో అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ వివరాలన్నింటినీ కూడా ఫోరెన్సిన్ ల్యాబ్‌లకు పంపించామని కోల్‌కత్తా పోలీసులు ఇప్పటికీ స్పందించలేదని అన్నారు. తాలా ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌ను ప్రశ్నించామని, సాక్ష్యాలను తారుమారుచేసారన్న అభియోగాలపైనే అరెస్టుచేసారు. ఆసుపత్రి మాజీ చీఫ్ సందీప్‌ఘోష్‌ను ఆసుపత్రిలో ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినందుకుగాను అరెస్టుచేసినట్లు వెల్లడించింది. వీరిద్దరూ కూడా ఇపుడు సిబిఐ కస్టడీలోనే ఉన్నారు.

ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పోలీసులకు సివిక్ వలంటీర్‌గాపనిచేస్తున్నాడు. ట్రైనీడాక్టర్ ఉన్న గదిలోకి వెళ్లడాన్ని సిసిటివి ఫుటేజిలో కనిపించిందని సిబిఐ వెల్లడించింది. సంఘటనకు కొన్ని గంటలముందే ఆతడు వెళ్లాడని అందువల్లనే ఆతడిని కూడా అరెస్టుచేసినట్లు వెల్లడించారు. కోర్టు వారిని కూడా ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీలో ఉంచింది. గత వారంలోనే సిబిఐ మండల, ఘోష్ ఇద్దరిప్రమేయం ఉందని వాదించింది. మోండల్ లాయర్ మాట్లాడుతూ ఆసుపత్రినుంచి ఫిర్యాదు వచ్చినతర్వాతనే సీరియస్ నేరంగా నమోదయిందని, ఇద్దరికీ అనేక పర్యాయాలు చెప్పిందే చెప్పించడం జరుగుతోందని వాదించారు.

ఇప్పటివరకూ సిబిఐ కూడా సంక్లిష్టమైన ఆధారాలు చూపించలేదని, తన వాదనలకు అనువైన సాక్ష్యాలు కూడా సాధించలేకపోయిందని అన్నారు. 31 ఏళ్ల జూనియర్ డైక్టర్ హత్యానేరంపై సిబిఐ సాక్ష్యాలు ధ్వంసంచేసారన్న కోణంలోను దర్యాప్తు చేసింది. హత్యాచారంకు సంబంధించి మోండల్ నిందితుడు కాదని, బెంగాల్‌ప్రభుత్వం, పోలీసులు ఇందుకు సంబంధించి తీవ్రస్థాయిలో దర్యాప్తును ఎదుర్కొంటున్నట్లు స్థానిక పోలీసులు వాదిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం నిందితులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నదన్న వాదనలను కూడా టిఎంసి కొట్టిపారేసింది. సంజయ్‌రాయ్, అభిజిత్‌మోండల్, సందీప్‌ఘోష్‌ల మధ్య ఉన్న సంబంధాలపైనా సిబిఐ దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటించింది. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టులు రెండూ కూడా పోలీసు కేసు నమోదు చేయడానికి 14 గంటలు జాప్యం ఎందుకు జరిగిందని ప్రశ్నించాయి. సందీప్‌ఘోష్ వెంటనే స్పందించకపోవడంవల్లనే పోలీసులు కేసునమోదుచేయడంలో జాప్యం జరిగిందని కోర్టులు సైతంప్రశ్నించాయి.

ఇదిలా ఉంటే ఎస్‌హెచ్‌ఒ మోండల్‌ను జైలు ఆసుపత్రిలో చేర్పించారు. మోండల్ ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయాడని, కోర్టునుంచి వెనక్కి తీసుకెళ్లేసమయంలో జరగడంతో వెంటనే జైలు ఆసుపత్రికి తరలించినట్లు సిబిఐ వెల్లడించింది. ఈకేసులో సిబిఐ మరో డాక్టర్ బిరూపక్ష బిస్వాస్‌ను కూడా ప్రశ్నించింది. ఘోష్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఈ డాక్టర్‌ను కూడా సిబిఐ పలు పర్యాయాలుప్రశ్నించింది. ఇదిలా ఉంటే శనివారంనుంచి జూనియర్ డాక్టర్లు పాక్షికంగా విధులకు హాజరయ్యారు. 40 రోజులపాటు నిరవధిక ఆందోళన అనంతరం వారు విధుల్లోకి వచ్చారు. ఇదేమీ ముగిసినట్లు కాదని, అవసరమైతే మళ్లీ నిరవధిక ఆందోళన తప్పదని కూడా జూడాలు హెచ్చరించారు. ఒకదశలో మమతా బెనర్జీ తాను రాజీనామాకు అయినా సిద్ధమేనని, రాష్ట్రప్రజల కంటే తనకు సీఎంపదవి ముఖ్యం కాదని ఉద్వేగంగా ప్రకటించారు.



## చైనాలో రహస్య డ్రోన్ ప్రాజెక్టు మొదలుపెట్టిన రష్యా

**బీజింగ్, సెప్టెంబర్ 26:** యుద్ధంలో మునిగితేలుతున్న రష్యా తన ఆయుధ తయారీని చైనాకు మళ్లిస్తున్నట్లు ఉన్న అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా ఓ అత్యాధునిక డ్రోన్ తయారీ ప్రాజెక్టును ఉక్రెయిన్‌లో ఏర్పాటుచేసినట్లు ఐరోపా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని ఒక వార్తాసంస్థ వెల్లడించింది. రష్యా ప్రభుత్వ రంగానికి చెందిన అల్మాజ్ యాంటే అనుబంధ సంస్థ ఐఇఎంజెడ్ కూపోల్ సంస్థ ఇటీవల సరికొత్త మోడల్ గర్పియా 3 డ్రోన్‌ను చైనాలో పరీక్షించింది. దీనికి స్థానిక నిపుణులు కూడా సహకరించారు. అనంతరం చైనాలోని ఓ ఫ్యాక్టరీలో ఈ సరికొత్త ఆయుధాన్ని తాజాగా ఉక్రెయిన్‌పై ఆపరేషన్‌లో వినియోగించనున్నారు. చైనా విదేశాంగ శాఖ మాత్రం తమకు ఇటువంటి ప్రాజెక్టు గురించి ఏమీ తెలియదని వెల్లడించింది. డ్రోన్లు, మానవరహిత విమానాల విక్రయంలో బీజింగ్‌కు కఠినమైన ఎగుమతి విధానాలను అనుసరిస్తుందని వెల్లడించింది. శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ దీనిపై స్పందిస్తూ డ్రోన్ల ప్రోగ్రామ్‌పై వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది.

ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా సంస్థలకు చైనా సహకరిస్తోందని ఆరోపించింది. జి3 డ్రోన్లు 2,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. ఇవి 50 కిలోల వార్‌హెడ్‌తో ప్రత్యర్థిపై దాడి చేయగలవు. ఈ డ్రోన్ నమూనాలు ఇప్పటికే చైనా నుంచి రష్యాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆధారాలుగా భావిస్తున్న అయిదు పత్రాలు కూడా రష్యాకు చేరుకొన్నాయి. జి1 డ్రోన్ల బ్లూప్రింట్ల ఆధారంగా చైనా నిపుణులు మార్పులు చేసి జి3 మోడల్‌ను తయారు చేసినట్లు భావిస్తున్నారు. అంతేకాదు కూపోల్, టిఎస్‌కె వెక్టార్, రెడ్‌లెపస్ సంస్థలు సంయుక్తంగా రష్యా, చైనా డ్రోన్ రీసెర్చి సెంటర్‌ను కాష్గర్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది షింజియాంగ్ ప్రావిన్స్‌లో ఉంది.



## 92వ యేట అడుగిడిన మాజీ ప్రధాని మన్మోహన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మాజీ ప్రధాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మన్మోహన్ 92వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరింత సుదీర్ఘ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో మన్మోహన్‌సింగ్ భారత ప్రధానమంత్రిగా యుపిఎ హయాంలో కొనసాగారు. పివినరసింహారావు ప్రభుత్వంలో అంటే 1991–96 మధ్యకాలంలో ఆయన ఆర్థికమంత్రిగా పనిచేసారు. సరళీకృత ఆర్థిక సంస్కరణలు పివి హయాంలోనే ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్ అమలుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మాజీ ప్రధానికి కాంగ్రెస్ శ్రేణులు కూడా శుభాకాంక్షలు తెలిపాయి. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, వేణుగోపాల్ ఇతర నాయకులు కూడా పీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంగనా ధోరణి పార్టీకి ఇబ్బందికరమే!

## ఎంపి వైఖరిని తప్పపడుతున్న బిజెపి నేతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** హిమాచల్ ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్ వ్యవహారశైలిని ఆమె పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. మూడు రైతు చట్టాలపై ఆమెచేసిన వ్యాఖ్యలు పార్టీకి కూడా ఇబ్బందికరంగా మారాయి. భారీ ఎత్తున రైతుల నిరసనలు కూడా ఎదురయ్యాయి. మండి ఎంపికి ప్రభుత్వంనుంచి కూడా కొంత మందలింపులు వచ్చాయి. అయినా కూడా ఆమె తన వైఖరి మార్చుకోలేదని పార్టీ నాయకులు చెపుతున్నారు. పంజాబ్‌లో ఆమె వ్యాఖ్యల వల్ల బిజెపి ప్రతిష్టకు మచ్చ ఏర్పడిందని చెప్పారు. ఆమె చేసున్న వ్యాఖ్యలు పార్టీ వైఖరిని స్పష్టంచేస్తున్నట్లుగా ఉన్నాయని, ఆమెచేస్తున్న ప్రకటనలు అశాస్త్రీయంగా ఉన్నాయని, అసంబద్ధంగా ఉన్నాయని, స్థిరత్వం లేదని బిజెపి నేతలు విమర్శలు కురిపిస్తున్నారు. అయితే కొంతమేర క్షమాపణలుచెప్పినప్పటికీ పంజాబ్‌లో పార్టీకి జరగాల్సిన నష్టం జరుగుతుందన్న ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పార్టీప్రతినిధి జైవీర్ షెర్గిల్ మాట్లాడుతూ రనౌత్ నిరాధారమైన, అశాస్త్రీయ వ్యాఖ్యలవల్ల ప్రధాని మోడీకి పంజాబ్‌తో ఉన్న బంధాన్ని వేరు చేయలేదని వ్యాఖ్యానించారు. కంగనా రనౌత్ వ్యాఖ్యలపట్ల పార్టీ దూరంగా ఉండటం కొంతమేలు చేసిందని, ఒక పంజాబీగా కంగనా నిరాధారమైన అశాస్త్రీయ ప్రకటనలుచేయడాన్ని వ్యతిరేకిస్తానని, సిక్కు మతస్తులపైనా ఆమె ఇదేరకమైన వ్యాఖ్యలు చేసారని, వీటివల్ల పంజాబ్‌లో పార్టీపరంగాచేసిన మంచిపనులకు రైతులనుంచి ఇప్పటికే నష్టం కలిగిందని, సంక్షేమాధారిత, అభివృద్ధికారక పనులు చేసామని అయితే ఇలాంటి అసంబద్ధ వ్యాఖ్యలవల్ల ఇపుడు పంజా బ్‌లోను, హర్యానా ఎన్నికల పరంగా కూడా నష్టం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబీ వ్యక్తిగా పంజాబ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. పంజాబ్‌తో మోడీకి విడదీయ లేని బంధం ఉందని, అది ఎవ్వరూ కాదనలేని వాస్తవమని అన్నారు. అయితే కొందరుచేస్తున్న బాధ్యతా రాహిత్య ప్రకటనల వల్ల నష్టంజరుగుతోందని షెర్గిల్‌చెప్పారు. మరో బిజెపి ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ రనౌత్ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని రైతు బిల్లులపై ఆమె వ్యాఖ్యలు ఎంతమాత్రం ప్రభావం చూపించబోవని అన్నారు. కేంద్రం ఉపసంహరించిన రైతు బిల్లులపై బిజెపి ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

అయితే ఇవి కేవలం ఆమె వ్యక్తిగత ప్రకటనలని పార్టీకి నరేంద్రమోడీ ఎన్డీయే ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. వ్యాఖ్యలపై కంగనాకూడా స్పందించింది. తాను కేవలం నటి మాత్రమే కాదని, బిజెపి కార్యకర్తనని, అందులోను ఎంపినని చెపుతూ ఇకపై బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని సమర్థించుకుంది. ఇప్పటికే ఒకపర్యాయం బిజెపి రనౌత్‌ను మందలించింది. కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకోనట్లయితే బంగ్లాదేశ్ పరిస్థితుల్లాగే భారత్‌లో ఉండేవని ఆమె వ్యాఖ్యలుచేసారు.

అలాగే ఇపుడు ఆమె నిర్మించి దర్శకత్వం వహించి తీసిన ఎమర్జెన్సీ చిత్రం కూడా ఇబ్బందుల్లోపడింది. ఇప్పటికీ సెన్సార్ అనుమతి పత్రం రాలేదు. సిక్కుల ప్రతిష్టను దెబ్బతీసారని, సిక్కు మతస్తులపైనా, ఆ మతంపైనా తప్పుడు ఆరోపణలుచేసిన సంఘటనలు చిత్రంలో ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో సెన్సారు బోర్డునుంచి ఇప్పటికీ ఆ చిత్రానికి విముక్తి లభించలేదు.

## భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉండాలి : ఫ్రాన్స్

**ప్యారిస్, సెప్టెంబరు 26:** ఐక్యరాజ్యసమతి భద్రతా మండలిలో (యుఎన్‌ఎస్‌సి) శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మరింత మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. పరిస్థితులకు తగిన విధంగా కాలానుగుణంగా భద్రతా మండలి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. భారత్ వంటి దేశాలకు తప్పనిసరిగా చోటు కల్పించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలను, ఘర్షణలను పరిష్కరించడం ఐరాసకు పెను సవాలుగా మారిందని వార్తలు వినిపిస్తున్న వేళ ఫ్రాన్స్ ఈ విధంగా వ్యాఖ్యానించింది. 'భద్రతా మండలి విస్తరణకు ఫ్రాన్స్ అనుకూలం. భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్‌లకూ శాశ్వత సభ్యత్వం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి' అని ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశాల్లో ప్రసంగించి ఆయన.. యుఎన్‌ఎస్‌సి సమర్థతను పునరుద్ధరించడానికి కేవలం ఈ మార్పులు సరిపోవన్నారు. యుఎన్‌ఎస్‌సి అవలంభిస్తున్న విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఫ్రాన్స్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. సామూహిక నేరాల కేసులో వీటో అధికారాలకు పరిమితులు. శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన వ్యూహాలపై దృష్టి పెట్టడంవంటి మార్పులు అనివార్యమన్నారు. క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు తగి సమయం ఆసన్నమైందని మెక్రాన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలో శాశ్వతసభ్యత్వం కలిగిఉన్న విషయం తెలిసిందే.

## విస్తృత మార్పులతో పట్టాలెక్కనున్న కొత్త డబుల్‌డెక్కర్ రైళ్లు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రైలు ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నది. ఇప్పటికే పలు కొత్త రైళ్లను ప్రవేశపట్టింది. అందులో భాగంగానే తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో ప్రయాణికులు మాత్రమే వెళ్లే వీలుంది. ఇకపై ప్యాసింజర్లతో పాటు వస్తువులను కూడా చేరవేసేందుకు వీలు కల్పిస్తున్నది. ఈ రైళ్లను టూ ఇన్ వన్ రైళ్లుగా పిలుస్తున్నారు. నిజానికి, భారత్‌లో డబుల్ డెక్కర్ రైళ్లు నడుస్తున్నా.. వీటి సంఖ్య చాలా తక్కువ. వీటిలో ప్రస్తుతం ప్రయాణికలు మాత్రమే ప్రయాణిస్తున్నారు. సరకు రవాణాకు అవకాశం లేదు. అయితే, వీటిని రైల్వే ఆధునీకరిస్తున్నది. ఈ రైళ్లలో 20 బోగీలు ఉంటాయి. ఈ కొత్త డబుల్ డెక్కర్ రైలును కపుర్తలోని కోచ్ ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు. రైలు ఎగువ కోచ్‌లో 46 మంది ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేస్తారు. దిగువ బోగీలో ఆరుటన్నుల వరకు వస్తువులను రవాణా చేసేలా ఏర్పాట్లు చేస్తారు. అయితే, మూడు రైళ్ల డిజైన్లను రైల్వే బోర్డుకు నివేదించగా.. ఇందులో ఓ డిజైన్‌కు ఆమోదం లభించింది. ఒక్కో కోచ్ తయారీకి రూ. 2.70 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. రైల్ కోచ్ ఫ్యాక్ట రీలో మొదటి కార్గో లైనర్ రైలును నిర్మిస్తున్నారు.


ఈ డిజైన్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ రైలు పూర్తిగా ఎయిర్‌కండీషన్ ఉంటుందని, అన్ని రకాల వస్తువులను రవాణా చేసేలా రూపొందించినట్లు పేర్కొనారు. త్వరలో ఈ విధమైన రైళ్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టబోతున్నది.

## ఒకే ఒక్క పరిష్కారం.. హెజ్బుల్లా అంతం -ఇజ్రాయెల్

**జెరూసలెం, సెప్టెంబరు 26:** పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. హెజబొల్లాను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గగతల దాడులు చేస్తోంది. క్షిపణులు, రాకెట్లతో విరుచుకుపడుతోంది. లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 600 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తారస్థాయికి చేరిన నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికాతో పాటు, ఫ్రాన్స్ జోక్యం చేసుకున్నా ఫలితం కనిపించడంలేదు. అమెరికా, ఫ్రాన్స్ 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించింది. హెచ్‌బొల్లాను అంతం చేయడం ద్వారా మాత్రమే ఉత్తర సరిహద్దుల్లో చోటు చేసుకున్న సమస్యకు ఒకే ఒక్క పరిష్కారం ఉంది. అదే హెచ్‌బొల్లాను అంతం చేయడం అని ఇజ్రాయెల్ రెవెన్యూశాఖ మంత్రి స్మోట్రిచ్ వెల్లడించారు.

# షేక్ హసీనాను దించేయడం వెనుక కుట్ర

## బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి యూనస్ వ్యాఖ్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 26 :** బంగ్లాదేశ్‌ను రిజర్వేషన్ల వ్యవహారం అగ్నిగుండంలా మార్చడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పనిసరి పరిస్థితిలో దిగిపోయి పొరుగున్న భారత దేశంలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆమెను గద్దె దించేయడం ఓ ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రే అని ఆ దేశ తాత్కాలిక సారథి, నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఆయన పైవిధంగా స్పందించారు. బిల్ క్లింటన్ గ్లోబర్ ఇనిషియేటివ్ వార్షిక సమావేశంలో యూనస్‌ప్రసంగించారు. ఆ సమయంలో అక్కడ యుఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బిల్‌క్లింటన్ ఉన్నారు.

మహ్మద్ యూనస్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. విద్యార్థి నేతలు బంగ్లాదేశ్‌కు నూతన రూపం తీసుకువచ్చారని ప్రశ్నించారు. షేక్ హసీనాను పదవినుంచి దింపే కుట్ర వెనక ఎవరున్నారో వెల్లడి కాలేదు కానీ.. మహఫుజ్ అబ్దుల్లా పాత్ర ఉండొచ్చంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారమంతా అనుకోకుండా జరిగింది కాదని, ఓ ప్రణాళిక ప్రకారం జరిగిందని అన్నారు. ఇదిలా ఉండగా.. హసీనాను గద్దె దించే కుట్రలో విదేశీ హస్తం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో అమెరికా పేరు కూడా వినిపించింది. ప్రధాని పదవి నుంచి దిగిపోవడానికి ముందు మేలో హసీనా చేసిన ప్రకటన కూడా అందుకు కారణమైంది. బంగ్లాదేశ్‌కు చెందిన సెయింట్ మార్టిన్ దీవిలో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి ఒక దేశానికి ఆమోదం తెలిపితే.. తన ఎన్నిక సజావుగా జరిగేటట్లు చేస్తానని ఆఫర్ వచ్చిందన్నది దాని సారాంశం. ఒక్కసారిగా ఆ ప్రకటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అయితే అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. మరోపక్క.. అలాగే ఈ సంవత్సరం జనవరిలో జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా సాగలేదని గతంలో అమెరికా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుత తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్‌కు తొలి నుంచి అగ్రదేశంతో సత్సంబంధాలు ఉన్నాయి.

## కేసుల విచారణపై సిబిఐకి అనుమతి రద్దు: సిద్దరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 26:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ (ముడా) కుంభకోణం ఇప్పుడు కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో కర్నాటక ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. సిబిఐకు కేసుల విచారణపై అనుమతిని రద్దు చేసుకుంది. కర్ణాటక న్యాయశాఖామంత్రి హెచ్ కె పాటిల్ మీడియాతో మాట్లాడుతూ– "సిబిఐను తప్పు దోవ పట్టిసారనే ఆందోళనతోనే సిబిఐను నియంత్రించటానికై ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని" పేర్కొన్నారు. గవర్నర్ అడిగినాసరే, తన అనుమతి లేకుండా, ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకూడదని రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. కానీ మంత్రివర్గం ఆదేశాల రద్దును తీర్మానించగా, గవర్నర్ ఆ తీర్మానాన్ని తోసిపుచ్చారు. ఈ విషయంగా సిఎం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ఎటువంటి ఫలితం పొందలేకపోయారు. సిద్ద రామయ్యను ఈవిషయంగా విచారించేందుకు గవర్నర్ అనుమతించటం చట్టబద్ధమైన విషయమేనని ప్రత్యేక న్యాయస్థానం ఇంతకుముందు తీర్పునిచ్చింది. సిద్ధరామయ్య రోజురోజుకీ సమస్యల్లో కూరుకుపోతున్న సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## రూ.7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినా గేమ్ నుంచి తప్పుకుని కోటి గెలుచుకున్న యువకుడు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పరిచయం అక్కర్లేని టివి షో. ఎన్నో సీజన్ల నుంచి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంటున్న ఈ షో తాజాగా 16వ సీజన్ నడుస్తోంది. ఇందులో 22 ఏళ్ల కుర్రాడు చందర్ ప్రకాశ్ సంచలనంసృష్టించాడు. ఏకంగా రూ.కోటి గెలుచుకున్నాడు. ఈ సీజన్‌లో రూ.కోటి గెలిచిన తొలి కంటెస్టెంట్ ఇతడే కావడం విశేషం. అయితే రూ. 7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినప్పటికీ రిస్క్ తీసుకోకుండా గేమ్ నుంచి క్విట్ అయ్యాడు. బాలీవుడ్ నటుడు అమితాబ్‌బచన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన కంటెస్టెంట్ చందర్ ప్రకాశ్ రూ.కోటి ప్రశ్నకు చేరుకున్నాడు. ఏ దేశంలో అతి పెద్ద నగరం దాని రాజధాని కాదు కానీ.. శాంతి నివాసం అనే అరబిక్ పేరుతో ఆ నగరం ఓ పోర్టును కలిగి ఉంది అని వ్యాఖ్యాత అమితాబ్ ప్రశ్న అడిగారు. ఇందులో చందర్‌ప్రకాశ్ డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఉపయోగించుకుని ఆప్షన్ సి టాంజానియాను ఎంచుకున్నాడు. అది సరైన సమాధానం కావడంతో రూ.కోటి గెలుచుకున్నట్లు బిగ్ బి ప్రకటించాడు. వెంటనే షోలో ఉన్నవారంతా చప్పట్లతో అతడిని అభినందించారు. అమితాబ్ సీట్లో నుంచి లేచి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నాడు. రూ.కోటితో పాటు అతడు ఓ కారును కూడా బహుమతిగా అందుకున్నాడు. ఆతర్వాత చందర్ ప్రకాశ్ రూ.7 కోట్ల ప్రశ్నకు చేరుకున్నాడు. 1587లో ఉత్తర అమెరికాలో ఇంగ్లీష్ దంపతులకు జన్మించిన మొట్టమొదటి బిడ్డ ఎవరు? అని అమితాబ్ ప్రశ్నించారు. దీనికి ప్రకాశ్‌కు జవాబు తెలియకపోవడంతో పాటు అప్పటికే లైఫ్‌లైన్‌నున్నీ వినియోగించుకోవడంతో తప్పనిపరిస్థితుల్లో షో నుంచి క్విట్ అయ్యాడు. ఆ తర్వాత అమితాబ్ సరదాగా ఆ ప్రశ్నకు సమాధానం ఊహించమని అడిగారు. అతడు ఆప్షన్ ఎ వర్జీనియాడేర్ అని చెప్పగా అదే సరైన జవాబు అని బిగ్‌బి తెలిపారు. 22 ఏళ్ల ప్రకాశ్ స్వస్థలం జమ్మూకశ్మీర్.

## 21మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు

### వార్డెన్‌కు మరణశిక్ష, హెడ్మాస్టర్, టీచర్‌లకు 20 యేళ్ల జైలుశిక్ష

**గువాహతి, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్‌లో కొంతకాలం క్రితం వెలుగుచూసిన అత్యాచారం కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. సుమారు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణశిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల సంఘటన 2022లో వెలుగులోకి వచ్చింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఒక తండ్రి ఫిర్యాదు చేసాడు. మరికొందరు బాధుతులు కూడా ఇలాంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014–22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై ఆతడు లైంగిక దాడులు వేధింపులకు పాల్పడినట్లు వెల్లడయింది. బాధితుల్లో ఆరుగురు బాలురు కూడా ఉన్నారు. వీరు ఆరేళ్లనుంచి 14 ఏళ్లలోపువారే. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది జులైలో దాఖలుచేసిన అభియోగపత్రంలో అనేక విషయాలు బయటపడ్డాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు.

ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధజతులు ఆత్మహత్యకుకూడా ప్రయత్నించారు. వార్డెన్ ఆగడాలగురించి ఒక మహిళా టీచర్‌కు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ పైఅధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడిఅయింది. విచారణ జరిపిన పోక్సో న్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్లచొప్పున జైలు శిక్ష విధించింది.

27-9Pg6exHMNWJQE.qxd:27-9Pg6exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1



## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తిరుమల వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తిరుమల శ్రీవారు వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం లభించింది. టీటీడీ అధికారులు గురువారం పవన్ కల్యాణ్‌ను కలుసుకుని ఆయనకు శ్రీవారి బ్రహ్మోత్సవాల స్వయంగా ఆహ్వానపత్రం అందించారు. తిరుమల ఆలయ అర్చక స్వాములు ఆయన వేదాశ్శీస్సులు అందించారు. తీర్థప్రసాదాలు అందించారు. ఉత్సవాలను దిగ్విజయంగా జరిపించాలని డి.సీఎం పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. టీటీడీలో ప్రతి అంశంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. స్వామివారి కీర్తి ప్రతిష్టలకు భంగం రాకూడదన్నారు. తాను ప్రాయశ్చిత దీక్షను పూర్తి చేసుకుని తిరుమల శ్రీవారిని దర్శించుకుంటానన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యునిటీ హెల్త్ సెంటర్స్ లో ఉన్న వైద్యులకు పీజీలో ఇన్ సర్వీస్ కోటాకు సంబంధించి జీవో 85 తమకు రావాల్సి సీట్లను దూరం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు బుధవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం దగ్గర అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. గతంలో మూడేళ్ళ సర్వీసు ఉంటే సీటుకు అర్హత ఇచ్చేవారిని, ఇప్పుడు అయిదేళ్ళు చేయడమే కాకుండా ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు శాతాన్ని కూడా తగ్గించారని వివరించారు.

## భెల్‌కు అప్పగించిన స్థలం స్వాధీనానికి పరిశీలన

### డైరెక్టర్‌తో చర్చలు



భెల్ దుర్గతిని పరిశీలిస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం గ్రామం వద్ద 2009లో భెల్‌కు కేటాయించిన 760 ఎకరాల స్థలంలో ఆ సంస్థ కేవలం 30 నుంచి 40 ఎకరాల్లో మాత్రమే పరిశ్రమను ఏర్పాటు చేసారు. మిగిలిన స్థలం ఏళ్ళు గడుస్తున్నా ఎలాంటి ఉత్పత్తులు జరగలేదు. గత పాలకులు 2019 వరకు ఉద్యమాలు చేసారు కానీ తరువాత ఐదేళ్ళు పట్టించుకోలేదు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మన్నవరం వద్ద ఉన్న భారీ పరిశ్రమను పునరుద్దరించటమా.? లేక ఆ పరిశ్రమకు కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఇతర పరిశ్రమలకు కేటాయించటమా? అనే అంశంపై శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌తో చర్చించారు. పరిశ్రమ స్థలాన్ని పరిశీలించారు. మిగిలిన స్థలాన్ని స్వాధీనం చేసుకొనుటకు నివేదికలు తయారు చేయటానికి సిద్ధం చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం మన్నవరం గ్రామం వద్ద కేంద్ర ప్రభుత్వం, భారత్ హెవీ ఎలక్ట్రికల్ సంస్థ సంయుక్తంగా విద్యుత్ పరికరాల తయారికి సంబంధించి రూ.6వేల కోట్లు పెట్టుబడులతో మంజూరు చేసిన భారీ పరిశ్రమను ఏర్పాటుకు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అనుమతించారు. శ్రీకాళహస్తికి సంబంధించి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి గల అనుబంధానికి నిదర్శనంగా ఇక్కడ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులను మంజూరు చేసింది. అప్పటిలో కేంద్ర ప్రభుత్వం 50 సంవత్సరాల తరువాత రాష్ట్రానికి మంజూరు చేసిన ఒకే ఒక భారీ పరిశ్రమకు స్థలం కేటాయింపుకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసారు. ఈ పరిశ్రమ శంకుస్థాపనకు వస్తూ అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. తరువాత ముఖ్యమంత్రి కొణ జేటి రోశయ్య భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ద్వారా శంకుస్థాపన చేశారు. అప్పటిలో 6వేల మందికి ఉపాధి అవకాశం అంటూ ఊరించారు. శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం వద్ద ఏర్పాటు చేసిన భెల్ సంస్థకు సంబంధించిన పరిశ్రమను ఏర్పాటు చేసారు. ఈ పరిశ్రమ వస్తుందనే భావంతో ఈ పరిసరాల్లో భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసారు. కానీ పరిశ్రమ ఏర్పాటు చేయకపోవటంతో వ్యాపారుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కొందరు వ్యాపారులు పెట్టుబడులు పెట్టి వ్యాపారం లేక వడ్డీలు కట్టలేక చివరకు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరి కొందరు ఈ ప్రాంతాలను వదలిపెట్టి పలాయనం చిత్తగించారు. రియల్ ఎస్టేట్ స్థలాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ ప్రభుత్వం అందించిన 760 ఎకరాల భూమిలో కేవలం 30లేదా 40 ఎకరాల్లో మాత్రం నామమాత్రపు పరిశ్రమ నడుస్తుందన్నారు. ఇక్కడ పరిశ్రమ స్థాపిస్తే 6వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 6వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుందని పరిశ్రమను గోపాలకృష్ణారెడ్డి ఆహ్వానించారన్నారు. ఇక్కడ పరిశ్రమ పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ ఎంఎల్ఏ పరిశ్రమ లేదు. కరెంటు సరఫరా కూడా లేదు. ఇక్కడ ఉద్యోగులు పట్టుమని పది మంది కూడా లేదని గుర్తించారు. ఇక్కడి పేరుతో భూములను తీసుకొని ఇతర రాష్ట్రాల్లో వబ్బం గడుపుకుంటున్నారని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడ మంజూరు అయిన సంస్థను మహారాష్ట్ర ప్రభుత్వం గద్దలా తన్నుకు పోయిందని ఎంఎల్ఏ కలెక్టర్‌కు వివరించారు.

# తిరుమల సమాచారం

## మరింత నాణ్యతతో నందిని నెయ్యి సరఫరా

### - నెయ్యి ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్‌లాక్



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూలకు వినియోగించే నెయ్యి మరింత నాణ్యతతో మెరుగ్గా అందించేందుకు తమవంతు విశ్వాసంతో సరఫరా చేస్తామని కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్) ప్రతినిధులు ఉద్ఘాటించారు. ఇందుకోసం కర్నాటక బెంగుళూరులోని నందిని డైరీ నుండి తిరుమలకు పంపే ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ విధానం ఏర్పాటుచేసి, నెయ్యి కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా చూడనున్నారు. కెఎంఎఫ్ ప్రతినిధులు ఎండి ఎంకె జగదీష్, డైరెక్టర్లు రఘునందన్, రాజశేఖర్‌మూర్తి, మంజునాథ్ టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ గౌతమిని గురువారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో కలిశారు. కెఎంఎఫ్ ఉత్పత్తులపై టిటిడికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. తిరుమలలో నెయ్యి కల్తీదుమారం దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించడంతో లడ్డూలకోసం కర్నాటక నుండి స్వచ్ఛమైన నాణ్యత ఉన్న ఆవునెయ్యి ట్యాంకర్లను కెఎంఎఫ్ సరఫరా చేస్తోంది. లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కెఎంఎఫ్‌తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. తాజా సమావేశం మరికొన్ని పటిష్టమైన అంశాలపై చర్చించారు.

## డిక్లరేషన్ ఇస్తేనే జగన్‌ను తిరుమలకు అనుమతించండి

### - టిటిడి ఇఒకు బిజెపి నేతల వినతి



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవాం ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి ,వైసిపి నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం పై ,శ్రీవేంకటేశ్వరస్వామి విశ్వాసాలపై నమ్మకం ఉందని ,హిందూ ధర్మంమీద నమ్మకం ఉందని ఆయన డిక్లరేషన్ ఇస్తేనే తిరుమలకు అనుమతించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతిలో టిటిడి ఇఒ జె.శ్యామలరావును బిజెపి నేతలు భానుప్రకాష్‌రెడ్డి, సామంచిశ్రీనివాస్, పొనగంటి భాస్కర్, అజయ్‌కుమార్, వరప్రసాద్ తదితరులు కలసి వినతిపత్రం ఇచ్చారు. అన్యమతస్థుడైన జగన్ హిందూ ధర్మంపై, తిరుమల శ్రీవారిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చిన తరువాతే అనుమతించాలని కోరారు. దీనిపై ఇఒ టిటిడి శ్యామలరావు, టిటిడి నిబంధనల మేరకు తాము పాటిస్తామని తెలిపారన్నారు.

## రేపు తిరుమలకు సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ ధనంజయ వై.చంద్రచూడ్ శనివారం సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ఆయన ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. శనివారం సాయంత్రం 5.30గంటలకు తిరుపతి విమానాశ్రయంకి చేరుకుని రోడ్డుమార్గంలో తిరుమలకు వస్తారు. తిరుమలలో బసచేసి ఆదివారం ఉదయం శ్రీవారి ఆశీస్సులందుకోనున్నారు.

## తెలుగురాష్ట్రాలు అభివృద్ధి చెందాలి

### - శ్రీవారిసేవలో తెలంగాణ గవర్నర్ శర్మ



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు మంచి జరగాలని,రెండు రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ తెలిపారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం గవర్నర్ శర్మ దంపతులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెరికోస్ వెయిన్ చికిత్సకు తెలంగాణలో జిఒ ఆసుపత్రులు

### రోగులకు సమర్ధవంతమైన వాస్కులర్ చికిత్స



**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** తెలంగాణలో ఆరోగ్య పరిరక్షణ రంగంలో కీలకమైన అభివృద్ధిగా జీఓ ఆసుపత్రులు తమ ప్రత్యేక కేంద్రం జీఓ వాస్కులర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే తొలిసారి ఏ1-సహాయిత వేరికోస్ వెయిన్ చికిత్సను ప్రవేశపెట్టాయి. ఈ ఆధునిక చికిత్స ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శక్తిని ఉపయోగించి వేరికోస్‌వెయిన్ సమస్యల నిర్వహణను మార్చుతుంది రోగులకు వేగంగా, సురక్షితంగా సమర్ధవంతమైన చికిత్సను జీవో ఆసుపత్రులు తమ ప్రత్యేక కేంద్రం జీవో వాస్కులర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే తొలిసారి ఏ1 సహాయిత వేరికస్ వెయిన్ సమస్యల నిర్వహణను మార్చుతుంది రోగులకు వేగంగా సురక్షితంగా సమర్ధవంతమైన చికిత్సను అందిస్తుంది. జీవో వాస్కులర్ యొక్క ఏ 1 ఆధారిత వ్యవస్థ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది దీని ద్వారా వాస్కులర్ సమస్యలను ప్రారంభ దశలోగుర్తించడంలో సహాయపడుతుంది. శాస్త్రచికిత్స సమయంలో శాస్త్రచికిత్స వైద్యులకు రియల్ టైమ్ మార్గదర్శకత్వాన్ని అందించి ప్రమాదాలను తగ్గించి రోగుల వ్యాధి నొప్పిని తగ్గిస్తుంది ఇది వాస్కులర్ వైద్యంలో గణనీయమైన పురోగతిగా నిలుస్తుంది. జీఓ వాస్కులర్ ఆసుపత్రులో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు ప్రముఖులు పారిశ్రామిక ప్రముఖులు హాజరయ్యారు. మాజీ మంత్రి జానా రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ సిహెచ అయ్యన్నపాత్రుడు కూడా హాజరై జీఓ ఆసుపత్రులు రాష్ట్రంలో వైద్య పరిశ్రమలో కొత్త ఆవిష్కరణలలో ముందుండి పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ ప్రారంభంతో జీవో ఆసుపత్రులు తెలంగాణ భారతదేశంలో వైద్య పరిష్కారాలను అందించడంలో తమ శక్తిని మరింత బలపరుస్తున్నాయి. జీవో వాస్కులర్ ఆసుపత్రి జీవో ఆసుపత్రులుల సమూహంలో భాగంగా రోగుల అభివృద్ధి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాస్కులర్ చికిత్సలను అందించడంలో కట్టుబడి ఉంది ఏ1 అనుసంధానం సాంకేతిక ఆవిష్కరణలు దయతో కూడిన వైద్యం ద్వారా రోగుల అనుభవాన్ని , ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఆసుపత్రి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచ స్థాయి వైద్య సేవలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం , రోగి ప్రథమ విధానంతో అందించడంలో కట్టుబడి ఉన్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జీఓ వాస్కులర్ వంటి సౌకర్యాలతో జీఓ ఆసుపత్రులు వైద్య ఆవిష్కరణలలో కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి.

## రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి : షర్మిల



రాష్ట్రషకార్యవర్గసమావేశంలో ప్రసంగిస్తున్న షర్మిల

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి పునరుత్తేజం తీసుకువచ్చి అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్.షర్మిల పిలుపునిచ్చారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం జరిగిన రాష్ట్రనూతన కార్యవర్గ సమావేశంలో షర్మిల ప్రసంగిస్తూ పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు శ్రేణులు అంకితభావంతో పనిచేయాలన్నారు. రాహుల్‌ను ప్రధానిని చేయటమే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, గ్రామస్థాయిలో, బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెపా ్పరు. స్థానికసంస్థల ఎన్నికల సమయానికి రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు అందరూ కృషిచేయాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పాత, కొత్తతరం నాయకుల్ని కలుపుకుని ముందుకుసాగాలని, ఇప్పుడున్న వైసిపి నాయకులు, కార్యకర్తల్లో దాదాపు అందరూ కాంగ్రెస్ నుండి వెళ్ళిన వారేనని వారితోపాటు అన్ని పార్టీల నాయకుల్ని, కార్యకర్తల్ని కాంగ్రెస్‌లో చేరేలా కృషిచేయాలని నాయకులకు సూచించారు. మొన్న జరిగిన ఎన్నికల్లో జగన్‌పైన కోపంతో కూటమికి ఓట్లు వేసారని, గతంలో చంద్రబాబుపై కోపంతో జగన్‌కు ఓట్లువేసారే తప్ప వారిపై ప్రేమతో ఓట్లు వేయలేదని పెర్కొన్నారు. రాష్ట్రంలో రెండుపార్టీల తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారని ఈతరుణంలో కాంగ్రెస్‌ను దీటైనశక్తిగా మార్చుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఏ ప్రతిపక్షంగా ఉందని, టిడిపి, వైసిపిలు బిజేపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రానికి బిజేపి చేస్తున్న ద్రోహానికి నిరసనగా గాంధీజయంతి రోజున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు షర్మిల తెలిపారు.

## ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు పోలీసు లాంఛనాలతో గురువారం ముగిశాయి. మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అనారోగ్య కారణాలతో చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈనెల 25వ తేది ఉదయం మాగుంట పార్వతమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. బుధ,గురువారాలు మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు సందర్శనార్ధం ఆమె పార్థివదేహాన్ని నగరంలోని మాగుంట లేఅవుట్‌లో గల ఆమె స్వగృహంలో ఉంచారు. పలువువురు ప్రజాప్రనిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. పార్వతమ్మ మరిది, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని, మాగుంట కుటుంబసభ్యులను పరామర్శించారు. మాగుంట పార్వతమ్మ సేవలను గుర్తుచేసుకున్నారు. మాగుంట పార్వతమ్మ పార్థివదేహాన్ని గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎంపి పనబాకలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కరణం బలరాం, కంభంపాటి విజయరామిరెడ్డి, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, సూళ్ళూరుపేట చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ వేనాటి రామచంద్రారెడ్డి పలువురు ప్రముఖులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నివాళులర్పించారు. ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని మంత్రి గొట్టిపాటి అన్నారు. అనంతరం మధ్యాహ్నం పోలీసు లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత మాగుంట నివాసంలో పార్వతమ్మ పార్థివదేహానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, పోలీసు బ్యాండ్‌తో నివాళులర్పించారు.

## కడియం నర్సరీ పరిసర ప్రాంతాల్లోనే చిరుత పాదముద్రలు

### - అంబేడ్కర్ కోనసీమ జిల్లా అటవీశాఖ అధికారి ప్రసాదరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ పరిసర ప్రాంతాల్లోనే చిరుత పులి సంచరిస్తున్నట్లు అడుగుజాడల ద్వారా తెలుస్తుందని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అటవీశాఖ అధికారి ఎంవి ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. స్థానిక ప్రజలు ఏ ఒక్కరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సుమారు 60 మంది అటవీశాఖ ఉద్యోగులు ఈ ప్రాంతంలో పహరా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ సాయంత్రం 5 గంటలు అయ్యేసరికి వారి ఇళ్లలోనికి చేరుకోవాలన్నారు. చిన్న పిల్లలను బయట వదల వద్దని సూచించారు. తప్పనిసరి అయితే ఇద్దరు ముగ్గురు తప్ప ఒక్కరే ప్రయాణం చేయవద్దని తెలిపారు. వారి చేతిలో తప్పనిసరిగా టార్చ్‌లైట్ ఉంచుకోవాలని సూచించారు. 20 సిసి కెమెరాలు, నాలుగు సోలార్ కెమెరాలను, రెండు ట్రాప్ బోనులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.


చిరుత ఆచూకీ తెలిస్తే ఈ రాత్రికి బోన్‌లో చిక్కకపోతే మరిన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాజమండ్రిలో నాలుగు బోనులు ఉన్నాయని, అవసరమైతే వాటిని తీసుకువచ్చి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకునికి దుర్గమ్మవారి పట్టువస్త్రాలు



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారు కాణీపాకంలో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయకునికి పట్టువస్త్రాలను పంపారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఏఇఒ బి వేంకటరెడ్డి, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు గురువారం శ్రీ అమ్మవారి తరపున పట్టువస్త్రాలను కాణీపాకంకు తీసుకెళ్ళి ఆలయానికి చేరుకోగా అక్కడ కాణీపాకం వినాయకుని ఆలయ ఇఒ గురుప్రసాద్ మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛారణల నడుమ ఘన స్వాగతం పలికి పట్టువస్త్రాలను అందుకుని శ్రీస్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయ ప్రతినిధి బృందం కాణీపాకం వినాయకుని దర్శించుకున్నారు. అనంతరం వారికి కాణీపాకం వినాయకస్వామివార్ల దేవాలయం తరపున స్వామివారి చిత్రపటం, ప్రసాదములను అందించారు. దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా గురువారం శాంతిహోమం నిర్వహించారు. సకలదోషని వారణార్ధం, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలమేరకు ఈ శాంతిహోమాన్ని చండీహోమం యాగశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ కెఎస్ రామారావు, ఇతర అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకూడదనే ఉద్దేశ్యంతో కొండచరియలు విరిగిపడే ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణం తదితర పనులు వేగవంతం చేయాలని ఇఒ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాక్ మిటిగేషన్ పనులు పరిశీలించి తదుపరి పలుసూచనలు చేశారు. రాక్‌మిటిగేషన్ నిపుణులు కొండలరావు బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై గురువారం విజయవాడకుచెందిన శ్రీ కావ్య కౌస్తుభ కూచిపూడి నృత్యాలయంకు చెందిన నాట్యాచార్యులు కోట సరిత నేతృత్వంలో ఆమెశిష్యబృందం వినాయకకౌతం, కదిరి, నమశ్శివాయతే, లలితా హారతి, రామదాసు కీర్తన, శివస్తుతి, జయజయ రమానాథ లకు అనుగుణంగా నాట్యరీతులను పలికించి దుర్గమ్మకు నీరాజనాలర్పించారు.

## వైసిపి ప్రభుత్వం ఆలయాలను అపవిత్రం చేసింది : మంత్రి దుర్గేష్



**వెంకటగిరి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఆలయాలను అపవిత్రం చేసిందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి దుర్గేష్ దేవాదాయ శాఖ మంత్రి రామానారాయణరెడ్డితో కలిసి పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వంలో ఆలయాల పవిత్రతను కాపాడుతామని చెప్పారు. హిందూ ధర్మాన్ని కూడా కాపాడుతామని తెలిపారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగ చేయడంతో నిధులు కూడా ఇచ్చినట్లు చెప్పారు. పోలేరమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వెంకటగిరి పోలేరమ్మ జాతరను, కన్యక పరమేశ్వరి అమ్మవారి నవరాత్రులను రాష్ట్ర పండుగ గుర్తించినట్లు తెలిపారు.

## టైక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తాం: మంత్రి సవిత



మంత్రికి స్వాగతం ఫలుకుతున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** టైక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తామని బీసీ సంక్షేమశాఖ మరియు చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని 74ఉడేగోళం సమీపంలో ఉన్న టైక్స్‌టైల్స్ పార్కును స్థానిక ఎమ్మెలల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం వల్ల టైక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమలకు పెట్టపీట వేస్తున్నారని, పరిశ్రమల ద్వారా యువతకు, మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని ప్రస్తుతం రాయదుర్గం టైక్స్‌టైల్స్ పార్కు సంబంధించి 8యూనిట్లు మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన వారికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి వారు ఈ నెట్‌లో ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు. ఇక్కడ తయారుచేసిన వస్తువులకు విక్రయించేందుకు మార్కెటింగ్ నిర్వహించి కొనేవారు, అమ్మేవారు ఒకే చోట ఉండేలా చేస్తామన్నారు.

MN 11 PAGE-GNTv:MN 11 PAGE-GNTv 01/01/01 10:17 AM Page 1



## ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కండి : వన్‌టౌన్ సిఐ

**తెనాలి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** పట్టణంలోని వన్‌టౌన్ లిమిట్స్‌లో ట్రాఫిక్ సమస్యలకు వ్యాపారులు కూడా కారణంటూ వన్‌టౌన్ సిఐ మల్లికార్జునరావు వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట గల పండ్ల వ్యాపారులకు, కూరగాయల వ్యాపారులకు వన్‌టౌన్ సిఐ మల్లికార్జునరావు ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పలు సూచనలు చేశారు. అధికారులు కేటాయించిన స్థలం వరకే వ్యాపారాలు వినియోగించుకోవాలని, తమ సరుకును రోడ్డుకు అడ్డంగా



పెట్టడం, తోపుడుబండ్లను ఇష్టానుసారంగా రోడ్లపైకి తీసుకురావడం ట్రాఫిక్ అంతరాయంగా వ్యవహరించడం వంటి విషయాలపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యకు చిరు వ్యాపారులు కారణంగా రోడ్డుపైకి వచ్చి వ్యాపారులు బండ్లను లోపలికి సర్దుకునేలా చర్యలు చేపట్టారు. రద్దీగా ఉండే మున్సిపల్ మార్కెట్ ఏరియా మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు తోపుడు బండ్ల కారణం కాకుండా వ్యాపారులు నిబంధనలకు లోబడి ఉండాలని సూచించారు. ఇష్టానుసారంగా రోడ్లపైకి వచ్చిన వాహనాలను సిబ్బందిని కట్టడి చేయించారు.

## ఐలమ్మ జయంతి సందర్భంగా సంగీయ వృత్తిదారులకు సన్మానం

**తెనాలి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** భూమి కోసం భుక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని నేటి సంగీత మహిళలు ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలని వక్తలు



పేర్కొన్నారు. స్థానిక రజక చెరువు ప్రాంగణంలో గల పార్కులో ఉన్న చిట్యాల ఐలమ్మ 129వ జయంతిని రజక సంఘీయులు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రజక సంఘీయ వృత్తిదారులను సత్కరించారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని తెలంగాణా ప్రభుత్వం గుర్తించి మహిళా కళాశాలకు ఆమె పేరు పెట్టారని అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేశ్వరరావు, మునిపల్లి వంశీ, పెన్గర్ల రమణ తదితర సంఘీయులు పాల్గొన్నారు.

## కృష్ణ మందిర నిర్మాణ వివాదంలో ఉద్దేశపూర్వకంగా దాడి

### - క్షతగాత్రుల ఆరోపణ



తెనాలి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :స్థానిక నాజరుపేట హిందూ ప్రేమ మండలి సమీపంలోని తిరుపతమ్మ గుడి ప్రక్కన కృష్ణ మందిర నిర్మాణ విషయంలో చోటు చేసుకున్న వివాదం నేపధ్యంలో మందిరం నిర్మాణ నిర్వాహకులపై దాడి జరిగిన ఉదంతమిది. గురువారం రాత్రి చోటు చేసుకున్న ఈ వివాదంలో కృష్ణ మందిర్ నిర్మాణం చేసుకున్న సుబ్బారావు వెంకట నరసింహారావులపై తిరుపతమ్మ గుడి నిర్వాహకుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేసినట్లు క్షతగాత్రులు సుబ్బారావు, నరసింహారావులు ఆరోపిస్తున్నారు. తీవ్ర గాయాలైన సుబ్బారావు, నరసింహారావులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు పొందుతున్నారు. వన్‌టౌన్ పోలీసులు ఈ వివాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి : ఉద్యానశాఖ అధికారి

**కొల్లూరు, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** ఈనెల 25వ తేదీన రా ష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంట నష్టపరిహారం విడుదల చేసిన వారిలో కొంత మంది రైతులకు వివిధ కారణాల వల్ల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవ్వలేదు. దానికి కారణం ఆధార్ నెంబర్ లేకిస్తు బ్యాంకు ఎకౌంటుకి లింక్ అవ్వకపోవడంతో లేదా ఆధార్ బయోమెట్రిక్ ఫెయిల్ అవ్వడం వల్ల ఇవి పడలేదు. కనుక రైతులు వారి వారి బ్యాంకులను సంప్రదించి ఆధార్ సీడింగ్ చేయించుకోవాలని ఇన్ ఆక్టివ్ ఆధార్ విషయంలో రైతులు ఆధార్ సర్వీస్ సెంటర్‌కు సిఎస్‌సి కమాన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్ళి బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాలని కొల్లూరు మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ఉద్యానశాఖ అధికారి గురువారం తెలియజేశారు.

## తిరుమల లడ్డు తయారీలో కూడా నాణ్యతా రాహిత్యమా : మాగులూరి భానుప్రకాష్

**అమరావతి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** తెలుగు వారి ఇలవేల్పు, కోట్లాది మంది విశ్వాసానికి ప్రతీకగా...తిరుమల కొండపై కొలువు దీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరుడు దశాబ్దాలుగా భక్తుల పూజలందుకునే ఆ దేవుని ప్రసాదం భక్తులకు ఎంతో పవిత్రం. అలాంటి లడ్డూ కి రోజులుగా వింటున్న వార్తలు లడ్డు తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలు అవశేషాలు ఉన్నాయని వార్త..దేశ వ్యాప్తంగానే కాక...ప్రవాస భారతీయులందరికీ కూడా ఆందోళన కలిగిస్తుంది. తిరుమలలో విధులు



నిర్వహించటమే ఎంతో గొప్ప విషయం. రోజూ లక్షలాది మంది భక్తులు అందుకునే లడ్డులో ఉపయోగించే పదార్థా లు, వాటి నాణ్యతా ప్రమాణా లు..అత్యున్నత స్థాయిలో ఉండాలి..ఎందుకంటే ఒక తినే పదార్థంగానే కాకుండా దేవునిపై భక్తికి ప్రతిరూపంగా చూస్తారు. తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపించి...రాజీలేని నాణ్యతా ప్రమాణాలు నెలకొల్పి..గతంలో తప్పు చేసిన వారిని, సమర్థించిన వారిని, తప్పును ఉపేక్షించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమెరికా ఎన్నారై తెలుగుదేశం విభాగం సమన్వయకర్త మాగులూరి భానుప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సత్తెనపల్లిలో యువకులపై కత్తులతో దాడి

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో గురువారం పట్టణ కూరగాయల మార్కెట్ వద్ద యువకులు కత్తులతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. ఒక వర్గం మరొకవర్గం యువకులతో దాడులకు దిగారు. కత్తుల దాడిలో రఫీ, ఉమర్, అల్తాఫ్ తదితరులు గాయపడ్డారు. మార్కెట్ సెంటర్‌లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేస్తుండగా పరిశీలించడానికి వెళ్ళారు. వారి ప్రత్యర్ధి ముఠా షరీఫ్, ఖాశింలు కత్తులతో దాడి చేసినట్లు క్షతగాత్రుడు రఫీ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

### -అవగాహన మనమూ పాడుదాం రండి సభ్యుల నివాళి

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : బాల సుబ్రహ్మణ్యం తెలుగువాడిగా పుట్టడం తెలుగ వాళ్ళు చేసుకున్న పూర్వజన్మల సుకృతమేనని 16భాషల్లో పాటలు పాడిన ఘనత అయితే రోజుకి 21పాటలను రికార్డు చేయగల సత్తా బాలుదని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమాన్ని అవగాహన సంస్థ మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నిర్వహించారు.ప్రముఖ నాటక రచయిత బి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుభాష సౌందర్యం బాలసుబ్రహ్మణ్యం గాత్రంలో పరవళ్ళు తొక్కుతుందన్నారు.సంగీత విద్వాంసుడు పి.మోగిలి మాట్లాడుతూ పాటకోసమే పుట్టిన గొంతు,పాటకోసమే అనుక్షణం తపించిన గొంతు,పాటను హిమాలయాలంత ఎత్తుకి నిలబెట్టిన గొంతు బాలుదన్నారు.కార్యక్రమంలో గాయనీ గాయకులు రవిచంద్ర,కమలకుమారి,మణి,రాజశేఖర్, మధుసూదనరావు బాలూ గీతాలను ఆలాపించారు.

## ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి సెలక్షన్స్

**పెదకూరపాడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గ ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి సెలక్షన్స్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా



పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ మండల టీములు పాల్గొన్నారు. ఈ క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ, జి.ఆర్.సి.కె. డైరెక్టర్ రాము ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రీడాకారులు ఉన్నతంగా రాణించాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఈ క్రీడా పోటీలు మన పెదకూరపాడు నియోజకవర్గానికి గర్వకారణమని, ప్రభుత్వం చేస్తున్న కృషికి మీ వంతుగా మీరు కూడా క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ముఖ్యంగా బ్యాట్మెంటన్, చెస్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఇక్కడ ఎన్నిక కాబడిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. సుమారుగా ఐదు మండలాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అంతేకాకుండా 27వ తేదీన జిల్లా పరిషత్ హైస్కూల్ అచ్చంపేట నందు కబడ్డీ, వాలీబాల్ నియోజకవర్గస్థాయి సెలక్షన్స్ నిర్వహించబడతాయని పెదకూరపాడు నియోజకవర్గ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సి.హెచ్.వి.నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, రాధాకృష్ణ, మురళీధర్, వివిధ పాఠశాల నుంచి విచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పూర్ణ, జి.సాంబశివరావు, ఎం.నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరేశ్వరస్వామి దేవాలయంలో సుదర్శన మహా శాంతి హోమం

**అమరావతి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదంలో కల్తీ నూనెలు వాడి ప్రసాదమును అపవిత్రం చేసిన సందర్భంగా టిటిడి వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలకు అనుసంధానంగా పల్నాడు జిల్లా అఖిలభారత బ్రాహ్మణ మహాసంగ్ అధ్యక్షులు కౌశిక ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అమరేశ్వరస్వామి దేవస్థానంలో సుదర్శన మహా శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వేమూరి గోపి విశ్వనాధ్ శర్మ, బిజెపి జిల్లా కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనవేత్త పీసపాటి నాగేశ్వర శర్మ, పలువురు జనసేన, బిజెపి నాయకులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.



## పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నందం అబద్దయ్యకు ఘన సత్కారం

**మంగళగిరి,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** రాష్ట్ర పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మంగళగిరికి చెందిన నందం అబద్దయ్య పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ,మంగళగిరి బ్రాంచ్ కమిటీ,మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం సభ్యులు గురువారం పాత మంగళగిరిలోని ఆయన నివాసంలో కలసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అబద్దయ్య మంచి నిబద్ధతగా మొదటి నుంచి పేరు తెచ్చుకున్నారని దానికిగాను ఆయనకు లభించిన ఈ గౌరవం అందరికి సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.కార్యక్రమంలో కేంద్ర కమిటీ అధ్యక్షుడు స్వర్గం పుల్లారావు,ప్రధాన కార్యదర్శి విన్నకోట వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి మురుగుడు లక్ష్మీనారాయణ,మంగళగిరి బ్రాంచ్ అధ్యక్షులు అవ్వారు సత్యకృపాల్ డాంగే, ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు,కేంద్రకమిటీ సభ్యులు అందె వెంకన్న,మంగళగిరి బ్రాంచ్ ఉపాధ్యక్షులు గంజి రవీంద్రనాథ్,సభ్యులు మంద్రు రాము,నందం బాబురావు,కొల్లి పూర్ణా,పట్టణ పద్మశాలి బహుత్తం సంఘం అధ్యక్ష కార్యదర్శులు చింతకింది కనకయ్య,దామర్ల కుబేర స్వామి,కోశాధికారి గంజి రవీంద్రనాథ్ ,ఉపాధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు,సహాయ కార్యదర్శి రామనాథం పూర్ణచంద్రరావు,వంగర లక్ష్మయ్య,జొన్నాదుల భిక్షారావు,సందు పట్ల భూపతి,బిట్రా భాస్కరరావు,న్యాయవాది వంగర కిషోర్,కారంపూడి అంకమ్మరావు,చిలుకోటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయీస్ ముఠా కార్మికులకు ఏరియర్స్‌తో కూడిన జీవోను వెంటనే విడుదల చేయాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** సివిల్ సప్లయీస్ ముఠా కార్మికులకు కూలీ రేట్ల అగ్రిమెంట్ ఏరియర్స్‌తో కూడిన జీవోను వెంటనే విడుదల చేయాలని, రూటు ఆప్టిమేషన్ రద్దు చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం నియోజక వర్గ కేంద్రమైన పెదకూరపాడు సివిల్‌సప్లయ్ గూడెం దగ్గర నిరసన తెలియజేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ పనిభద్రత కల్పించాలని,



ప్రతి నెల 10వ తేదీ లోపు నెల బిల్లులు చెల్లించాలనే డిమాండ్లతో ఏఐటియుసి సివిల్ సప్లయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో యాకోబు, రతన్‌రాజు, అనీల్, కొండలరావు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని శతజయంతి సందర్భంగా రేలంగి నరసింహారావు కు అక్కినేని ఆత్మీయ పురస్కారం

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అనమయ్య కళావేదికపై గురువారం కళావిపంచి బొప్పన నరసింహారావు,హైదరాబాద్,ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి సంయుక్త నిర్వహణలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా అక్కినేని పురస్కార సభ జరిగింది.ముఖ్యఅతిధిగా పూర్వ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి,సభాధ్యక్షులుగా పూర్వ మిర్చియార్డు అధ్యక్షులు మన్నవ సుబ్బారావు,ఆత్మీయ అతిధులుగా డాక్టర్ ఎక్స్ ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ ఎ.ఎస్. రామకృష్ణ రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ గౌరవాధ్యక్షులు వజ్జా మధుసూదనరావు,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,పూర్వ కనకదుర్గమ్మ టెంపుల్‌కమిటీ మెంబర్ వల్లూరి సంజయ్,నాటక రచయిత,దర్శకులు,నటులు మరియు సినీ దర్శకులు,చెరుకూరి సాంబశివరావు,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తెనాలి మధుసూధనరావు,రామారావు గరికపాటి పాల్గొని జ్యోతిప్రకాశనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రముఖ హాస్య దర్శకులురేలంగి నరసింహారావు కి అక్కినేని ఆత్మీయ పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు.తొలుత మువ్వా పెదబాపిరెడ్డి చే రాయబారం,గయోపాఖ్యానం లోని సన్నివేశాలను ప్రదర్శించారు.ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారిచే మరీ అంతొద్దు నాటిక సందేశాత్మకంగా జరిగింది.డి.తిరుమల్లేశ్వరరావు, జి.మల్లికార్జునరావు, నడింపల్లి వెంకటేశ్వరరావు,జివిజి శంకర్,సయ్యద్ జానీ భాషా మధుసూధనరావు పాల్గొని కళాకారులను,అతిధులను సత్కరించారు.ముఖ్యఅతిధి మాట్లాడుతూ హాస్యనటన ఒక ప్రత్యేకత అయితే హాస్య దర్శకత్వం అత్యంత క్లిష్టతరమైందన్నారు.అనేక హాస్య రసభరిత సినిమాలకు దర్శకత్వం వహించిన రేలంగి నరసింహారావు అక్కినేని నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారం అందుకోవడానికి అర్హులని అన్నారు.

## సరిగమప సీజన్ 16ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

**అమరావతి, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** జీ తెలుగులో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోందని జీ తెలుగు ఛీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు తెలిపారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ జరిగే తదుపరి సరిగమప సీజన్ సీజన్ 16 నెక్ట్స్ సింగింగ్‌యూత్ ఐకాన్ ప్రారంభమవుతుందన్నారు. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు , అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుందన్నారు. శ్రీముఖి యాంకర్‌గా, న్యాయనిర్ణేతలుగా సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్‌పి శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యాం వ్యవహరిస్తారన్నారు.

## డాక్టర్ ఎం.వి.రెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** డాక్టర్ ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక శంకరభారతీపురం జెడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో హాస్పటల్ ఎం.డి. డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ ఎల్.సృజనలు కంటి పరీక్షలను నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎం.పార్వతీతో కలిసి విద్యార్థులకు కంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. కంటి చూపు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అదే విధంగా కళ్ళజోళ్ళు అవసరమైన వారికి రాయితీపై అందజేస్తామన్నారు.



ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు తమ వైద్యశాలలో జరుగుతాయని డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ సృజన లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమంత్, దిలీప్, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. స్థానిక టౌన్‌హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే అరవింద్‌బాబు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా సేవలు అభినందనీయమన్నారు. జాషువా మహాకవి అని తెలిపారు. పల్నాడు ప్రాంతంలో పుట్టి తన రచనలతో ఆయన ఎంతో ఉన్నతంగా ఎదిగారన్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ ఆయన అద్భుతమైన కవిగా ఎదిగారన్నారు. ఆయనను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, తెలుగుభాషకు సాహితీ సేవలను అందించాలని ఎమ్మెల్యే



డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొట్టా కిరణ్, క్రాంతికుమార్, కార్యక్రమ నిర్వాకులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా చికెన్, మటన్ షాపులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** పట్టణంలో ఎటుచూసినా విచ్చలవిడిగా చికెన్, మటన్ షాపులు అపరిశుభ్ర వాతావరణంలో నిర్వహిస్తున్నారని పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి తెలిపారు. గురువారం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావుకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వీధులలో, రోడ్లపై దుమ్ము, ధూళి, ఈగలతో మటన్, చికెన్ లను విక్రయిస్తున్నారన్నారు. మురుగు



కాలువల పక్కనే చాపలు, రొయ్యలు విక్రయిస్తున్నారన్నారు. పరిశుభ్రత లేని ప్రాంతాలలో వీటి విక్రయాల వలన ప్రజలకు రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బహిరంగ మాంసం విక్రయాలను నిలిపివేయాలన్నారు. కల్తీ లేని ఆహార పదార్థాలను ప్రజలకు అందించే విధంగా చూడాలని కుంచాల స్వామి కోరారు.

## ఏసిపి బంగారురాజుకు సత్కారం

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** అసిస్టెంట్ కమీషణర్ ఆఫ్ పోలీస్ యు బంగారు రాజును గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం అధికార ప్రతినిధి పి సాయికిరణ్, పిన్నింటి సూరిబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



## ఎల్‌విపిఈఐ లో ఐఐహెచ్ వ్యాధిపై అవగాహన సదస్సు

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్‌టెన్షన్ (ఐఐహెచ్)ను అర్థం చేసుకోడానికి అవగాహన కోసం విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో వ్యాదిపై పూర్తి వివరాలతో గురువారం వైద్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎల్‌విపిఐ వైద్యులు మాట్లాడుతూ ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్‌టెన్షన్ (ఐఐహెచ్) ముఖ్యంగా గర్భధారణ వయస్సు ఉన్న స్త్రీలలో ఊబకాయం, కంటినరం సమస్యలు వున్న వ్యక్తుల్లో ఎక్కువ ప్రబలంగా ఉంటున్నదన్నారు. స్టెరాయిడ్ల, విటమిన్ ఎ సప్లిమెంట్లు, నోటిద్వారా తీసుకునే గర్భనిరోధకమాత్రలు, దీర్ఘకాలం పనిచేసే టెట్రాసైక్లిన్స్ అధిక ఉపయోగం, ఊబకాయం ప్రాబల్యం, వీటితో వుండే రక్తహీనత ఒవేరియన్ వ్యాది ఇవన్నీ ఐఐహెచ్ కేసుల సంఖ్య పెరుగుదలకు కారణమవుతాయన్నారు. సకాలంలో రోగనిర్ధారణ, చికిత్స ద్వారా ఐఐహెచ్‌ను నిర్వహించవచ్చన్నారు.

## పైజామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమేజాన్ ఇండియా ఎకో హ్యాకథాన్

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎకో హ్యాకథాన్‌ను ప్రారంభించినట్లు అమేజాన్ సంస్థ ప్రకటించింది. ప్రధానమంత్రి లైఫ్ క్యాంపెయిన్‌తో సమలేఖనం చేయబడిన ఈ హ్యాకథాన్, సాంకేతికత, సృజనాత్మకత ద్వారా పర్యావరణ సమస్యలను పరిష్కరించే వారీగా విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జమ్మూకాశ్మీర్, గుజరాత్, ఛత్తీస్‌ఘడ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఆంధ్ర, ఒడిసా, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక వంటి 14 రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానించబడ్డారన్నారు.

## సోనీ ఇండియా నుండి ఎండిఆర్-ఎం1 క్లోజ్డ్‌మానిటర్ స్టూడియో హెడ్‌ఫోన్లు

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** సోని ఇండియా ఎండిఆర్ ఎ1 రిఫరెన్స్ క్లోజ్డ్ మానిటర్ హెడ్‌ఫోన్లను విడుదల చేసినట్లు సోనీ ఇండియా ప్రతినిథులు ప్రకటించారు. ఏవాతావరణంలోనైనా తాము విన్న సంగీతాన్ని ఉత్పత్తి చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ హెడ్‌ఫోన్లు అధిక సౌండ్ ఐసోలేషన్‌తో క్లోజ్డ్ అకౌస్టిక్ స్ట్రక్చర్‌ను కలిగి వుంటాయని, ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడ్డ డ్రైవర్, తేలికపాటి, సౌకర్యవంతమైన డిజైన్‌తో వినియోగదారులు స్టూడియోలో ఉన్నట్లుగా వారి స్వంత పరిసరాలను సృష్టించుకోడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఆవిష్కరణ ఆఫర్‌గా అక్టోబర్ 31 వరకు ఎండిఆర్ ఎం1 హెడ్‌ఫోన్లు రు.17,990 తగ్గింపుధరతో అందుబాటులో వున్నాయన్నారు.

## ఘనంగా పైజాన్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో తెలుగుదేశం ఎన్‌డిఎ ప్రభుత్వం 100 రోజులు అభివృద్ధి, సంక్షేమ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఈ నూరు రోజుల పరిపాలన ప్రజా రంజకంగా ఉందని సిఎం చంద్రబాబు పరిపాలన దక్షతకు రాష్ట్రాభివృద్ధికి ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్ ఎత్తిపోతల పథకాల నిర్మాణం పూర్తిచేసి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా రూపశిల్పిగా చరిత్రలో మిగిలిపోతారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం పైజాన్ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలతో మైలవరం నియోజకవర్గం గొల్లపూడి విజయవాడ (రూరల్)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాస శ్వాస మొత్తం రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమేనని, చంద్రబాబు గొప్ప విజనరీ సిఎం అని తుఫాన్ వరద బాధితులకు నెలలోపులోనే వారికి ఆర్థికంగా నగదు చెక్కులు నష్టపరిహారం అందించిన ఘనత చంద్రబాబుకే దక్కిందని ఈ విషయంలో బాధితులు హర్షిస్తున్నారని పైజాన్ అన్నారు. అలాగే కృష్ణానది బుడమేరు లాంటి ముంపు ప్రాంతాల్లో ఆక్రమణదారులను బుడమేర ఆపరేషన్ చేపట్టడం పట్ల సిఎం చంద్రబాబు సాహసోపేత నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని పైజాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలెండర్లు నిరుద్యోగ భృతి ఇంట్లో ఉన్న 18 నుండి 60 సంవత్సరాల వారికి నెలకు రూ.1500 చొప్పున సూపర్-6 పథకాల అమలుకు కార్యచరణ చేపట్టడం పట్ల చంద్రబాబు వాగ్దానాల అమలు చేస్తారని పైజాన్ ప్రజలకు భరోసా కల్పించారు. ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువతీ యువకులు రైతులు పాంప్లెట్లు, స్టిక్కర్లు అంటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

27-9pg10exHMNWJQEK.qxd:27-9pg10exHMNWJQEK.qxd 01/01/01 9:37 AM Page 1





# ఆశలన్నీ గల్లంతే..

## ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఔట్

### టీమిండియా నుండి ముగ్గురు ప్లేయర్ల విడుదల

**ఢిల్లీ:** ఎన్నో ఆశలతో భారత్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ప్లేయర్లు ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే స్క్వాడ్ నుండి ఔటయ్యారు. ఈ నెల 27వ తేదీన కాన్పూర్‌లో బాంగ్లాదేశ్‌తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌లు తాజాగా భారత్ జట్టు నుండి అనివార్య పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వచ్చింది. ఈ బంగ్లాదేశ్-భారత్ మధ్య టెస్ట్ మ్యాచ్‌కు మధ్యలో ఈ సారి దేశవాళీ క్రికెట్ మ్యాచ్ ఇరానీ కప్ మ్యాచ్ కూడా జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ రంజీ ఛాంపియన్ ముంబైతో పాటు, మిగిలిన భారత్‌లోని జట్లు తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్టోబరు 1వ తేదీ నుండి జరిగే ఇరానీ కప్ కోసం ఎంపిక కావడంతో భారత్ టెస్టు జట్టు నుండి ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు విడుదల చేసింది. దీనికి సంబంధించి ఇరానీ కప్ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో సర్ఫరాజ్‌కు ఇప్పటికే చోటు దక్కించుకున్నాడు. ఇక ధృవ్ జురెల్, యష్ దయాల్ మిగిలిన భారత్ జట్టులో సభ్యులు కావడంతో ఇరానీ కప్‌లో మిగిలిన జట్ల తరపున వీరు ఎంపిక కానున్నారు. దీంతో ఈ ముగ్గురు ఇరానీ కప్‌లో పోటీపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి అంతర్జాతీయ టెస్టు మ్యాచ్‌లో ఈ సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌లు బెంచ్‌పై వేచి ఉన్నారు. అలాగే 2వ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పోటీ పడే టీమిండియాలో ఎంపికైనా, గ్రౌండ్‌లోకి వచ్చి ఒక్క బంతి కూడా కొట్టకుండానే ఇప్పుడు ఆ జట్టు నుండి వైదొలగాల్సి వచ్చింది. ఈ నెల 27 నుండి భారత-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇరానీ కప్ మ్యాచ్ అక్టోబరు 1వ తేదీ నుండి మొదలు కానుంది. ఒకవేళ టీమిండియా తరపున టెస్టుల్లో కనిపిస్తే అవకాశం లేకపోవడంతో ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ముగ్గురు ఆటగాళ్లు ఇరానీ కప్ మ్యాచ్‌కు తలపడే జట్లలో చేరాల్సి ఉంటుంది.

# భారత్ రెజ్లర్ ఫోగాట్‌కు డోపింగ్ నిరోధక సంస్థ నోటీసులు

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నోటసులు జారీ చేసింది. ఎప్పుడు ఎక్కడ ఉన్నారనే అంశంపై 14 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 9న హరియాణలోని ఖర్ఖోడ గ్రామంలో డోప్ టెస్టు నిర్వహించాలనుకుంటే ఆ సమయంలో ఫోగాట్ అందుబాటులో లేకపోవడంతో డోపింగ్ నిరోధక సంస్థ ఈ నోటీసులు జారీ చేసింది. కాగా పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్‌కు చేరిన వినేశ్ ఫోగాట్ 100 గ్రాములు అధిక బరువు




కారణంగా అందులో పోటీ నుండి అనర్హతకు గురైంది. ఆ తర్వాత కెరీర్‌కు వీడ్కోలు చెప్పిన ఫోగాట్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి అడుగు పెట్టింది. హరియాణాలోని జులానా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థికిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచింది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉంది. ఈ నేపథ్యంలో ఎప్పుడు,ఎక్కడ ఉన్నారనే వివరాలను అందించనందుకు గాను ఫోగాట్‌కు నోటీసులు ఇచ్చినట్లు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వెల్లడించింది. డోప్ నిరోధక అధికారి హాజరైన సమయంలో ఫోగాట్ అందుబాటులో లేరని, అందుకే ఈ నోటీసులు జారీ చేశామని స్పష్టం చేసింది.


# వన్డే సిరీస్ భారత్ కైవసం

**ఢిల్లీ:** అండర్-19 యూత్‌వన్డేలో భారత్ ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో భారత్7 పరుగులతేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 324 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ అమాన్ 71 పరుగులు, ఓపెనర్ రుద్రపటేల్ 77పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించగా, హరివంశ్ సిగ్ 46 పరుగులు,కిరణ్ చోర్‌మలే 30 పరుగులు, హార్దిక్ రాజ్ 30 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆసిస్‌బౌలర్లలో ఎయిడెన్ ఓకాన్నర్ 4 వికెట్లు పడగొట్టగా, లాచ్లన్‌రనాల్డ్ 2వికెట్లు, క్రిస్టియన్ హోవ్, హ్యారీ హోయెక్స్‌ట్రా తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 325 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఒలివర్ పీక్ 111 పరుగులు, స్టీవెన్ హోగన్ 104 పరుగుల సెంచరీలతో కదం తొక్కడంతో లక్ష్యానికి చేరువగా వచ్చింది. ఎయిడెన్ ఓ కాన్నర్ వేగంగా 35 పరుగులు చేసినప్పటికీ ఆసిస్ లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. అయితే ఆఖర్లో భారత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్‌కు పరాభవం తప్పలేదు.

# భారీ స్కోర్ దిశగా శ్రీలంక

## న్యూజిలాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 306 పరుగులు

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక భారీ స్కోరు దిశగా దూసుకు పోతోంది. గాలే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు సత్తా చాటులోంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తూ తొలి రోజు గురువారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసింది. దినేశ్ చండీమల్ 116 పరుగులతో సూపర్ సెంచరీ చేసి కదం తొక్కగా, ఏంజెలో మాథ్యూస్ 78 పరుగులతో నాటౌట్‌గాను, కమిందు మెండిస్ 51 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీలు చేసి రాణించారు. దిముత్ కరుణరత్నే 46 పరుగులతో ఫర్వాలేదనిపించగా, పధుమ్ నిస్సంకకేవలం ఒక్క పరుగుకే ఔటై నిరాశపరిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, గ్లెన్ ఫిలిప్స్ తలో వికెట్ పడగొట్టగా, కరుణ రత్నే రనౌటయ్యాడు. కాగా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో శ్రీలంక 63 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ సెంచరీతో, ప్రభాత్ జయసూర్య 9 వికెట్లు తీసి లంక గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు.




# మకావ్ ఓపెన్ వరల్డ్ టోర్నీ ప్రిక్వార్టర్ ఫైనల్లో శ్రీకాంత్

**ఢిల్లీ:** ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ నాలుగు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో శుభారంభం చేశాడు. మకావ్ ఓపెన్ టూర్ సూపర్- 300 టోర్నీలో ప్రిక్వార్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో అతడు 21-14, 21-15తో ఇజ్రాయెల్‌కు చెందని డానిల్ రొవెంకోపై నెగ్గాడు. 35 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లోనూ పూర్తి ఆధిపత్యం చలాయించాడు. కాగా మరో తొలి రౌండ్‌లో ఆయుశ్ శెట్టి 21-13, 21-5తో సహచరుడు లాప్ మిశ్రాను ఓడించాడు. ఇతర మ్యాచ్‌ల్లో భారత్ ప్లేయర్లు శంకర్ ముత్తు స్వామి 14-21, 21-10, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పనిట్ చాపోన్ చేతిలోను, చిరాగ్ సేన్ 12-21, 17-21తో హాంకాంగ్‌కు



చెందిన లాంగ్ అంగస్ చేతిలోను, మిథున్ 12-21, 15-21తో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యు కాయ్ చేతిలోను, సమీర్ వర్మ 21-18, 11-21, 13-21తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రైండ్‌లో సిక్కిరెడ్డి-సుమీతరెడ్డి జోడీ 24-22, 10-21, 21-13తో మలేషియాకు చెందిన లూ వింగ్ కున్-హో లోఈ జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అలాగే రుత్విక శివాని-రోహన్ కపూర్ ద్వయం 21-23, 22-24తో థాయ్‌లాండ్‌కు చెందిన రుతానాపక్-జిహెనిదా జంట చేతిలో పోరాడి ఓడింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో సిక్కిరెడ్డి-రుత్విక జోడీ 17-21, 19-21తో చైనీస్ తైపీకి చెందిన నికోల్ చాన్-యాంగ్ చు యున్ జోడీ చేతిలో పరాజయం చెందింది.

# స్పైస్‌జెట్ మూడు నెలల వేతన బకాయిలు చెల్లింపు

**ముంబై, సెప్టెంబర్ 26:** ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ గురువారం ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకు కంపెనీ క్యూఐపీ ద్వారా నిధులు సేకరించింది. దాంతో రూ.3వేల కోట్లు సమీకరించింది. సంస్థ ఉద్యోగులకు జూన్ నుంచి వేతనాలు చెల్లించడం లేదని గతంలో వార్తలు వచ్చాయి. దాంతో పాటు ఏప్రిల్ 2020- ఆగస్టు 2023 మధ్య ఉద్యోగుల జీతాలకు సంబంధించిన రూ.220 కోట్ల టిడిఎస్‌ను చెల్లించలేదనే వాదనలున్నాయి. ఈ వార్తలు వచ్చిన కొన్ని రోజులకే కంపెనీ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా నిధులు సేకరించేందుకు పూనుకుంది. ఫలితంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ నుంచి రూ.3వేల కోట్లను సమీకరించింది. ఈ సొమ్ములోని కొంత మొత్తాన్ని ఉద్యోగుల వేతనాలు, టిడిఎస్ చెల్లించేందుకు వినియోగించినట్లు కొందరు అధికారులు తెలిపారు. కంపెనీ




ప్రకటించిన క్యూఐపీలో దాదాపు 87 దేశీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొని ఈ ఇష్యూను సబ్‌స్క్రైబ్ చేసుకున్నాయి. ఇదిలా ఉండగా, డిజిసిఎ డేటా ప్రకారం స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్ మార్కెట్ వాటా తగ్గిపోతోంది. జనవరిలో ఈ వాటా 5.6 శాతంగా ఉంది. క్రమంగా ఇది తగ్గిపోతూ ఆగస్టులో 2.3 శాతానికి చేరింది. 2021లో ఎయిర్‌లైన్ మార్కెట్ వాటా 10.5 శాతంగా నమోదవ్వడం విశేషం. సంస్థ పరిధిలోని విమానాల సంఖ్య 2019లో 74గా ఉండేది. 2024లో వీటి సంఖ్య 28కి చేరింది.

# వయాకామ్ బోర్డులోకి నీతా, ఆకాశ్ అంబానీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీకి చెందిన మీడియా వ్యాపారాల విలీ నంలో మరో ముందడుగు పడిం ది. విలీనం నేపథ్యంలో రిల యన్స్ ఫౌండేషన్ చైర్‌పర్స న్ నీతా అంబానీ, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ చైర్మన్ ఆకాశ్ అంబానీ వయాకామ్ 18 బోర్డులో చేరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వయాకామ్ 18 అనేది రిలయన్స్ ఇండ స్ట్రీస్, బోధి ట్రీ సిస్టమ్స్‌కు చెందిన మీడియా, ఎంటర్‌టైన్ మెంట్ విభాగం. ప్రతిపాదిత విలీనానికి ఇప్పటికే కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), నేషనల్ కంపెనీ లా





ట్రిబ్యునల్ ఆమోద ముద్ర వేశాయి. సిసిఐ సూచనల మేరకు వ్యాపారంలో చిన్నపాటి మార్పులు మినహా ఇప్పటికే విలీన ప్రక్రియ తుది దశకు చేరింది. ఈ క్రమంలో తల్లీ, కుమారులు బోర్డులో చేరడం విశేషం. వీరితో పాటు బోధి ట్రీ సిస్టమ్స్ కో ప్రమోటర్ జేమ్స్ ముర్డోచ్, కతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీకి చెందిన మహ్మద్ అహ్మద్ అల్ హర్దన్, రిలయన్స్‌లో మీడియా, కంటెంట్ వ్యాపార విభాగం ప్రెసిడెంట్ జ్యోతి దేశ్ పాండే, శువా మొండల్ తదితరులు వయాకామ్ 18 బోర్డులో నియమితులయ్యారు. విలీనం అనంతరం ఏర్పడే కొత్త సంస్థలో రెండు స్ట్రీమింగ్ సేవలు, 120 టివి ఛానళ్లు ఉంటాయి. విలీన కంపెనీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అనుబంధ సంస్థలకు 63.16 శాతం వాటా ఉంటుంది. మిగతా 36.84 శాతం వాటా వాల్ట్ డిస్నీకి ఉంటుంది. సంయుక్త సంస్థకు ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ నేతృత్వం వహిస్తారు. డిస్నీ మాజీ ఎగ్జిక్యూటివ్ అయిన ఉదయ్ శంకర్ వైస్ చైర్‌పర్స న్‌గా ఉంటారు. విలీనం తర్వాత రూ.70వేల కోట్ల విలువతో దేశంలోనే అతిపెద్ద మీడియా సామ్రాజ్యం ఏర్పడనుంది.

# పుంజుకుంటోన్న 'అనిల్' వ్యాపార సామ్రాజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** ఆసియా లోనే అపర కుబేరుడైన ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ కూడా 2008లో 42 బిలియన్ డాలర్ల నెట్‌వర్త్‌తో ప్రపంచంలోనే ఆరో అత్యంత సంపన్నుడిగా ఉండేవారు. తర్వాత ఆయన అనేక ఒడుదు డుకులను ఎదుర్కొంటూ రూ.24వేల కోట్ల విలువైన బాండ్లను చెల్లించ లేక రిలయన్స్ కేపిటల్ 2021లో దివాళా తీసే వరకూ వచ్చేశారు. వరుస పరాజయాలు ఎదుర్కొం టున్న అనిల్ అంబానీకి చూసి చాలా మంది ఇక ఆయన పుంజు కోలేడనే అభిప్రాయానికి వచ్చేశారు. కానీ ఎన్ని వైఫల్యాలు ఎదురైనా దృఢనిశ్చయంతో ముందుకు సాగిన అనిల్ అంబానీ అద్భుతమైన పునరాగమనం చేస్తున్నారు. ఈ యేడాది సెప్టెంబర్ నెల రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి అనుకూలమైనదిగా మారుతోంది. ఎందుకంటే 18 నుంచి 21 తేదీల మధ్య కేవలం మూడు రోజుల్లోనే గ్రూప్ తమ అప్పులు దాదాపు తీరిపోయినట్లు ప్రకటించింది. దీర్ఘకాలిక నిధుల సేకరణ ప్రణాళికలను కూడా అమలు చేస్తోంది. రిలయన్స్ పవర్ భారీ ఆర్డర్‌ను అందుకుంది. దాని షేర్లను పెంచుకుంది. ఇక రిలయన్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ రుణ రహితం దిశగా వేగంగా కదులు తోంది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ నుంచి అనుకూలమైన వార్తలను అందుకుంది. అనిల్ అంబానీకి పెద్ద ఊరటగా కంపెనీ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభమైన తర్వాత చేసిన అంచనా ఆధారంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ పై బకాయిలను క్లెయిమ్ చేయాలని రాష్ట్ర పన్ను శాఖ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్‌సిఎల్ఎటి పక్కన పెట్టిందని తాజాగా నివేదించింది. తన నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీల పురోగతితో అనిల్ అంబానీ నెట్‌వర్త్ కూడా పుంజుకుంటోంది. నిధుల చేరిక ఫలితంగా ఇటీవలి ఫైలింగ్‌ల ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నికర విలువ రూ.9వేల కోట్ల నుంచి రూ.12వేల కోట్లకు పెరుగుతుందని అంచనా వేశారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14